# ఋణానంద లహరి

ముళ్ళపూడి వెంకటరమణ

బాలకిరణాలతో లోకాన్ని జోకొడుతున్న చంద్రుడు, అరుణ కిరణాలను కనుమాపు మేరలో కానరాగానే తెల్లబోయి పాలిపోయాడు. రాత్రి తెల్లవారి, పేటు తిరిగేసి ఎర్రబారబోయింది. అప్పులు తీర్చేసిన వాడి మనసులా లోకం ప్రశాంతంగా ఉంది. గాలి చల్లగా మెల్లగా వీస్తోంది. ఉషాదేవి తనలో ఉండీ వుండీ నవ్వుకుంటోంది. పువ్వులు మెల్లిగా మేలుకొంటున్నాయి. తొలిసారిగ వికసిస్తున్న మొగ్గలు పట్టపగ్గాలేకుండా ముందటిరోజున అక్క వ్యాచీర కట్టుకొన్న కన్నెపిల్లలా ఉన్నచోనే పరవళ్ళు తొక్కుతొన్నాయి. పక్షులు వచ్చిన పాటలన్నీ పాడేస్తున్నాయి; కవులు నిరుత్సాహపడకుండా కాఫీపొడి అప్పుదొరికేదాకా ఆయనా పిల్లలూ నిద్రలేవకూడదని ఆవిడ ఆశపడుతోంది. అప్పులు ఇచ్చుకొన్నవాళ్ళు తెల్లవారుతోందని ఉప్పొంగిపోతున్నారు నిద్రలోనే; అప్పు తెచ్చుకున్న వాళ్లు ఉప్పొంగిపోవటం లేదు గది అంతలికే.

యజమాని అడుగుల చప్పుడు విన్నా, రానీ చూదాం అని కూర్చున్న సేవకుడిలా మొత్తంమీద జగతి ఇంకా తటపటాయిస్తోంది డ్యూటీలో పడదామా కాస్సేపు ఆగుదామా అని. సూర్యభగవానుడికి కోపం వచ్చింది. చాలాకాలం తరవాత, రావలసిన డబ్బు చేతికిరాగానే అప్పులవాళ్ళ మొహాన విసిరికొట్టే వాడిలా ఆయన దూకుడుగా కిరణాలను గుప్పించేస్తున్నాడు. చిక్కటి మర్రిచెట్టుమీద కొమ్మ తొఱ్ఱ మధ్య కట్టినగూట్లోకి ఓ కిరణంపడి పిల్లకి గుచ్చుకుంది. అది మెల్లిగా ఓ కన్ను సగం తెరిచి చూసి ఓహో తెల్లవారిందనుకుని కావులించి లేత రెక్కలు బద్ధకంగా విరుచుకుని నోరు తెరుచుకుని అలాగే పడుకుంది. నోట్లో ఏమీ పడకపోయేసరికి ఆకలోయ్ అంది.

'ఉష్ కాకి! ఏమిటా కావుకేకలు అప్పులాడిలా” అంది తండ్రి కాకి. పిల్ల కన్ను తెరచి చూసింది. తల్లీ తండ్రీ చూడుపక్కనే కొమ్మమీద కూర్చుని దానికోసమే శ్రద్ధగా చూస్తున్నారు. మంచి పురుగులు కాబోసు అనుకుంది పిల్ల.

'అరుగో వచ్చేస్తున్నాయి. చూడు. అయిందా పెళ్లి! నే చెప్పలే!” అంది తల్లి కాకి.

“పొద్దుటే పరగడుపుని ఆ మాటెందుకు మళ్ళీ! నువ్వూ నీ అలంకారాలూను” అని విసుక్కుని మళ్ళీ కిందికి చూశాడు.

అతనిమాట, రెక్కలో బాణంలా గుచ్చుకుంది. ఆమె నొచ్చుకుంది.

* * *

చెట్టుకింద పెద్దపుట్టదగ్గర చాలాసందడిగా ఉంది. మూడురోజుల నాడు పుట్ట ఖాళీ అయినప్పటినించీ మళ్ళీ ఎవరొస్తారా ఎలాటి పాము దిగుతుందా అని కంగారు పడుతున్నాయి కాకులు రెండూను.

క్రితం రోజు మధ్యాహ్నం ఓడజను చీమలు వచ్చి వెళ్లాయి. సంజవేళ కాకీ కాకీ బాకీగురించి తగవులాడుకుంటున్న అలికిడి అయి చూస్తే, అయిదారు గందల చీమలు కనిపించాయి. అవి పుట్టలోనికి వెళ్ళి వాటాలూ, గాలివాలూ, చెట్టునీడా, వానా వరదల తాకిడీ అవకాశాలూ చూసుకున్నాయి. ఇవతలికివచ్చి అన్నీ కూడబలుక్కున్నాయి. వాటిలో ఓ డజను చీమల్ని మిగతావన్నీ గుచ్చి గుచ్చి అడుగుతున్నాయి.

వెర్రి ముంకలు అనుకుంది ఆడకాకి... తీరా ఇందాక తెల్లవారేసరికి చూస్తే సుమారు ఎనిమిది లక్షల చీమలు సంభారాలూ అన్నీ పట్టుకుని తరలి వచ్చేస్తున్నాయి.

కాకమ్మ విరగబడి నవ్వింది. “చూడు చూడు. ఇకాసేపటికి సుబ్బన్న, నాగలక్ష్మి వచ్చేస్తారు. ఇవన్నీ ఏంకనటా అప్పుడూ ...పరిగెడతాయి పాలోమని.” అంది.

“అవెక్కడికొస్తాయిలే. ఆ పాములాడు ఈపాటికి నాగమ్మనికూడా పట్టి బుట్టలో వేసుంటాడు.”

కాదంది కాకమ్మ.

మాటలోనే దూరంగా సుబ్బన్నా, నాగలక్ష్మి చరచరా వచ్చేస్తున్నారు. సరసాలు ఆడుకుంటూ బుసా బుసామంటూ.

మందార మొక్కదగ్గిర నిలబడ్డ లేడిపిల్ల ఒకటి ఆలోచిస్తోంది ‘ఈ ఆకులు బావుంటాయా’ అని.

కొంటె సుబ్బన్న పోతూ పోతూ అటు తిరిగి బుస్సుమన్నాడు. లేడిపిల్ల ఉలిక్కిపడి చూసి నవ్వింది కాని పరిగత్తలేదు.

నాగలక్ష్మి హేళనగా నవ్వింది. “చూశావా. లేడా తెలిసిపోతూంటేనే...” అంటూ తనోసారి బుస్సుమంది. లేడి మందారాకుల రుచి సమస్య పరిష్కారం అర్జెంటుగా వాయిదావేసి వాళ్ళమ్మని

“కోరలు పీకేశారు కాబోసు పాపం సుబ్బన్నకి” అంది కాకమ్మ జాలిగా.

కాకరాజు మాట్లాడలేదు. జరగబోయేకథ తల్చుకుంటే అతనికి గుండెగుభేలుమంటోంది.

ఉత్సాహంగా ఆడుతూ పాడుతూ వచ్చిన సుబ్బన్న, నాగలక్ష్మి పుట్టదగ్గిరికి రానే వచ్చారు. వచ్చినవారల్లా, అలా కొండపల్లి బొమ్మపాముల్లా కొయ్యబారిపోయారు—తమ పుట్టకి పట్టినగతి చూడగానే.

పుట్టగుమ్మాలనిండా, గోడలనిండా లక్షోపలక్షల చీమలు, చాలా హడావుడిగా సందడిగా తిరుగుతున్నాయి. ఐదారు పెద్దచీమలు ఉత్తర్వులు వేస్తున్నాయి. పిల్లల్ని ఒకగంత లోంచి, బియ్యపుగింజల్ని ఇంకో గుమ్మం లోంచీ పంపిస్తున్నాయి. మరోదారివెంట కొన్ని చీమలు పుట్టమట్టిని పట్టుకెళ్తున్నాయి లోపల గదులుకట్టడానికి.

సుబ్బన్నకి కోపంవచ్చింది. “ఏమిటీ ఒఘాయిత్యం! ఏమిటీ చోరవ. పరపం. దారుణం. దోపిడీ” అనుకుని పడగెత్తి బుస్సుమనబోయాడు.

“ష్. నువ్వొద్దు. నామాట విను. పరువు పోతుంది” అంటూ నాగలక్ష్మి బుసకొట్టి, మాటతూలినందుకు మన్నించమంటూ మొగుడి వంక చూసి నాలిక కొరుక్కుని తల వంచుకుంది. చీమలన్నీ గజగజలాడి ఎక్కడివక్కడే స్తంభించిపోయాయి. సింహద్వారం దగ్గిర ఒక చీమింతి చుట్టూ చేరి కులాసాగా కబుర్లు చెబుతున్న మిత్రకోరంతా ఆ పిల్ల వేసిన ఒక జోక్కు చిమచిమ నవ్వబోయి మానేయడంకూడా సంభవమైంది!

సుబ్బన్నా, నాగలక్ష్మి పుట్టకి కొంచెం దగరగాదాకి ఆగి పడగలెత్తి సర్పదర్పాన్ని అభినయించారు.

ఫోజు ఫోటో జెనిక్ గానే ఉంది అన్నాడో చీమంతుడు. చుట్టు ఉన్న వాళ్లంతా పగలబడి నవ్వారు.

బుస్సుమంది నాగలక్ష్మి.

ఉష్ తప్పు అని మందలించింది పెద్ద చీమ. తరవాత ముందుకొచ్చి గుమ్మం దగ్గిర గుట్టమీద నిలబడి ‘ఎవరు మీరు ఏం కావాలి’ అంది ఠీవిగా.

‘చెప్పుకోండి చూదాం’ అంది నాగలక్ష్మి వెటకారంగా.

(47–వ పేజీ చూడండి)

# ★ ఋణానంద లహరి ★

(11-వ పేజీ తరువాయి)

చీమ మందహాసం చేసింది.

"అమ్మాయి...ఇలాంటి పాడు పుట్ట కథలే కాదు నేనింకా చాలా చెప్పగలను... అయినా నువ్వడిగింది చెబుతా. ఈ పుట్ట ఇంకా మీదే అనుకుంటున్నావు కాని కాదు. మీకూ దీనికీ ఋణానుబంధం తీరిపోయింది. మిగిలింది మీకూ మాకూను. అంచేత ఇక నించి ఇది మాది" అంది.

"పాములు పెట్టిన పుట్టలు చీమల కిరవైన యట్లు" అన్నాడు సుబ్బన్న విచారంగా.

"ఛీ...'పాములు పెట్టిన' కాదు చీమలు పెట్టిన..." అంది నాగలక్ష్మి కోపంగా.

"అచ్చు తప్పు పడివుంటుంది నువ్వు చదివిన పుస్తకంలో...పాములే రైటు. ఆ కాలంనాటి కూడా ఇది మాదే లేదా నువ్వన్నట్టు చీమలు పెట్టిన పుట్టలే అయినా కూడా ఇది మాదే. అంచేత ఏ విధంగా చూసినా—" అంది చీమ

బుస్సుమంది నాగలక్ష్మి. సుబ్బన్నకి కూడా తిక్క వేసుకొచ్చింది. ముందుకు దూకబోయాడు.

"ఆటె ఆటె ఆగు..." అంది పెద్దచీమ. "నాయనా ఆడదానిమాట విని తప్పుదారిన పడకు. నువ్వు పూర్వజన్మలో మాకు ఇంటద్దె బాకీ ఉండి ఉంటావన్నుకదా. అంచేత మేము ఈయిల్లు వేవాగ్నాగా తీసుకొన్నాం తప్పు లేదు...పాతబాకీ కాకపోయినా, నువ్వు ఏదారు జన్మల తరవాత కోటీశ్వరుడివై పుట్టి, వెలకొద్దీ అద్దెకొంపలకు యజమాని కాగల ప్రమాదం ఉంది. ఈ చీమలన్నీ అప్పుడు అక్కడ అద్దెకి దిగవచ్చు నువ్వు రూపాల ఇంటికి పాతిక వసూలు చేయవచ్చు. అప్పుడు పడగల బాకీకి ఇప్పుడు అడ్వాన్సుగా ఈ యింటి యాపేణా జమ కడితే, దేవుడికి మొక్కుబళ్ళు తప్పుతాయి గదా అప్పుడూ."

సుబ్బన్న సందేహంగా భార్యవంక చూశాడు. ఆమె పడగ ఆడించింది.

"నాకీ జన్మలలోనూ గిన్మ్య మీదా నమ్మకంలేదు. అంతా ఈ తిరకాసు మాటలు నీవి...బాకీ లేదు కాకీ లేదు" అన్నాడు సుబ్బన్న ధైర్యంగా.

కావ్ కావ్ మంది చెట్టుమీది కాకి

"మాకావా నువు కాకి లేదంటె ఉన్నానని సెనించి సాక్ష్యం...అలాగే బాకీకూడా ఉండేవుంటుంది" అంది చీమ.

"వాళ్ళమాట నమ్మకు" అని గిచ్చగొడుతోంది నాగలక్ష్మి.

సుబ్బన్న పడగెత్తి ఏదో అనబోయాడు.

* * *

[illegible]

"ఓయీ అమాయకుడా! నీ పక్కనున్న దానిమాటే నమ్మకు. అది ఎవరనుకుంటున్నావు? నీ భార్య అనా? పొరబాటు. ఆమె అసలు పేరు ఋణసుందరి. నూరేళ్ళ క్రితం నువ్వు ఋణదత్తుడి జన్మలో ఉన్నప్పుడు ఈవిడకి బాకీపడ్డావు. దాని తాలూకు బకాయి ఈజన్మంలో వసూలు చేసుకుంటోంది. నిన్న నీకోరలు పీకించింది ఎందుకనుకున్నావు?" అంది పెద్దచీమ.

సుబ్బన్న తెల్లబోయి నోరువెళ్ళబెట్టాడు.

చెట్టుమీది కాకమ్మ ముందుకు వంగి తొంగిచూసి "ఇందాక చెప్పింది నిజమే: సుబ్బన్నకి కోరలు పీకేశరు పాపం. అందుకే ఇందాక లేడిభయపడలేదు" అంది.

మొగుడుమాటాడలేదు.

ఆడదానిమాట వినడంకూడా ప్రమాదమే అతనికి భయంపట్టుకుంది. సరిగ్గా మూడు రోజుల క్రితం సుబ్బన్న మాంచి పొగరెత్తిన కోడెత్రాచు. ఇవాళ ఉట్టిబోడిత్రాచు. ఆరోజు అతనూ నాగలక్ష్మి చెట్టుకింద ఆడుకుంటూంటేగా ఓపాములవాడు వచ్చాడు. నాగలక్ష్మి వాణ్ని చూడగానే గతుక్కుమంది. ఒకనిముషం తరవాత, మొగుడిని పిలిచి, వాడికి దొరికిపోమ్మంది. వాడుపాపం బీదవాడుట. సుబ్బన్న పట్టుబడితే తీసికెళ్ళి అమ్ముకుని నాలుగుడబ్బులు తెచ్చుకుంటాడట. వాడూ అమ్మెయ్యగానే సుబ్బన్న, తనను కొన్నవాణ్ణి కరిచేసి పారిపోయి రావచ్చు. వనక తనుకూడావచ్చి అక్కడి వాళ్ళని కరిచి మొగుణ్ణి విడిపిస్తుంది. ఏకళనున్నాడో సుబ్బన్న ఒప్పుకున్నాడు. పాములవాడికి నటుకు ఈపథకం, నాగలక్ష్మి సదుద్దేశం పూర్తిగా బోధపడలేదు. అందుకని సుబ్బన్న దొరకగానే ముందరే కోరలు పీకేసి మరీతీసుకెళ్ళాడు. తరవాత నాగలక్ష్మి పొరపాటుకి నాలికలు కరుచుకుని, వాడికూడాపోయి పట్నంలో సుబ్బన్నని వాడెవరికో అమ్మగానే వాళ్ళని కరిచేసి అతన్ని విడిపించుకు చక్కా తీసుకొచ్చింది. అయితే మటుకేం? సుబ్బన్న కోరలో?

అటువుంటె ఈ చీమలు ఇన్ని నీతులు మాటాడగలిగేవా?

సుబ్బన్న కూడా ఆమాటే అనుకుంటున్నాడు. దిగాలుపడిపోయాడు. చీమ ఓదార్చింది "ఫరవాలేదు. ఋణదత్తుడా విచారించకు. నీకూ నీ కోరలకీ ఋణం తీరిపోయింది. ఈ ఋణానుబంధాలు లోకంమీద అంతటా ఉన్నవే. నీ కింతచేటు తెచ్చింది చాలక ఇంకా తేవాలని చూస్తున్న నీ భార్య నాగలక్ష్మి అను ఋణసుందరికి నువ్వెలా బాకీ పడావో ఆ కథా క్రమమిప్పుడు గుర్తు చెయ్యనా?' అంది.

(పై వారం ఋణసుందరి కథ)




# ఋణానందలహరి

ముళ్లపూడి వెంకటరమణ

(గతవారం తరువాయి)

సుబ్బన్న నాగలక్ష్మి వేపు చూశాడు. కథ విందామా అని. ఆమె ఏమీ అనలేదు.

చీమనవ్వింది. "వింటుందిలే. భయపడకు; లేదా ఏనాడో ఒగంటసేపు నాకు బాకీ ఉంటానని నీ ఆత్మకథ ఎకరువు పెట్టి ఆగంటా ఋణపడ్డాననుకో" అంది.

సుబ్బన సరే కానీ అన్నాడు.

మరయితే నువ్వలా పడగపైకెత్తి కూర్చుంటే ఎలా? పెణుకుతుంది. స్థిమితంగా కూర్చొని విను! ఈ కథను సావధానంగా వినవలసింది అంటూ కథ ఆరంభించింది చీమ,

మీ ఆలుమగలిద్దరికీ ఋణానుబంధం ఏర్పడ్డది నూరేళ్ళ క్రితం. అప్పట్లో నీ పేరు ఋణదత్తుడు. మీ తండ్రి ఋణబుద్ధి గారు, ఋణసిద్ది అనే దుష్టుడికి డబ్బు బాకీ పడి తీర్చలేక జాలోగానే జన్మ ఫిరాయించవలసి రావడంవల్ల వ్యవధి లేక నిన్ను ఋణసిద్ధికి ఒప్పగించాడు.

నువ్వపుడు 20 యేళ్ల చిన్నవాడివి. మంచి బలంగా ఏపుగా ఉండే వాడివి. ఋణసిద్ధి గారి అప్పుతీరే పర్యంతం నువ్వు ఆర్జించినదంతా ఆయనకి ఇచ్చుకుంటూ వచ్చేటట్టు ఏర్పాటు. ఆనాటినుండి నీకు ఋణదత్తుడు అని పేరు వచ్చింది. కాని నువ్వు అసాధ్యుడివి. అప్పు చేసి ఉండగా కష్టపడి సంపాదించడమేమిటని నవ్వుకున్నావు. పైగా అప్పు తీర్చడానికి అప్పు ఇచ్చే ముఖ్యుడిని నీనమ్మక. అందువల్ల కుడీ ఎడమ నా చిత్తం వచ్చినట్టు రెండు చేతులా అప్పు చేశావు. రద్దీనిబట్టి దగ్గరున్న వాళ్ల చేతులు అప్పుచ్చుకుని వాటితో కూడా అప్పు చేశావు.

అప్పు ఇవ్వగలవాడిని ఏగుకోవడంలో, ఎరుకున్న వాడికి ఎరవేసి పట్టుకోవడంలో, పట్టుకున్న వాడిని ఆకట్టుకోడంలో అనక వాడిచేత అప్పు—అసలా పాటికి వాడివ్వబోయే అప్పు నీ దృష్టిలో వాడివ్వ వలసినబాకీగా తయారయిపోయి ఉంటుంది—కక్కించడంలో అది మళ్ళీ ఇవ్వకుండా చెల్లు పెట్టించడంలో నీకు నువ్వే సాటి అనిపించుకున్నావుడి. నిన్ను చూపించి విశ్వామిత్రుడిని నక్షత్రకుడూ, అతడిని ఇతడూ హేళన చేసుకున్నారు. చీప ఉపాధ్యాయులకు కుమస్తాలకూ వారి వారి ఇళ్లల్లో నిన్ను ఆదర్శంగా చూపించేవారు. ఋణదత్తుడు అప్పు అడగడంలో చూపే ప్రతిభలో సగమైనా నువ్వు కష్టాలూ, పన్నులూ, బాకీలూ వసూలూ చేయడంలో చూపితే ఖజానా ఇంత భారమని ఉండేది కాదు అంటూ మహామంత్రులు, ఇతర రాజోద్యోగులూ అయా వసూళ్ళ ఉద్యోగులకు చివాట్లేసేవారు.

ఈ విధంగా నీ పేరు మమ్మరంగా మోగిపోతున్న రోజుల్లో ఈ అమ్మాయి ఋణసుందరి నిన్ను గురించి విందీ. ఆమె తండ్రి ఋణకేతుడు కొన్నాళ్లు ఉద్యోగం చేసి తరవాత ఇదేమిటని అప్పుచేసి బాగా డబ్బు గడించాడు. అయినకు ఈ ఋణసుందరి కాక, అఋణ, కఋణ అని మరిద్దరు పుత్రికలు. తనఆస్తిని నిర్వాకంచేసి నిలబెట్టే కులదీపకుడు లేనందువల్ల, ఉన్న ముగ్గురు కూతుళ్లలో ఋణసుందరి అనే చిన్నదాన్ని అధికారిణిగా ఎన్నిక చేసుకొని డబ్బుని ఎలా కాపాడుకోవాలో, దొంగల నుండి అప్పులడిగేవారి బారినుండీ ఎలా తప్పించుకోవాలో. తప్పించుకొంటున్నట్లు నటించాలో ఆమెకు బాగా నూరిపోశాడు.

> ఇంకోడు పైకొస్తే అదృష్టం తోసుకొచ్చినట్టు. మన విషయంలో మాత్రకు అది కేవలం కల్తీలేని ప్రజ్ఞ. —ఒక సూక్తి.

ఒకరోజున నువ్వు నీ మిత్రులతో కలసి కులాసాగా అప్పులగురించి, ఇచ్చిపుచ్చుకోడాలలో ఒడుపుల గురించీ కబుర్లు చెబుతున్నావు. అంతా శ్రద్ధగా వింటున్నారు.

"...అసలడిగేవాడి తేజంలో కొంత ఉంటుంది. ఏదీ మాటవరసకి చెబుతా మీరో వరహా ఇలా ఇవ్వండి చెబుతా...మీరోటిఇవ్వండి. శాస్త్రిగారూ తమరు ఒక హస్తం దయా చేయించండి. కొత్వాలు గారి అల్లుడా! నువ్వోకోడు మంజూరు చేయించు" అంటూనే హడావుడిగా వాళ్ళం చేస్తున్నావో, వాళ్లకే తెలిసేలోగా రొండు పుంజీల వరహాలూ పుచ్చుకు రొండిన దోపుకుని కల్లబొల్లి కబురు మరి నాలుగు చెప్పి, మీ వరహాలు మళ్ళీ వాళ్లల్లో పంపిస్తానంటూ ఉడాయించావు.

విన్నాకంట కనిపెడుతున్న ఋణసుందరి చెలికత్తె, ఋణతిలక అనేది హఠాత్తుగా అని ముఖ్యాన చేలేసుకుని నిన్ను పిలిచి, "ఓ చిన్నవాడా మా ఋణసుందరి దగ్గిరఅప్పు సంపాయించగలవూ?" అంది.

అదెంతపని అనుకుని ఆ మాటే అని, మర్నాడే నువు ముస్తాబై జలతారు కండువా వేసుకుని హాయాయలుగా ఋణకేతుడింటికి, ఆయన ఇంటలేని వేళ వెళ్లి "అయ్యా! ఋణకేతుడుగారున్నారా?" అన్నావు.

ఋణసుందరి పావిట్లో ఉయ్యాల ఊగుతోంది. "లేరని నిజంగా మీకు తెలీదా" అంది వెటకారంగా.

"అమ్మా అయినింటి పడుచు అనతగ్గమాటలు కావివి. అయినా అడిగావు కాబట్టి చెబుతున్నా. వారు లేరని ఖరారు చేసుకుందికి అడిగాను." అన్నావు నువ్వు వినయంగా.

"ఎవరు మీరు ఏం కావాలి?" అంది ఋణసుందరి నిర్లక్ష్యంగా.

"నా పేరు...ఋణదత్తుడు" అన్నావు గంభీరంగా నిలచి కండువా సవరించుకుంటూ.

ఊయలలో చిన్నది తెల్లబోయింది. తాను ఎన్నాళ్లనుండో ఎదురు చూస్తున్న ఘనుడు ఎదట నిలచాడన్న తలపు రాగానే ఆమె చెంపలలో కెంపులు వెలిగాయి.

"ఎంతకైనా అప్పు కావాలండీ?" అని సిగ్గించి అడిగేటంత ప్రేమ, గౌరవం పెల్లుబికాయి ఆమెలో. సుశిక్షితురాలు కాబట్టి అంతలోనే ఆ ఊహని నిభాయించుకుని కూర్చోండి అంది పీటం చూపిస్తూ.

నువ్వుకూడా ఆ ముహూర్తాన అమితంగా కలవరపడిపోతున్నావు. ఇంత అందమైన చిన్నదాని గురించి ఎంత ఘోరమైన వదంతులూ అని. ఇంత చక్కనిదాని దగ్గర క్రూరంగా అప్పు తీసేసుకోవడమేనా అన్న భావంకూడా కలిగి చలించిపోయావు. కాని సుశిక్షితుడివి కాబట్టి ఆ ఊహను నిభాయించుకున్నావు.

*　　*　　*

కథ వింటున్న సుబ్బన్న, నాగలక్ష్మి ఈ మధురఘట్టాన్ని తలచుకుని ఒకరినొకరు ఓరకంట చూసుకున్నారు.

"అదిగో ఆ చూపులే మీయిద్దరినీ ఒక క్షణంలో మోసగించాయి ఆమె చూపులు నీ చూపులతో కలవగానే నీ గుండె ఝల్లుమని, ఒళ్లు జలదరించి "సుందరీ అడగను. నిన్ను ఋణం అడగను." అనేశావు నువ్వు.

సరిగా ఆ ముహూర్తానికే చిరంజీవి సౌభాగ్యవతి ఋణసుందరికికూడా అలాటి తలపే కలిగి, "అడగండి. మీ యిష్టం వచ్చినంతఋణం అడగండి ఇస్తాను." అనేసింది.

ఆ లోగానే నువ్వు నాలిక్కరుచుకుని (అప్పుడు ఒక రేటుగా) "పది వేలు చాలు" అనేశావు.

ఆ పిల్లా అలాగే మనసు మార్చుకునేదే కాని, మాట జారిందాయె. చేసేదిలేక

(62వ పేజి చూడండి,

# ★ విశాల భావాలు ★

(16 వ పేజీ తరువాయి)

ప్రపంచంలోని బాధంతా తన కోసమే సృష్టింపబడిందని కుమిలిపోయి, తనమీద తనకే జాలివేయగా, సానుభూతి చూపే సహోదరుడు మానవకులంలో లేక పోతే చెట్ల వంక, పక్షులవంక నక్షత్రాలవంక ఆపేక్షగా చూస్తూ కన్నీళ్ళతో నిరీక్షించడం ఒక వేదాంతదృష్టి. ఆ మిథ్యాదృక్పథంతో విశాల నిర్మించుకున్న ఏవో సౌధాలు కూలిపోయాయి. తననుండి సానుభూతిని కాంక్షించే సంఘటన ఎదుర్కోవడంలో నూతనురాలయింది. గమ్యమంటూ లేకుండా శూన్యంలో విడిచిన బాణంలా వ్యర్థమయిన భావావేశం గుండెల్లో గూడుకట్టుకొని బరువెక్కింది.

"అదంతా ఒకగాథ విశాలా. నీకేదో ఒక రోజున చెప్పవలసి వస్తుందని నాకు తెలుసు. అన్నివిధాలా పరిపూర్ణ ప్రేమమయి సుశీల తన సర్వస్వాన్ని నా కర్పించింది. కాని ఎందుచేతో ఆమెను నా జీవితంలో భాగస్వామినిగా స్వీకరించలేకపోయాను. సృష్టిలో ఏ వ్యక్తీ 'ఇది నాది' అని అనుకోలేని వస్తువులాంటి దివ్యమూర్తి ఆమె. నీలాకాశము, నీలిసముద్రము, వెలుగు చీకట్లు, పూలు, సూర్య చంద్రులు, మిలమిలలాడే తారకలు—ఇంకా ఇంకా అనేకం కూడిన ఈ విశాలవిశ్వం ప్రతిఒక్కరిలోను దాగున్న దైవత్వాన్ని ప్రతిఫలిస్తాయి; ఏదో ఒక అద్వితీయభావం, మహత్తర చైతన్యం కలుగజేస్తాయి. అలాంటి వ్యక్తి సుశీల. నాకే అర్థం గాని నా వ్యక్తిత్వంలో శుద్ధస్వరూపాని కందని భావంలా ఇమిడిపోయింది. కానీ కలువకు వంటిలా నీవు నా కొక స్వరూపాన్నిచ్చి దిద్దగల మానవమూర్తివి. అందుకే నేను నీవాణ్ణయ్యాను. నన్ను లాలించి సాకావు. నాకోసం విరహంలో ఆమె కాలిపోయి కళాసృష్టి చేసింది. నిన్ను చూసుకుని నీలో నాకలల్ని పండించుకున్నాను. బాధామయప్రేమలో తన స్వప్నాల్ని యదార్థం చేసుకోవడానికి యత్నించిందామె. నీవు నన్ను ప్రేమించావు ఆమె నన్ను ఆరాధించింది. ఆమె ఆధ్యాత్మిక స్వరూపం నాలో ఐక్యమైంది. మరణించిన వ్యక్తులు తమకు వారసులుగా కొంతమందిని విడిచి మరీ వెడతారు," అన్నాడు బాబు.

ఆ కాకవాణి మాట్లాడుతున్నట్టున్నది విశాలకు. మరణించి చిరంజీవిరాయిన సుశీలపై ఆమెకు అసూయ అధికమయింది.

"ఆమె కావ్యమయం తెలుసా?" అడిగింది అనంతంలోకి చూస్తూ.

"తెలుసు. కనుకనే ఆమె, నాకు జీవాన్ని పోయగల నీకు తన అంతిమ గ్రంథం 'ఎర్ర గులాబీ'ని అంకితం చేసింది" అని చెప్పి మాన్యుస్క్రిప్టును చేతికిచ్చాడు.

అది తీసుకుని అతని భుజాలపై వాలిపోయి కాలిపోయే అపవిత్రతను కన్నీళ్ళగా కార్చుకొని తనను పునీతం చేసుకోవాలని యత్నించింది విశాల. విశ్వప్రేమై విశాల భావవాహిని మానవత్వపు రహదారులు తప్పి ఎడారులలోనికి ప్రవహించి ఇంకిపోలేదు.

బాబిగాడు లేచాడు కాబోలు! వాడి కేరింతాలకు ఇద్దరు తేరుకుని దగ్గరకువెళ్ళారు. బాబు తనకౌగిలిలో పొదువుకున్నాడు వాణ్ణి. మాతృత్వపు లేత కిరణాలలో ఆమె వదనం వింత స్నిగ్ధత్వంతో మెరిసింది. నవ్వుతూ బాబు కళ్ళలోనికి చూస్తూ నిలబడిపోయింది విశాల. విశాలప్రపంచం తన వైశాల్యాన్ని కోల్పోయి మిత్రమై, మరింత పరిమితమై ఒక్క బాబుమాత్రమే కన్పిస్తున్నాడు – ఆమె కళ్ళకు. ★

# ★ ఋణానందలహరి ★

[13-వ పేజీ తరువాయి]

ఇచ్చేసింది. 'ఈ జన్మకి మీ ఋణం తీర్చుకోలేను' అంటూ నువ్వు సగర్వంగా వెళ్ళిపోయావు.

ఆ రోజున ఆమెని అప్పచెల్లెళ్లు ఈ అప్పు గురించి ఒకమాట అన్నారా. ఒక పూరిన చేశారా...సాయంత్రానికి ఋణకర్తుడు ఇంటికి వస్తూనే, జరిగిన ఓఘాయిత్యం విని నిలువునా కుప్ప కూలిపోయాడు. కూడదీసుకులేచాక, మాతుర్ని, పునరుక్తిదోషం పట్టినా సరేనని కొద్దిపాటి ఘాటుమాటలతోనే తిట్టిపోశాడు.

సుందరి చిన్నబుచ్చుకుంది. మళ్లీ ఆమె కోలుకోలేదు. అంతేకాదు ఎవరొచ్చి అడిగినా అడక్కపోయినా పనిమాలి పిలిచి అప్పులిచ్చేసేది డబ్బు. అదిమాని తండ్రి ఋణశాస్త్రజ్ఞులను పిలిచి చూపించాడు. ఇచ్చిన పెద్దఅప్పు మళ్లీ రాబట్టుకోవడమే మందన్నారు.

పుచ్చుకున్న వాడు ఋణదత్తుడు! మగోడూ మగోడూ కాడు. ఎలాగ? అని విచారపడ్డాడుతండ్రి.

చాలా ఆలోచించి చివరకి ఋణసుందరిని నీకిచ్చి పెళ్లి చేసేశారు. బతికున్నన్నాళ్లూ కూడా ఉంటావు కాబట్టి వసూలు చేసుకో అని. కాని ఆజన్మలో అప్పులుతీర్చే శ్రద్ధ కూడా లేదు; కక్కలేవు నీకు నీదగ్గిర ఉన్నదంతా అప్పుగిచ్చే. ఆమెకు పనికిరాదు. నువ్వు సంపాయించగా చూసి వసూలు చేదామని కాచుకుని కాపురంచేసింది. అంతలోకే ఆజన్మం అయిపోంది

పక్కజన్మలో నువ్వు వడ్డీ వ్యాపారస్తుడివి. ఒకరికి అప్పులివ్వడమేతప్ప తీసుకోడం నీకు పనికాదాయె మీయింట నౌకరుగా పుట్టిన సుందరి ఆజన్మంతా చూసిచూసి విసుగు చెందేవరకూ నువ్వు 'ఇల్లుమారి' గుర్రం అయ్యావు. ఈపిల్ల మళ్ళీ ఆడగుర్రమై పుట్టి నీతోజతగట్టి అప్పు వసూలు చేయబోయింది ఓక బాయిదా కట్టావోలేదో నువ్వు తొడుక్కున్న గుర్రానికి గడ్డిపరకలు చెల్లాయి.

పొరుగు జన్మలోనో ఆ పక్కదాంట్లోనో ఈవిడ నీ కొడుకై పుట్టి, నానా శోభా పెట్టి చాలవరకు అప్పు వసూలు చేసింది. తరవాత ఓసారి నువ్వు గంపశోకంగా పుట్టావు. ఈవిడ నీ కడుపున పుట్టింది. నీకొక్క పంపచ్చి తిట్టబోయావు. పిల్లకి కొంచెం భాష తెలిసేదాకా ఆగి తిడదామనుకుంటున్నావు అంతలోకే కాలాతీతం అయిపోయి 'ఇల్లు' మారిపోయావు. ఈసారి ఓ మంచివాడి కడుపున పడి కొంచెం పెరుగుతూనే అప్పు తీర్చి పారెయ్యాలనుకున్నావు. ఇంకా చాలా పథకాలు వేసుకున్నావు. ఆ జన్మలో తొడుక్కున్న శరీరానికి, దానికి పెట్టిన పేరుకీ పేరూ గట్రా తెద్దామని ఓ రోజున దానికి దెబ్బ తగిలింది. తరవాత దాని మూలాన కాలీ పాడైపోయింది. అనుకున్న పనులు ఆగిపోతాయని, దానికి ఎన్నో మరమ్మతులు చేయించావు. మాసికలు వేయించావు ఆజన్మలోనే ఈవిడకి చాలావరకు అప్పు తీర్చకావు. ఇంకో పదివరహాలుందనగా ఈవిడ గల్లంతైపోయింది. ఇప్పుడు ఈ జన్మకి మీరు నాగుపాములై పుటాక, ఇదిగో ఆ మిగతా డబ్బు కోసం నీ పెళ్లామై నానా అవస్థలూ పెడుతోంది.

మొన్న నిన్ను పట్టుకున్న పాములాడికి ఈవిడ ఆమధ్య ఓజన్మలో పదివరహాలు బాకీ. నువ్వెలాగా ఈవిడికో పదివ్వాలిగదా. అది నీద్వారా ఇప్పించేస్తే ఇటు తనకి నీబాకీ, అటు వాడికి తనబాకీకూడా ఒక్కసారే చెల్లిపోతాయని, ఎవరిదారిన వాళ్ళుపోయి కొత్తవారిదగ్గర అప్పులు చేసుకోవచ్చని ఊహపడి, నిన్ను వాడికి దొరికిపొమ్మంది. వాడు నిన్నుఅమ్మి నాలుగు కాసులు చేసుకుపోవచ్చుగాని, తెలిక కోరలు పీకేశాడు పాపం. ఇప్పుడు—

(ఇంకావుంది)

# ★ బుకానందలహరి ★

(గత వారం తరువాయి)

కళ్ళుమూసుకుని కథఅంతా వింటూ మనసు సమాధాన పరచుకొంటున్న సుబ్బన్నకి అంతలో నే,—ఐ. పి. పెడుతున్న వాడికి, ఆక్రితంరోజే ఆస్తిమీద అరవై వేలు అప్పిచ్చిన వాణ్ణిచూసి తోటివాళ్ళు నవ్వుతున్న రకం అలికిడి వినబడి కళ్ళు తెరచి చూశాడు.

దాదాపు రెండులక్షల చీమలు పొట్టలు చెక్కలయేలా నవ్వుతున్నాయి. కొన్ని కిందపడి దొర్లుతున్నాయి. కొన్ని ఇందాకటనుంచి కథ చెబుతున్న పెద్ద చీమకి జోహార్లు చేస్తున్నాయి.

"అద్భుతం మహర్యా! ఇంత గొప్పవాడివనుకోలే. ఈజన్మలూ గిన్మలూ ఇవన్నీ ఎలా అల్లావయ్యా. "ఈకథ ఎలా కల్పించావయ్యా." అంటున్నాయి కొన్ని చీమలు.

పెద్ద చీమ వినమ్రత నటించి "ఏదో గమ్మత్తు.. ఏం చెప్పకపోతే ఈ పాములు ఈపాటికి పుట్టని ధ్వంసంచేసేవి గదా" అంటోంది.

చీమలన్నీ పగలబడి నవ్వుతున్నాయి.

'అయితే స్వామీ! ఈజన్మల గొలుసుకథ ఎక్కడిది. లేనిపోని ఈ కోతలు, అబద్ధాలూ చెప్పడం ఎక్కడ నేర్చారూ...క్రితం జన్మలో మనిషిగా పుట్టారా ఏమిటి పుట్టి తీసి" అంగో ఆచీమ.

"అబద్ధాలకి మనిషే కావాలనేముంది?... మీరు చాలరూ—" అన్నాడామె మొగుడు ఎత్తి పొడుపుగా

పెద్ద చీమ తుళ్లి తుళ్లి నవ్వుతుంటూంది. 'జన్మట. పాత జన్మట సి. సి..' అంటూ.

సుబ్బన్నకీ నాగలక్ష్మికీ కూడా జరిగిన కథ క్షణంలో తెలిసి పోయింది.

ఒక్కసారిగా నాగలక్ష్మి తోకమీద లేచ్చి బుస్సుమంది. పుట్టమీది చీమలు కకాటకలై పోయాయి. నాగలక్ష్మి పుట్టమీదకి విరుచుకు పడబోయింది. 'అంతలోకీ సుబ్బన్న' చుట్టూ చూసి గతుక్కుమని నాగలక్ష్మిని ఆగమన్నాడు. నాగలక్ష్మి ఆగింది. ఆగి చుటూ చూసింది.

పది లక్షల కొత్త చీమలు, ఎప్పుడొచ్చాయో చడీచప్పుడూ లేకుండా చీమలా వచ్చేసి పాముల్ని చుట్టుముట్టడించి నిలబడి ఉన్నాయి గంభీరంగా. ఎటుచూసినా, కనుచూపు మేరలో నేల కనబడటం లేదు.

"క్షుభిటేది. క్షుభిటే ఓ ఘాయిత్యం. మిమ్మల్నందరినీ బూడిద చేసేస్తాను" అన్నాడు సుబ్బన్న.

"బలవంత మైన సర్పము చలిచీమలచేత జిక్కి" అందో చీమ తెలివిగా. సాటి చీమలన్నీ పగలబడినవ్వాయి.

"ఏడిశారు బోడి తెలివి మీరూను... అసలు మీరు చలిచీమలు కారుగా" అంది నాగలక్ష్మి వెటకారంగా.

"మాస్తారా యేమిటి తడాఖా. పద్యం రైటో కాదో ఇపుడే తేల్చేదాం" అంది చిన్న చీమ దూకుడుగా.

పెద్దచీమ, దాన్ని మందలించి సుబ్బన్నని అనునయించింది. "అయ్యా సుబ్బన్న గారూ సారస్వతగోష్ఠి మన సమస్యను పరిష్కరించదు. జరగాల్సింది చూదాం...ఇపుడు జరిగిందేదో జరిగింది. దిగినవాళ్లం ఎలాగా దిగిపోయాం. ఇపుడు కదలిపోవడం కష్టం; పోతే, మిమ్మల్ని ఓడించడం సులభం. ఇప్పటికే కొంత స్నేహాతుల మైనంగవల్లా కందపద్యాలలో ప్రాసాక్షరాలవంటి ఛందో బాంధవ్యాలవల్లా రెండూ మనకి తగవు. అందువల్ల సంధి చేసుకుందాం. ఈ పుట్టని మీరు మాకు అప్పుగా ఇవ్వండి. మేము స్థిమితపడాక, కావాలంటే మీకో పుట్ట కట్టిపెడతాం—"

## ముళ్లపూడి వెంకటరమణ

"అన్నన్నా! ఎంతమాటన్నావు ఇంకేమైనా అడుగు. ప్రాణం అడుగు. అంతే తప్ప...ఒక పక్కనించి స్నేహం బాంధవ్యం అంటూ అప్పు అడుగుతావేమిటయ్యా?" అన్నాడు సుబ్బన్న.

పెద్దచీమ తెల్లబోయింది.

సుబ్బన్న మందహాసం చేశాడు. "ఔను అప్పు అడగడం అంత అకార్యం ఇవ్వడమే. ఇన్నాళ్లూ మనం, బోలెడంత ప్రేమా గీమా లేకపోయినా, పగ లేకుండా బతుకుతున్నాం అప్పు అనగానే అది వచ్చిపడుతుంది...నువ్వెరగవు కాబోలు గాని నేను కనీ వినీ చాలా అనుభవం గడించాను అదీ ఎవరిదగ్గరనుకున్నావు? మనకన్న తెలివైనవాళ్లు, నీతిపరులు అని చెప్పగానే మనుషుల దగ్గర. నేను అక్కడే పుట్టి పెరిగానులే. ఊరిశివారులో మునసబుగారింటిదగ్గర పుంతలో మా అమ్మ నన్ను కంది. తరవాత ఏ డేగో తన్నుకుపోతుందని వారింటి పెరట్లో గడ్డి మేటుచాటున గోడలో కూర్చొపెట్టింది. ఆ పెరట్లో ఆడవాళ్లి బుణగుణధ్వని వినలేకా, వీధివేంపు ఉంటే కాస్తంత కొత్త మొహాలు కనబడి కాలక్షేపం అవుతుందనీ మెల్లిగా వాకిలివేపువెళ్లి వీధరుగులమీద గాదెచాటున బస చేశాను. మునసబుగారు పెద్దవాడై కొడుక్కు పని ఒప్పగించేశాడు. గాదెకి కొంచెం అవతలగా పడక్కుర్చీ వేసుకుని పులిలా కూర్చుని కృష్ణా రామా అనుకుంటూ, వాళ్లకూ వీళ్లకూ చివాట్లేస్తూ పల్లెకి సలహాలు చెబుతూ గడించిన ఆ సినిని నిలబెట్టుకునే ఉపాయాలు చేస్తూ ఉండేవాడు. ఆయన ఉండడం మా నేస్తే బాగుండునని ఆయనకు అప్పపడ్డవాళ్లు అనుకుంటూ ఉండేవారు. కాని ఆయన మొండి. వసూళ్లు పూర్తికాందే పోరాదని తీర్మానించుకున్నాడు. ఆయన కులదీపకుడు సుర్నాథం ఒకనాడు హడావుడిగా ఎక్కణ్ణించో ఇంటికొచ్చి, నాన్నా ఓ అయిదొందలివ్వవే నాన్నా అర్జెంటుగా అన్నాడు అర్జెంటుగా.

ఏమిటోయ్ ఆ అర్జెంటూ ఏమిటా దూకుడూ ఎందుకంత డబ్బు అన్నాడు మునసబు గారు.

ఓ ఫ్రెండుకి అప్పివ్వాలి లేపోతే పాపం మళ్లీ తెచ్చిచ్చేస్తానన్నాడు అన్నాడు సుర్నాథం.

అట్ట అట సుర్ని కట్టెయ్. ఔను గానీ, నువ్వూ వాడూ పోట్లాడుకున్నారా? అన్నాడు తండ్రి.

మునసబుగారు ఖిట్టిగా మాట్లాడతారని ఆయన పెళ్లాంబిడ్డలూ, ఊళ్ళో జనాభా, అప్పులడిగవచ్చే వాళ్ళూ అంతా చెప్పుకుంటూనే ఉంటారు. ఆయన మొహంమీదే నిర్మొహమాటంగా అనేస్తారుకూడా.

తండ్రి చమత్కారానికి కొడుకు నవ్వాడు.

బలేవాడివే నాన్నా. పోట్లాడుకుంటే అప్పు కావాలని వాడెలా అడుగుతాడు. నేనెందుకిస్తానూ అన్నాడు.

ఇంకెందుకురా అందుకే.పొట్లాడుకోబట్టే వాడికి నీమీద కోపంవచ్చి అప్పడిగేశాడు. నీకు వాడిమీద తిక్కరేగి ఇస్తానంటున్నావు...అప్పంటూఇచ్చాక ఇహ కజ్జాలు రావడం ఎంతసేపుటా అన్నాడు మునసబు గారు.

పోవే నాన్నా. నువ్వంతా పిడ్డూరంగా మాటాడతావు. తొరగా తాళపు జేతులివ్వు. అతను శివాలయంకాడ కూచున్నాడు. బాగుండదు కష్టపెట్టుకుంటాడు అన్నాడు సుర్నాధం.

కొడుకుమాట పటించుకోకుండా, ఓ చుట్ట తీసి వెలిగించారు మునసబు గారు. అబ్బే శివాలయం వీధిలో శేషయ్యగార్నెరుగుదువు గదా అన్నాడు.

ఆ ఎరక్కే. వెధవ. మహాదుర్మార్గుడు రాక్షసుడు.

ఓయ్ ఓయ్ ఆగు. అందుకే అడిగాను. రాక్షసుడవడానికి కారణమేమిటట? బాలనాగమ్మని ఎత్తుకుపోయాడా? ఏకచక్రపురం మీదపడి మనుషుల్ని మింగేశాడా? ఏమిటంటావు?...... నువ్వేమీ అనొద్దులే. విను. శేషయ్యగారు చేసిన తప్పూ, రాక్షసత్వమూ మరేం కాదు. నర

సింహాలు అనే ఓ మిత్రుడు కష్టంలో వుంటే తాకట్టు పెట్టి పదొందల రూపాయలు అప్పిచ్చి ఆదుకోవడం అంతే నయ్యా. గిరుక తిరిగేసరికి ఆ బ్రాహ్మడికి వేరె తీర్చేశారనుకో. ఇచ్చిన రోజున, పుచ్చుకున్న నరసింహులు ఇతగాణ్ణి ఇంత వాడనీ, అంతవాడనీ తెగ పొగిడేశాడు. స్నేహం అనే మాటమీద ఎక్కడలేని వాదాలు వస్తే శేషయ్య అనే అర్థం తగున సరిపోతుందని దండోరా వేశాడు. తీరా అప్పు తీర్చే వాయిదా వచ్చే వరకూ, ఆ ఉత్సాహం అప్పు చేసిన డబ్బులా కూడా విడిగా ఖర్చయిపోయింది. పూర్వం మల్లె నరసింహులికి ఋణదాత శేషయ్య మొహంలో కరుణ తొణికిసలాడడం కనబడడం మానేసింది. అతని మాటలో పూర్వం పెల్లుబికి పోతూ వచ్చిన అణకువ దరిమిలా అణగారి పోయినట్లు అనుమానం వచ్చింది శేషయ్య గారి ఆత్మవిశ్వాసం కల్తీలేని పొగరే అని ఇన్నాళ్ళూ పోల్చుకోలేకపోయినందుకు అతనూ, అతని తోటిమిత్రులూ కూడా పనులు మానుకు మరీ ఆశ్చర్యపడసాగారు.

శేషయ్యని కొందరు మిత్రులు కదలేశారు ఆ నరసింహులు గాడికి గూబకదలేసి అప్పు వసూలు చెయ్యవేమయ్యా అని. నరసింహులు నా స్నేహితుడు అతనే ఇచ్చేస్తాడు. చాలా మంచివాడు అన్నాడట శేషయ్య.

హోరి వెధవా! వీడికి అష్టమైనవాడూ అప్పులివ్వాలి! ఎంత హేళన! ఇదంతా వెంగెం, శ్లేషం కాబోలు. బొడిపే.. వీడికీ వీడి బతుక్కీ చమత్కారం ఒకటి అనుకున్నారు నరసింహులూ వాళ్ళూను శేషయ్యకి వ్యంగ్యంలో ప్రజ్ఞ ఉందని నిర్ణయించిన మర్నాటినుంచి నరసింహులు కోసం తెచ్చుకున్నాడు.

నేను చచ్చినా వీడికి ఆ బాకీ తీర్చను. చూదాం వాడికెంత ఓపికో. వాడి ఓపిక అంతు కనుక్కునే ఓపిక నాకూ ఉంది— అన్నాడు నరసింహులు. అతని వాక్చాతుర్యానికి పొంగిపోయి శేషయ్య శత్రువోడు ఉన్నపళంగా పదిరూపాయలు అప్పిచ్చేశాడు. అక్షరలక్షలు అప్పిద్దును పెట్టుబడి పెట్టేవాడుంటే అన్నాడాయన ఉదారంగా అప్పుడు నరసింహులు కృతజ్ఞతతో ఉక్కిరిబిక్కిరైపోయి, పదిరూపాయల్లోనూ మూడురూపాయలు అప్పటికప్పుడే అప్పు తీర్చిపారేశాడు.

శేషయ్య మర్యాదగా వదుచుకుని ఉంటే, వాడికిమాత్రం ఇలా పారెయ్యక పోయేడా అన్నాడు ఓ నిముషం తరవాత మిగతా ఏడు లోను ఓమూడు అప్పడగబోతున్న అప్పారావు. తక్షణం, శేషయ్య మర్యాదస్థుడు కాడు అని గూవన్నమంది తీర్మానించుకుని, మర్నాడు సెలవులు పెట్టి అద్దెసైకిళ్ళ మీద అప్పైనం నలుగురికీ బట్వాడా చేయబోయారు.

ఇలా అప్పులిచ్చి చాలా క్రూరంగా వసూలుచేసిన గుప్తుల కథలన్నీ పైకి తీసి గులిపి వెల్లవేసి రంగులువేసి అందరికీ పంచిపెట్టారు. వర్ధమాన నాటక రచయిత ఒకడు 'శేషయ్యలూ పెరుమాళ్ళూ' అనే ఉజ్వల సాంఘిక నాటకం రాసేసి, అంగులో అప్పులిచ్చేవాళ్ళని ఏకేసి అవతల పారేశాడు. ఋణబాధితులంతా శక్తివంచన లేకుండా గబగబా అప్పులు దండేత్తుకొచ్చి నాటకం ప్రదర్శనకు ఏర్పాట్లు చేసుకున్నారు. అంతలో శేషయ్యకు నిజంగా డబ్బు అవసరం వచ్చింది. వియ్యంకుడు, శేషయ్య కూతుర్ని ఇంటికి పంపేసి, తిరుగు టపాలో కట్నంబకాయి జమ కానిపక్షంలో, తన కుమార్డు చి॥ వెంకట్రామయ్య పునర్వివాహ శుభలేఖ మరుగుటపాలో అందగలదనిన్నీ గాన తెలియపర్చడమైనదనిన్నీ జాబు వ్రాశాడు అటు నరసింహులు తల కాయడం కోసం, శేషయ్య తన తల తాకట్టుపెట్టగా డబ్బిచ్చినవారు కూడా డబ్బుగాని, పదిరు శేషయ్య తలగాని రాబోయే ఫలానా తదియ నాటికి జమ చేయకపోతే కోర్టులవెంట తిప్పి పరువు ఖర్చుపెట్టించవలసి వస్తుందని అభిప్రాయపడడం మొదలుపెట్టారు

---

ఇతరులు నిన్నెప్పుడూ
మెచ్చుకుంటూ వుండాలని
వుందా? అయితేనువ్వేమూ నాను.
—పాస్కల్ ]

---

నాయనా, ఏం చెప్పమంటావు. శేషయ్య, ఒకా రాత్రివేళ గుట్టగా వెళ్ళి నరసింహులికి సంగతంతా చెప్పుకున్నాడు. నా పరువు నిలిపి నీ పరువు నిలబెట్టుకో అన్నాడు.

డబ్బేది బావా. ఉంటే ఇన్నాళ్ళా. నాకసలు అప్పులంటే అసయ్యం. ఒకాడికి ఇచ్చినాణ్ణేనప్పు దెహీ అన్నవాణ్ణి గాను. ఇన్నాళ్ళకి ఖర్మగాలి నీదగ్గిర అఘోరించాను బుద్ధి గడ్డితిని. చాలు నువ్వు చేసిన మేలు. సంబ కొంపకి రానీ ఇచ్చేస్తా. ఆ శెట్టికో వంకో రెండొందలో ఇవ్వాలి. వాడిదికూడా మొహాన కొట్టేస్తాను పీడా విరగడవుతుంది అన్నాడు నరసింహులు వినయంగా.

బావా నేను అప్పివ్వబట్టిగదా ఇంతరభస ఇటు పిల్లకాపరం నాశనం అయేలాగుండే. లేపోతే రెండేళ్ళు ఆగినవాణ్ణి ఆర్నెల్లు ఆగనా. నువ్వైనా బాగుపడ్డావుగదా. డబ్బు పడ్డీకి తిప్పుతున్నావుట. పోనీ అలా సర్దినా సరే అన్నాడు శేషయ్య దురాశకొద్దీ.

నరసింహులికి, అప్పుతీసుకున్నవాడికొచ్చేటంత కోపమూ వచ్చేసింది. అతని కేకలు విని దొంగలు పడ్డారనుకుని జనం పోగయ్యారు. నరసింహులు బాగుమని ఏడిచేశాడు.

అయ్యా చూడండి. ఇదీ వరస. నా దగ్గిర దేనితాలూకో రొఖ్ఖం ఉందని. ఇస్తావా ఛస్తావా అని రోజూ ఇలా అర్ధరాత్రివేళ వచ్చి ప్రాణం కొరుక్కుతినేస్తున్నాడు. లోకంమీద అప్పులిచ్చినవాళ్లూ వున్నారు పుచ్చుకున్నవాళ్లూ ఉన్నారు—

—మరీ ఇంత చెటా ఎంత చేటైనాగాని అంది నరసింహులు ధర్మపత్ని.

నలుగురూ శేషయ్యనే ఆడిపోసుకున్నారు. అతను తలొంచుకు వెళిపోయాడు. మర్నాడు పట్నంవెళ్ళి కోర్టులో ఓ ముక్క తగిలించి, వియ్యంకుడింటికెళ్ళి మరోక్క వాయిదా అడిగి తిరిగి చక్కావచ్చేవరకూ ఊరు గగ్గోలుగా ఉంది

నరసింహులింట దొంగలుపడ ఊళ్ళోకు పోయారట. ఏమనుకుని ఏంలాభం? వాళ్ళకి ఋణపడి ఉంటావు. వచ్చి అప్పుతీర్చకు ఎక్కబోయారు అన్నారు కొందరు.

శేషయ్యే చేయించాడన్నారు కొందరు. గిట్టనివాళ్ల మాటలులెస్తూ అన్నారు కొద్దిమంది. కనీసం ఇలా నరసింహులింటి నాలుగువేలు నగనున్నవైనం చెబుతూ ఏ దొంగలముఠాకో శేషయ్య ఓ కొద్దుముక్క రాసపారేసి ఉంటాడన్నారు నరసింహులు ఆత్మీయులు. చివరికి అంతా శేషయ్యనే ఆడిపోసుకున్నారు. వాడి వెధవ చేతో భోరున ఏడుస్తూ వచ్చాడు. చెడిపకొట్టి కొంపకొల్లంపో నాశనం అయిపోయింది అనుకున్నారు అమ్మ, లక్కాను.

నాటికీ నేటికీ అతనిమీద ఆ అపరిష్కృత ముచ్చట అలాగే ఉండిపోయింది. అంచేత బాబూ! అప్పులిచ్చేటప్పుడు జాగర్తగా ఆలోచించి మరీ ఇవ్వాలి. నువ్వు ఏ చెడ్డ పని చేసినా చెడ్డపేరు పెట్టడానికి గడువు దొరుకుతుంది గాని, అప్పిస్తేమటుకు అరక్షణంలో చెడ్డవాడివి అయిపోతావు దరిమిలాడబ్బు చెడ్డవాడివి, చివరికి స్నేహం బంధుత్వం చెడ్డవాడివీకూడా అయిపోతావు. ఆ పైన నీయిష్టం. తాళంచెవులు ఇవిగో. కావాలంటే పైకం పట్టికెళ్లు. ఇదంతా నీదే. నాదేముంది. అన్నాడు ముసలు గారు.

కుందీపకుడు వందనతల ఎత్తిలేదు. ఎగిరి గంతేసి తాళం అందుకోలేదు. ఓ నిముషం అలాగే కూర్చుని లేని, "సరేనాన్నా ఆలోచిద్దాం. రేపు చూదాం అని చెబుతా నా స్నేహితుడితో" అన్నాడు.

* * *


కౌన, ఓ చీమలసింహాద్రీ! విన్నావా అదీ కథ అని సుబ్బన్నకథ ఆపాడు.

చివరకి ఏమైంది? ఆ పిల్లడు మర్నాడు వెళ్లి స్నేహితుడికి అప్పిచ్చాడా? అంటో చీమ ఉండబట్టలేక.

(63-పేజీ చూడండి)

# ఆరుద్ర గళ్ళ నుడికట్టు 11

## ఆధారాలు




### అడ్డం

2. తాగడానికి ఇదేమిటి ? తీసుకురా నీళ్ళు.

5. పెరటిచెట్టు ఇందుకు పనికిరాదు.

7. నకిలీ కానిది వడ్డీ తెస్తుంది.

8. నేటి మరకత్తులు రక్తపుడాగులు చేస్తాయి; అయితే దీర్ఘం కురచకావాలి.

12. నేత్రం.

13. బావుటాకి అటూ ఇటూ పాదరక్షు!

15. వికారంతో కూడుకొన్న త్రిభుజకర్ణం ఆలస్యం కావచ్చు!

16. అవి సరుకులు. తిరగలిలో వోసి ఏం చేయాలో లోవ తెలుస్తుంది.

17. ఒకటి, ఇంకొకటి.

19. చీర.

20. నీ విటవాలకము సరిదిద్ది చూడు! కిటికీ వికారమైన 3 నిలువు రంగుగలదని తేలుతుంది.

23. వదిన నరుకుతున్నా అందులో నే ప్రేమ కనబడుతుం .

24. కప్పుకో నేది. ఇందులో గుద్దులాట తప్పగు !

25. ఆ ! నడు. ఇది విపత్తు.

### నిలువు

1. వేరే మాట లేకపోతే పశువుకు ఏమవాలి ?

3. నీలి మచ్చ మొదట ఏ రంగులో ఉంటుంది ?

4. భాషలు తెలుగులో వాగ్దానాలు.

6. నీకు బంక (అం)టితేగ. గొంతుక పర్యంతం నీరు. అందుచేత వతుకో !

7. హా ! హాస్యము ! మొత్తం మీద అడ్డదిడ్డంలేక తారుమారు.

9. మొదట గుడి ప్రాపించిన టన్ను డబ్బా అవుతుంది.

10. మురబా మొదట తిని వేయగా మిగిలింది.

11. ఆ పువ్వు నీళ్ళునురిగితే వస్తుంది.

14. ఒకలాగ వురుమే బంగారుకొంత కావచ్చు !

18. టిల (యధాతథం)ు.

19. తెలుసుకో వాళ్ళు చేయడంలో మిరాయి వస్తుంది.

20. వికారమైన నగరం అణువ.

21. పలక ఈ క్రతో తయారవుతుంది.

22 రుసుమువల్ల నానుడు వాన.

## 10-వ నుడిగట్టుకు జవాబులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 ని | షా | ద | 2 ము | ■ | 3 ప | శు | వు | లు |
| షా | ■ | ■ | సు | ■ | ర | ■ | ■ | ■ |
| దు | ■ | 4 ఊ | రు | ■ | 5 దా | 6 క | ■ | 7 గం |
| డు | ■ | త | ■ | ■ | ■ | 8 సు | ర | గ |
| ■ | ■ | 9 ప | చ్చి | కా | య | లు | ■ | ■ |
| 10 సిం | ప | ద | ■ | ■ | ■ | మూ | ■ | 11 ర |
| త | ■ | 12 ము | 13 ని | ■ | 14 క | సి | ■ | వ్వ |
| ■ | ■ | ■ | జ | ■ | ల | ■ | ■ | ర |
| 15 పా | త | క | ము | ■ | 16 త | ల | క | ట్టు |

ఎస్. ఎం. సాగర్ నిర్మిస్తున్న "తు నహీం ఔర్ నహీం" చిత్రంలో కుంకుం నృత్యానికి ఆలంబనంగా సంగీతదర్శకుడు రవి చేసిన ఒక పెద్దపాటను గతవారం రికార్డుచేశారు. పదినిముషాలు వినిపించే ఈ పాటను ఆశా భాస్లే పాడింది. జానపదగేయాల బాణీలో రవి దీనికి వరస చేశారు.

* * *

రవిపాటనే, (మరొక చిత్రంలో) పాడేందుకై చాల రోజులతరువాత గతవారం రెండు పాతకంఠాలు కలసి స్వరప్రసారం చేశాయి. ఒకటి ముఖేష్‌ది. మరొకటి గీతా (రాయ్) దత్ ది. రవి, ముఖేష్ చేత తనపాట పాడించడంకూడా ఇదే తొలిసారి. కైజర్ ఫిలింస్ వారి "అప్నాఘర్"లో ఈ పాట వినబడుతుంది. శ్యామ్ ప్రేమ్‌నాథ్‌లు దీనికి.

సితార్ పండిట్ రవిశంకర్, సరోద్ విద్వాంసుడు అలీఅక్బర్ ఖాం జనవరిలో విదేశయాత్రకు వెళ్లి యూరప్, అమెరికాలలో పర్యటించి గానసభలు చేయబోతున్నారు. ఈ యిద్దరికీ విదేశాలలో కూడా పేరుంది. విడి విడిగా పర్యటనలు చేసి వచ్చారు

* * *

రవిశంకర్‌ను ఎ. వి. ఎం. వారు ఒక చిత్రానికి సంగీతదర్శకత్వం వహించగోరారనీ ఆయన అంగీకరించారనీ తెలిసింది.

సగానంకర్ బంగనగకూ సత్యజిత్ రాయ్ చిత్రాలన్నిటికీ సంగీతం సమకూర్చుతూ వచ్చారు. కాబూలీవాలాకు ఈయన సంగీతం బెర్లిన్‌లో బహుమతి గడించుకొంది.

★

## బుచ్చిబాబా నందలహరి

(15 వ పేజీ తరువాయి)

చెబుదునుగాని చోటు అయిపోయింది అన్నాడు సుబ్బన్న.

పక్క పేజీలో అప్పచెద్దూ అంది నాగలక్ష్మి.

అదిగో ఆ మాటేగదా వద్దన్నది అన్నాడు సుబ్బన్న ఇకిలిస్తూ.

ఇకిలింపు బావుందనుకుంటున్నావు గాని కోరలు లేవని గుర్తెచ్చుకో. బోసినోరూ నువ్వూను అంది నాగలక్ష్మి కోపంగా.

(మరోవారయిదాలో రెండోకథ)

# బుకానందలహరి

(గత వారం తరువాయి)

సుబ్బన్న కథను కొనసాగించాడు.

మర్నాడు సంజె వేళ మునసబుగారి వంశోద్ధారకుడు గుర్నాథం మళ్ళా తండ్రిదగ్గరకు వెళ్ళి నాన్నా ఇచ్చేద్దామే డబ్బు అన్నాడు. మునసబుగారు ఆ మసక చీకట్లోనే ఆశ్చర్యమైనంత తెల్లబోయి, ఆ వైనం కొడుకు పసిగట్టి ఉండడని అనుమానించి, వాడిల్లు బంగారంగానూ-అవసరం తీరకా అప్పుదొరకా వాడింకా అప్పు కావాలంటున్నాడురా నీ జతగాడూ అని ప్రకాశంగా ఆశ్చర్యపడ్డాడు.

మరి నిన్నివ్వలేదు గదే అన్నాడు అబ్బాయి.

నిన్ననిస్తే ఇవాళే మళ్ళీ సర్దేస్తానన్నాడనవుట్రా. ఆ ముక్కే రైటైతే ఇవాళ ఇంకా నిన్నరాగాల్సిన పనేమిటీ అన్నారు మునసబుగారు. పిల్లడు నివ్వెరబోయాడు. తనయుక్తికీ సూక్ష్మబుద్ధికీ ముసలాయనకు నవ్వు పెల్లుబికి రాబోయి దిజ్జగా తగ్గుమా అయిపోయింది.

జౌనే నాన్నా. నిజమే మరి. అతను ఇవాళే ఇస్తానన్నాడుగదా నిన్నడిగినపుడూ. గమ్మత్తుగానే ఉందే అని తికమక పడ్డాడు గుర్నాథం.

చిరినాగన్నా, ఈ తరం సజ్జు ఉట్టి కుర్రనాగమ్మలు. అప్పు అడగడం కూడా చేతగాదు. ఎందుకు పనికొస్తారంట. మా కాలంలో ఇలాగేనా మరి. మన తాతబ్బాయి ఉన్నాడంటే ఎంత గట్టివాడూ...వాడు అప్పుజేస్తే ఇలాగే చేశాడా. ఇంత అవకతవకగానే అడిగాడా మరి. నీకు దెల్నా వాడిపెళ్లి సంగతీ. (తెలీదన్న భావానికి అభినయంగా అరుగుమీద కూలబడి స్తంభానికి జేరబడ్డాడు గుర్నాథం) నాన్నమ్మ కూతురుగా వరాలమ్మకి మనువెలా అయిందనీ. అదంతా ఓ కథగాదూ మరి. తాతబ్బాయీ, రావకిష్టుడూ ఇద్దరూ తోడబుట్టినవాళ్లేనాయె. ఏణ్ణర్థ అటూయిటూగాళ్ళేనాయె పిల్లదాన్ని ఎవడికిచ్చి ఎవడిక్కాదనేట్టుటా. ఓనాడు మధ్యాన్నవేళ కుర్రగాళ్ళిద్దరూ జెమాజెట్టీల్లా, రామలక్ష్మణుల్లా పోటాన పోటీలు పడుతూ వాకిట్లో చెవపంది రేస్తూ ఉండగా నాన్నమ్మ కేంపూహ బోయిందో మరి — ఒకతాతిగా ఒరే రామకిష్టుడూ అదలా ఒగేసి మీరిలా రండ్రా అంది. అప్పగారంటే ఇద్దరికీ హడలే. పనిఉన్న పళంగా వదిలేసి చేతులు గట్టుకు నిలబడ్డారు. అరుగు పక్కన నాన్నమ్మ, పిల్లదానికి మొగల్లేస్తోంది. ఏవిరా రామకిష్టుడూ వరాల్నిచ్చి పెళ్లి జేస్తాగాని కూడెట్ట గలవట్రా అంది. రామకిష్టుడు గర్వంగా చిన్నాడికేసి చూసి, వరాల్ని ఓరకంట చూసి చేస్ పెళ్లానిక్కూడెట్టలేని వాడుంటాడేవ్. అంతిగా యేం లేకపోతే అడుక్కు తెచ్చినా పెట్టనా అన్నాడు.

ఒరి నియింటకోడిగాల్చా. ఎంకూతకూశావురా. కొంపకీ కులానికీ కూడా అపర్దిష్ట మాటంటివిగదరా. మాలక్ష్మినిచ్చి మనువుజేస్తే అడుక్కు తెచ్చి పెడ్తానంటావుట్రా అంది నానమ్మ నవ్వి.

మరి తాతబ్బాయీ నీ మాటేటిరా. నువ్వు పట్నంలో అడుక్కుదెస్తానంటావా అంది ఇంకో క్షణం ఆగి.

చేచేస్. అడుక్కోడవేంగతి అప్పా. సంపాయిస్తా. అందాకా అవసరమైతే ఎవడి తలో తాకట్టేసి అప్పుదెచ్చి బువ్వ పెడతా. ఆపాటి మొగాణ్ణి కానా. ఎవడూ యివ్వకపోతే నువ్వే ఇస్తావు అప్పు అన్నాడు తాతబ్బాయి ముసిముసినవ్వులు నవ్వుతూ.

నీకడుపు చల్లగుండ. ఎంతమాటన్నావురా కడుపులో ఎంతోటి ఊహలున్నాయి. అని ముక్కున వేలేసుకుని అలాగే విస్తుబోయింది నానమ్మ

## ముళ్ళపూడి వెంకటరమణ

అమ్మ జడెయ్యవేవ్. మెడ నెప్పెసి తాది అని మాలక్ష్మి వరాలు గావుకేకేసి వరకూ తల్లి తేరుకోనేలే.

సరే ఇద్దరిలోనూ తాతబ్బాయి ఇంత ప్రవేజకుడుగదా అని, ఇంటెల్లిపాది పెద్దవాడు రావకిష్టుడువేపే మొగ్గినా, నానమ్మ పట్టుబట్టి పిల్లని లీడికే కట్టబెట్టింది. మరి తరవాత వాడెంత ప్రవేజకుడైనాడనీ, అప్పులెయ్యడం కూడా ఏమంత గొప్పపని గాదనుకో, అయితేనేం అందులో తలకాయలు మార్చేసిద్దే. మాటసుళువూ మనిషి సుళువు తెలీడం ఉన్నాయి. తాతబ్బాయి ఇల్లు గట్టాడు. కుర్రబ్బండి కొన్నాడు. పెదనాయుడనిపించుకున్నాడు. వాడు అప్పుచేశాడంటే చేసినట్టే ఉండేది కాదు. ఇచ్చినాడిక్కూడా తెలిసేది గాదనమాట. ఒక్కనాకొడుకే వాడిఆట సాగి రాలేదు. నేనీవిషయంలో కొలాంత కుణ్ణిలే...ఎవరదీ ఆ వచ్చేదీ! నాన్నా చీకటడింది. కోడలు పిల్లని దీపందెచ్చి పెట్టమనూ వాకిటా. ఎవరదీ నర్సయ్యా! రారా రావయ్యా అలాకూర్చో. అన్నాడు మునసబుగారు కథ ఆపి.

గుర్నాథం లోపలికెళ్ళి దీపం వెలిగించి తెచ్చేవరకూ మాటలు వినిపిస్తున్నాయి సావిట్లోకి. నరసయ్య మహా ఉత్సాహంగా, హడావుడిగా మాట్లాడుతున్నాడు.

నాయుడుగారూ మీదాకా వచ్చింది. ఘంటకితం కరణంగారింట దస్తుదస్తంతా క్రిష్ణార్పణం అయిపో(ను)... ఎవడో నల్లటాడు. కోరమీసాలూ జలపాలూ వాడూ జీబూతంలా ఉన్నాడు...... కొకపోయినా అంత యిదైతే ఎలాగండీ. ఎంత కరణమేనా ఇంట్లో అలా వేలకి వేలు దస్తు అట్టే పెట్టుకుంటే ఎలా? ఎప్పటిదప్పుడు పైకి పంపి వెయ్యాలి గాని (ఎంతిగ్యాక పోయిందీ అంటున్నారు మునసబుదారు) ఆ యిదంతా పరపతికోసంలే. పదిపరకా సర్ది మునసబంత వాడనిపించుకోవాలని తాపత్రయం...అది సరే గాని మాటవరసకడుగుతా. మీరూ ఇన్నాళ్లు మునసబు గిరీ చేశారు మంచాయె చెడ్డాయె. రొఖం అలా ఇంట్లో ఎక్కడపెడితే అక్కడ పడేశారండీ... అహా తెలీకడుగుతున్నా...ఎంతన్నారు... రెండొందలా...చూశారా మరి. ఆపాటి మగసరిలేకనే మీరు అంతకొద్ది రొఖ్ఖం అట్టే పెట్టుకోడం? ఆపాటి పెగ్గమీకు లేకపోయిందా అంట. ఏవిటో ఎవడిమటుకు వాడు ప్రవేజకుణ్ణనుకుంటాడు వాడితోటే ఆవిద్య పుట్టిందని.. .. ఇదిగో మా వధవా ఉన్నాడు ప్రవేజకత్వానికి, తెల్లారి మెయిలు బండికి చెన్నపట్నం వెళ్ళి తీరాలిచచ్చి తీరాలి అని పట్టుబట్టి కూర్చున్నాడు పదహాయ నాకేమో రేపు పున్నమెళ్ళిన తదియనాటిగ్గాని ఆ కోపరేటివు వాళ్ళులోను తగలెయ్యనంటున్నారు...అవందా మీరిటు సర్దితే అది రాగానే పిరాయించేదాం. ఏకొఆపాటి పదిరూపాయలు చేతబట్టుక్కూచోగల మొగాడేడీవూళ్లో. ఎవడిమటుకు వాడికి భయమేనాయె. ఏ నర్సయ్యవచ్చి అప్పడెమ్మంటాడో...ఏ నర్సయ్యొచ్చి కన్నం వేస్తాడోనని...జవాబు చెప్పే సతాలేక నేగదా పెతివాడూ రొఖ్కం దగ్గర పెట్టుకోంది. మన కాలం ఇలాటి జజ్జుతనం ఉండేదండీ... వందచాలు. పున్నమెళ్ళిన తదియనాడు చంద్రోదయం వేళకల్లా మళ్ళా సర్దెయ్యనూ ...పెద్దమనిషిలో మాటామరోటా... అబ్బాయీఏవిటి...

అబ్బాయి గుర్నాథం దీపం పట్టుకు వచ్చాడు.

మునసబుగారు మీసాలను లాలించి, గుర్నాథం, ఆ సందుకుపెట్లో ఓ వంద దెచ్చి నర్సయ్యకివ్వు. పద్దు పుస్తకం కూడా పట్రా అన్నారు గంభీరంగా.

* * *

నర్సయ్య గాలిగుమారం వచ్చి వెళిపోయాడు.


ఆ. ఇందాక చెబుతున్న దేవిట్రా... అన్నారు మునసబుగారు.

అప్పులడిగేవాళ్ళదగ్గిర నువ్వెంత గట్టివాడవో చెబుతున్నావు అన్నాడు జగ గుర్నాథం సావిడివంక చూసి నవ్వుతూ. అట్నించి కూడా సన్నటి నవ్వు వినబడింది.

క్రీడారంగం:

# వింబుల్డన్ సమీక్ష

ఈ మధ్య జరిగిన వింబుల్డన్ పోటీలలో చెప్పుకోతగ్గ ఆటగాళ్ళు ఎవరూ పాల్గొనకపోయినా, మన దేశంలో అందరూ ఈ పోటీని ఆసక్తితో, ఉత్సాహంతో, గమనించారు దీనికి కారణం మనదేశ ప్రతినిధి రామనాథన్ కృష్ణన్ అంతకుముందు జరిగిన క్వీన్స్ క్లబ్ పోటీలలో సింగిల్సు గెలవటమే క్వీన్స్ క్లబ్ పోటీలలో కృష్ణన్, విశేషమైన నైపుణ్యం చూపించి వింబుల్డన్‌లో గెలుపొందే ఆటగాడుగా పరిగణింపబడిన అలెక్సు ఆల్మెడోను సునాయాసంగా 8-6, 6-1 స్కోరుతో సెమీ ఫైనల్సులో ఓడించారు. ఫైనల్సులో వింబుల్డన్ పోటీలలో రెండవ ఆటగాడుగా పరిగణింపబడిన ఆస్ట్రేలియా ప్రతినిధి ఫ్రేజర్‌ను అవలీలగా 6-3, 6-0 స్కోరుతో ఓడించారు.



ఆర్. కృష్ణన్



ఎలెక్స్ అల్మెడో

కాని వింబుల్డన్ పోటీలలో దురదృష్ట వశాత్తు కృష్ణన్ అలెక్సు అల్మెడో తో మూడవ రౌండులో ఓడిపోయారు స్కోరు 6-4, 3 6, 6-4, 7-5 ఈ ఛాంపియన్‌షిప్ అంతటికి ఇదే చాలాబాగున్న మాచ్ వీరిద్దరి ఆట చాలా ఉన్నత స్థాయిలో సాగినది

భారతదేశపు రెండవ ప్రతినిధి ప్రేమ జిత్ లాల్, జూనియర్ షేఖర్ ముఖర్జీ మొదటి రౌండులోనే ఓడిపోయారు

వింబుల్డన్ ఛాంపియన్‌షిప్ సింగిల్సు పోటీలో వాలీయింగులోను, సర్వీసులోను ఇతోధికమైన సామర్థ్యము చూపించి ఆల్మెడో 19 ఏళ్ళ యువకుడు ఆస్ట్రేలియా ఆటగాడైన రాడ్ లేవర్‌ను అవలీలగా 6-4, 6-3, 6-4 స్కోరుతో ఓడించారు. రాడ్ లేవర్ అయిదవ ఆటగాడుగా పరిగణింపబడిన భారి యొక్కని సెమీ ఫైనల్సులో అయిదు సెట్లాడి గెలిచారు.

స్కోరు 11-13, 11-9, 10-8, 7-9, 6-3. రెండవ ఆటగాడుగా పరిగణింపబడిన ఫ్రేజర్‌ను భారి యొక్క క్వార్టరు ఫైనల్సులో ఓడించారు కేవలం సింగిల్సు, డబుల్సు, మిక్సెడ్ డబుల్సు మూడింటిలోను ఫైనల్సుకు వచ్చారు కాని వీరు మిక్సెడ్ డబుల్సును మాత్రమే కుమారి డి. ఆర్. హార్ట్‌తో ఆడి గెలిచారు.

స్త్రీల సింగిల్సు పోటీలలో బ్రెజిల్ దేశస్థురాలైన కుమారి మరియా యస్తర్ బ్యూనో అమెరికా ప్రతినిధియైన కుమారి డార్లిన్ హార్డ్‌ను 6-4, 6-3 స్కోరుతో ఓడించారు.

జూనియర్ బాలుర సింగిల్సులో సోవియట్ ప్రతినిధి డి. లెజస్ 6-2, 6-4 స్కోరుతో ఆర్. డబ్ల్యు బారెన్సును, జూనియర్ బాలికల ఫైనల్సులో కుమారి జోన్ క్రాస్ 6-1 6-1 స్కోరుతో కుమారి డి. స్కూసర్‌ను ఓడించారు

ఈ పోటీల ఫలితాలు చూస్తే ఇండియా ఆటగాడైన కృష్ణన్ రాబోయే ఏడాది జరిగే వింబుల్డన్ పోటీలలో సింగిల్సు నెగ్గగలడనే సూచనలు కనపడుతున్నాయి ★



మరియా బ్యూనో

---

## బుచ్చానందం హరి

ఎవరక్కడా — మాసరిమ్మే నీవక్కడా నవ్వొచ్చేనే తల్లీ చూడాంగా రేపొద్దున్న నీ మొగుడెంత పెపేజకత్వం చూపిస్తాడో

నాదేముంది అంతా అయిపోయె మాటా మాటా మొహమాటాలుంటాయి అదీకాక ఈ నర్సయ్యగారు మహాటక్కరిదే వస్తు శే ముందు నా దగ్గర చే కాపుకి రొక్కం రెండొంద లుంటుందని చెప్పించుకున్నాడాయె. ఆనక మళ్ళీ కాదనకుండా. పదివా మగోటా నువ్వే చెప్పు తల్లీ అన్నాడు. మునసబుగారు అంటెవ మునుపే పారిపోలజాలక కోడలు నిల్చున్న చోటు వేపు చూస్తూ.

గుర్నాధం సిగ్గుపడ్డాడు నవ్వినంగుకు.

ఎలాగైనా నర్సయ్య మంచిముండావాడు. మర్యాదస్తుడు అన్నాడు మునసబుగారు ఓ నిముషం నిశ్శబ్దం మీద బింకంగా.

అవున్నాన్నా ఊళ్లో ఆయనకి పేర్పేర్తినా అప్పలే మర్యాదస్తుడు కాబట్టే అందరప్పు లిచ్చుంటారు. మనకి అరుబస్తాల గింజ, దీంతో కలిపి నాలుగొందలు రొఖ్ఖం ఇవ్వాల పద్దుబుక్కులో చూశాను.

పోనీన్నా. అసలు వాడి మాటతీరుకీ, ఆ ఒడుపుకీ ఊరికి నే ఇవ్వచ్చు నంటాను. దీన్ని జూసైనా ఓ పాఠం నేర్చుకో. వందతో తెమిలిన అప్పు కాస్తా, వెయ్యిదాకా వెళ్ళలేదని సంతోషపడి దేవుడికో దణ్ణంపెట్టుకో

అన్నట్టూ దేవుడంటె గుర్తొచ్చె. శివాలయం కాడ మా స్నేహితుడు పాపం కూర్చునుంటాడు నా కోసం. ఏం చెప్పనూ? అన్నాడు గుర్నాధం లేచి నిలబడి

మునసబుగారు ఓ నిముషం ఆలోచించి, పోనీ సైకం పట్టెగల్లావా. నీ అంతవాడిని సువ్వొప్పనా! అన్నారు కాదులేనాన్నా, రేపటికి వాయిదా వేదాం అన్నాడు గుర్నాధం.

(పై వారం డా॥ అప్పారావు కథ.)

# ఋణానందలహరి

**ముళ్ళపూడి వెంకటరమణ**

(గతవారం తరువాయి)

ఒకటో తారీఖు సాయంకాలం ఆఫీసు వీధి తూముమీద కాబూలీ వాలాలా తెల్లవారింది గుర్నాథం ప్రాణానికి. బిక్కమొహంపెట్టి తం(డ్రి)ఎగురుగా కూర్చున్నాడు.

ఉదయం ఏడింటికల్లా శివాలయం దగ్గర విరహగీతాలూ అ-ఋణ గీతాలూ పాడుతూ కూచుంటానని అతన్ని అప్పడిగిన స్నేహితుడు క్రితం రాత్రి బెదిరించాడు. దానికి తోడు, గుర్నాథం అతనితో మాట్లాడుతూ ఉండగా, ఒక మొహమాటస్తుడికి పాతిక రూపాయలు సర్దాల్సి వచ్చేవరకూ ఆ స్నేహితుడే ఇతనికి అమాంతం ఆ పాతికా ఇచ్చాడు. పెద్దమనిషిని పంపేశాక, గుర్నాథం తీరుబాటుగా ఆశ్చర్యపడితేని. బ్రదర్ నీ దగ్గర డబ్బుండగా నన్నెందుకు అప్పడుగుతున్నావూ అని అడిగాడు. స్నేహితుడు ఋణాతిగుణహాసం చేసి, ఆ దీక్షే వుండాలే. నీ కోసం రెండు సాయంకాలాలు ఇక్కడ పడిగాపులుపడి ఉండగా, ఉబుసుపోకకి దారే పోయే వాళ్ళని పలకరిస్తూ ఉంటే దానంతటదే జమపడిందిలే అన్నాడు. ఏ విద్య అయినా—ముఖ్యంగా ఋణగ్రహణ విద్య, సాధనచేస్తూ ఉంటేనేతప్ప, పని కాద్యదని ఉపదేశించాడు. అయినా మన సామ్యంపాయె తెలిసినవాడు మన వాత పడితే ఓమాటు కులాసా? అని చూసేది. డొనంటే అయిదో పదో అదో పావలావో అడిగి జేబులో వేసుకునేది. కాదంటే అగేపాయె. ఇంకోసారి దొరుకుతాడు. కాకపోయినా, అప్పేగదా. మళ్ళీ ఎప్పుడో అప్పడిగేవాడి మొహాన ఎలాగా విసిరికొట్టేసేవారె. ఇంతకీ తీరిక వేళల్లో అలా రెండూ మూడూ అయిదూ పదీ వడేసి పుచ్చుగోమన్నైగదా ఈ క్షణాన గుర్నాథం పరువు శివాలయందగ్గర నిలబడింది. అప్పటి గుర్నాథం దగ్గర లేకనా. ఒక్కడుగు ఇంటికెళ్తే కొల్లలు ఇవప్పట్లో. అయితేనేం ఆ వొక్కడుగూ వేసేలోగానే పరువులు పోవచ్చు. కొంపలు కూలిపోవచ్చు. కులగిరులు తలకిందులై పోవచ్చు. ముష్టి పాతిక రూపాయలకోసం పరువులూ, కొంపలూ కులగిరులూపోయి కూలిపోయి తలకిందులై పోవడం సబబేనా. వాటివల్ల రైళ్ళ రాకపోకలు దెబ్బతింటాయి. దానివల్ల మెడ్రాసులో, వైజాగులో చదువుతున్న వాళ్ళకి మనియార్డర్లు సకాలంలో చేరవు. దానివల్ల సరోజలూ, భానుమతులూ, సీతలూ కాలేజీలకూ హైస్కూళ్ళకీ వెళ్ళివచ్చేవేళ గుర్నాధాలూ సంగుమొగలో బస్టాండు దగ్గర బీటుకొయ్యడం వీలుపడదు. దానివల్ల సరోజ కళ్ళలోకి లోతుగా చూసి బోల్డు ఫీలవుతూ సిగరెట్లు కాల్చుకోడానికి (దానికీ అప్పు దొరకదుగదా) వీలుండదు. అలాగే అప్పడిగే అప్పులిచ్చే వాళ్ళిక్కడ లేరు. పుచ్చుకునే వాళ్ళు పుచ్చుకోలేరు. చివరికి ఈ విధంగా దేశంలో ఆర్థిక వ్యవస్థ అంతా స్తంభించి పోతుంది. ఇదంతా దేనివల్లటా! గుర్నాథం ఒక మొహమాటస్తుడికి పాతిక సర్దడంకోసమని ఒక్కడుగు—ఒక్కటంటే ఒక్కటే అడుగు కస్సి—ఆ ఒక్కడుగూ వెయ్యవలసి రావడం. ఆఖరుకు వేసి ఇంట్లో ఇవతెప్పించి గబ, తెచ్చేగాకా అప్పారావు కనక ఆ పాతికా గుర్నాధానికిచ్చే—తన జేబులో ఉన్న పాతికా ఇక్క నిముషంలో గుర్నాథం అప్పుయిచ్చేసిండా, అలాని ఇలాకాలో ఉంచితే? ఏమీ లేదు లోకం అంతా ప్రశాంతంగా ఉంటుంది. కోకిలలు కూస్తాయి. పువ్వులు పూస్తాయి. అప్పులిచ్చేవాళ్ళు అడుగుతారు. ఇచ్చేవాళ్ళు స్తారు. ఇవ్వని వాళ్ళూ ఇస్తారు. పరువులు ఎక్కడికీ పోవు. ఉన్నచోటే తిష్ట వేసుక్కూచుని, సత్యాగ్రహంచేసే వాళ్ళలా భలే కదలం అంటాయి. కొంపలు కూలనే కూలవు సరికదా కాలదన్నుకు మరీ నిలబడతాయి పొగరుగా. కులగిరులూ అంతే అప్పారావుకి వెయ్యి రూ. లు. అప్పిస్తానన్న గుర్నాథం ప్రతిజ్ఞలా చలనం లేకుండా అలా నిలబడతాయి. ఇదంతా దేనివల్ల? అప్పారావు జేబులో పాతిక రూపాయల్ని పిలకపట్టుకు ఇవతలికిలాగి. ఇదిగో విన్నకొన్న నీకు గుర్నాథంగారు ఒక ఐదు నిముషాలసేపు వీరి నేస్తంలోకెళ్ళి నాకు చెప్పి వచ్చా కావ్యంటి. ఎక్కడికి పొమ్మంటే అక్కడికి పొండి తరవాత ఆయన మళ్ళీ పంపిస్తారు. నా దగ్గరే వుండగూడని బెంగ లేకండి. మరేం ఫరవాలేదు. ధైర్యమే జయము. సత్యమే జయంగాను ధర్మగ్రాహ్యు శాంతమూ గి. నకులుడూ సహదేవుడూ. అర్జునుడు మహాభీష్ముడు. పొండి. అంటూ వాటికి నీతి చెప్పి గుర్నాధానికి ఒప్పగించడం వల్ల ఇంత లోకకల్యాణమూ ఫెళ్ళుమంటూ జరుగుతుంది కాదనడానికి మన్యన అప్పారావెవడు? బోడి అప్పారావు. అందుచేత అప్పారావు సాహసించి, త్యాగంచేసి నిస్వార్థంగా ఆ డబ్బుని గుర్నాధానికిచ్చాడన్నమాట. ఏవిటిచ్చాడు? అప్పు. అప్పు అనగా నేమి? మన చేతిలో పాతిక రూపాయిల్ని కాసేపు గుర్నాధాన్ని పట్టుకోనియ్యడం అంతే. రేపు గుర్నాథం పెట్లో వెయ్యి రూపాయల్ని (వాళ్ల నాన్నతో చెప్పి కాసేపు—మహా అయితే ఓ రెణ్ణెల్లు— డబ్బు చేతికందితే ఒకపూట చాలు—అప్పారావుని పట్టుకోనివ్వడం అంతే. అప్పనగా ఇది. అప్పారావనగా నెవరు? దేశ సేవచేసి ఇందాకటి పరువూ, కొంప, కులగిరులూ వగైరాలను కాపాడే మహానకాశమ్ మారువేషంలో అప్పారావై వచ్చి గుర్నాథం ఎదట నిలబడింది. హిందూ థింకర్సు అన్నదదే. హిందూ ఫిలాసఫీ, హోల్ హిందూ థాట్, ఒక హిందూ థాటే ఏమిటి హోల్ వగల్డు థాట్ అంతా కూడా గొంతు చించుకుని అన్ని భాషల్లోను ఘోష పెడుతున్నది ఇదే. అబ్బీ, అప్పారావు నిన్ను గనక అప్పడిగితే వాణ్ణి ఉద్దరించడం అనుకోకు. అప్పిచ్చే ధాన్యను అవకాశాన్ని, అదృష్టాన్ని ఇంతమంది సామాన్య జనులలోనూ నీకే ఇవ్వాలని నిన్ను ఎన్నిక చేసి ఎడ్రసు కనుక్కుని వెతుక్కుని వచ్చిన మహనీయుడు అని తెలుసుకో. వాడని చూసి ఆనందపడి పొంగిపో. స్వామీ తమరు ఎంత అప్పు ఇచ్చే మహదవకాశాన్ని నాకు ప్రసాదిస్తున్నారు. నేను బహుయోగ్యుణ్ణి అని అప్పిచ్చి మళ్ళీ ఎవాళ్ళకీ అడగననీ లోకం కోడై కూస్తోంది. కాని కటాక్షించి నాకు కొంచెం పెద్దకోటా యిచ్చి అప్పు ఎక్కువ తీసుకోవలసిందని వేడుకుంటున్నాను. అని ప్రాధేయపడి మరీ ఇవ్వాలి. అయితే గుర్నాథం అలా అన్నప్పటికీ అప్పారావు పుచ్చుకుంటాడా? కోడు. గుర్నాథం మీద ఎంత ప్రేమ, అభిమానం ఉన్నా అప్పారావుకు పక్షపాతం లేదు నీకోటా వెయ్యి రూ.లు. దాటనివ్వను. ఇంకోసారి చూదాం అని కరెక్టుగా వెయ్యి రూ. తే, (చిల్లర ఖర్చుకి ఐదు రూపాలు కాక) పుచ్చుకోని పొమ్మంటాడు: మళ్లా ఎప్పుడిస్తాడు? ఏమో. గుర్నాథం ఇచ్చిందని నోట్లు లెక్కపెట్టి వంద, రెండొందలూ, మూడూ, నాలుగూ అంటూ ఉండగానే. మరోపక్కనించి అప్పారావు ఆ అప్పును తీర్చి పారేస్తూ ఉండచ్చు లేదా రావలసిన డబ్బు సకాలంలో రాకపోతే వారం పదిరోజులో నెలా రెణ్నెళ్లలో పట్టచ్చు. తరవాత ఆ డబ్బు తిరిగిచ్చి నాయనా దీన్ని ఇంకోడికి అప్పిచ్చి సద్వినియోగం చెయ్యాలని దీవించవచ్చు. అందువల్ల గుర్నాథం ఈ అపూర్వావకాశాన్ని చేజారవిడుచుకోక తప్పకుండా వాళ్ళ నాన్న నడిగివెయ్యీ సర్దేస్తే రక్షించిన వాడవుతాడు. అప్పారావు గుర్నాథం

(54-వ పేజీ చూడండి)

## చదరంగం

# కోటతో ఆటకట్టు

జాతీయ పద్ధతిలో రాజుకి ఒక్కసారి గుర్రపు నడక అనుమతించారు. అలాగే అంతర్జాతీయ పద్ధతిలో 'కోట' కట్టుకొనే సౌకర్యముంది.

దీనిని తెలియనివాళ్ళకోసం వివరిస్తాను. రాజునిగాని ఏనుగునిగాని మొదటగడినుండి కదపనప్పుడు, వాటిమధ్య గళ్లు ఖాళీగా ఉన్నప్పుడు, ఆగళ్లు పగలో లేనప్పుడు, రాజుకి 'షా' చెప్పనప్పుడు, ఒకేఎత్తులో రాజునీ ఏనుగునీ కదిపి కోటకట్టవచ్చు. రాజువైపు ఏనుగుతో కోటకట్టినప్పుడు రాజుని కుడిచేతిపక్క రెండుగళ్లు (అంటే గుర్రపు గడిలోనికి, ఏనుగుని దాని ఎడమకు రెండు గళ్లు (అంటే శకటు గడిలోనికి) కదపాలి. మంత్రివైపు కోటకట్టినప్పుడు రాజుని యథావిధిగా ఎడమచేతివైపు రెండుగళ్లు (అంటే శకటు గడిలోనికి) ఏనుగును మాత్రం దాని కుడి పక్క మూడుగళ్లు (అంటే మంత్రి గడిలోనికి) కదపాలి. కోటకడుతున్నప్పుడు విధిగా రాజునే ముందు కదపాలి.

ఈ సౌకర్యం చాలా లాభసాటి. ఒకొక్కప్పుడు కోటకడుతూ ఆటకట్టవచ్చు. దీనికి ఉదాహరణగా ప్రఖ్యాత బ్రిటిష్ చదరంగ రచయిత హెచ్. గొలెమ్ బెక్, విఖ్యాతి చెందిన ఈ క్రింది ఆటని పేర్కొన్నాడు.

డచ్ రక్షణ—లండన్ 1912


| తెలుపు | నలుపు |
|---|---|
| డాక్టర్ ఎడ్వర్డ్ లస్కర్ | సర్ జార్జి ఏ. థామస్ |
| 1. బ — మ 4 | బ — రా 3 |
| 2. గు — రాగు 3 | బ — రాశ 4 |
| 3. గు — శ 3 | గు — రాశ 3 |
| 4. శ — గు 5 | శ — రా 2 |
| 5. శ × గు | శ × శ |
| 6. బ — రా 4 | బ × బ |
| 7. గు × బ | బ — మగు 3 |
| 8. గు — రా 5 | కోట (రాజువైపు) |
| 9. శ — మ 3 | శ — గు 2 |
| 10. మ — ఏ 5 | మ — రా 2 |

ఈ పదెత్తులు పూర్తికాగానే, లస్కర్ (తెలుపు) ఎనిమిది ఎత్తులలో ఆటకట్టు అని ప్రకటించాడు.

నవి నగు 8 నవి నరా 1/నబ నశ నబ నబ నను 1 నబ నబ/1 నబ 2 నబ నశ 2/4 తెగు 2 తెను/3 తెబ తెగు 3/3 తెశ 4/తెగు తెబ తెబ 2 తెబ తెబ తెబ/తెఏ 3 తెరా 2 తెఏ/

కోటతో ఆటకట్టుకి ఉదాహరణ.

నలుపు-సర్-జార్జి థామస్



తెలుపు-డాక్టర్ ఎడ్వర్డ్ లస్కర్.

ఆటకట్టుకు దారితీసే ఎనిమిది ఎత్తులూ ఇవి :


| | |
|---|---|
| 11. మ × బ షా!! | రా × మ |
| 12 గు × శ జమిలిషా | రా — ఏ 3 |
| 13. గు (రా 5) - గు 4 షా | రా — గు 4 |
| 14. బ — ఏ 4 షా | రా — శ 5 |
| 15. బ — గు 3 షా | రా — శ 6 |
| 16. శ — రా 2 షా | రా — గు 7 |
| 17. ఏ — ఏ 2 షా | రా — గు 8 |
| 18. కోట— | ఆటకట్టు. |

కోటతో ఆటకట్టుక్రింద ఉదాహరణగా చూపడానికి గొలెమ్ బెక్ దీనిని పేర్కొని ఆఖరిఎత్తు 'కోట' అన్నాడు గాని, జంట రచయితలు 'జార్జ్ రెనాడ్,' విక్టర్ ఖాన్‌లు తమ ఆర్ట్ ఆఫ్ చెక్ మేట్'లో '18: రా—మ 2 ఆటకట్టు' అని ఈ ఆటనే ఉదహరించారు.

ఏమైనా సరైన సమయంలో కోట కట్టడం లాభసాటి.

స్కాట్లండుదేశపు మాజీ ఛాంపియన్ పి. వెన్‌మన్ చాలా సమస్యలు రచించి పుస్తకరూపంలో ప్రకటించారు. రెండెత్తుల సమస్య ఒకటి అయినిది ఈ క్రింద ఇస్తున్నాను.

నలుపు (8 కాయలు)



తెలుపు (8 కాయలు)

దీని జవాబు కోసం 61 పేజీ చూడండి.

## ఋణానందలహరి

( 7 వ పేజీ తరువాయి)

మేలు జన్మ జన్మలకీ జ్ఞాపకం చేసుకుంటాను. ఋణం ఈజన్మకి తీర్చలేను. చర్మం చెప్పులుకుట్టించడానికి అభ్యంతరం లేదు కాని బాగుండదు. జోళ్ళు పల్చగా వస్తాయి. అంతకన్న గవర్నమెంటు వాళ్ళు చేయిస్తున్న జోళ్ళు చాలా మంచివి. మన్నును. చౌకనును.

పోతే అప్పు సంగతి గుర్నాథం కనకరేపు తెల్లారి వెళ్ళున్నరకి రొఖం జత పరచకపోతే అప్పారావు శివాలయం గుమ్మం దగ్గిర్నించి సరాసరి పొరుగు లోకం, వైకుంఠమో పోయి అక్కడ అప్పువెతుక్కో వలసి వస్తుంది. లేదా కొనెల అసింటా కూర్చున్న స్వామి ఋణానందతో కలసి ఋషీకేశం లేచిపోవలసివస్తుంది. సన్యాసం కూడా ఆత్మహత్యే నన్నారు పెద్దలు మరి. కొబట్టి గుర్నాథం ఈ ముక్క మనసులో ఉంచుకు మరీ వాళ్ళ నాన్నని ఒప్పించడం మంచిది, అని ఋణధీరుడు డా॥ అప్పారావు క్రితం రోజు రాత్రి శివాలయం దగ్గర గుర్నాథానికి ఋణహృదయం విశదం చేశాడు.

అముక్కే మనసులో ఉంచుకుని, ఓ మూల తనకీ అనుమానం పీకుతున్నా తండ్రి ఎదట పడి నసుగుతూ నిలబడ్డాడు గుర్నాథం మర్నాడు ఉదయం అని సుబ్బన్నా కథ ఆపి కడుపారా గాలి భోంచేసి బుస్సున తేన్చాడు.

* * *

ఇంతకీ ఎవరీ అప్పారావు. ఆపిల్లాడు వీడికి అప్పిచ్చేశాడా ? అన్నాడు చీమల సింహాద్రి కుతూహలంతో.

సరిగ్గా ఈ ప్రశ్నే మునసబుగారూ అడిగారు.

అబ్బాయ్ ఎవరోయ్ ఈ అప్పారావు. నీకెలాటి స్నేహం ఇతనితో. ఇంత డబ్బు నమ్మి ఇవ్వమ్మనా? నాయెదుట పడి అడగడేం అన్నారు.

అప్పారావు నాకు మెడ్రాసులో స్నేహం అయాడు నాన్నా అన్నాడు గుర్నాథం.

(బాకీ వైవారం)

# ఋణానందలహరి

(గతవారం తరువాయి)

ఎంత స్నేహం అయితే మటుకు ఇలా స్వగ్రామాలదాకా తరిమి తరిమి అప్పుల డుగుతారటోయ్. ఇదెక్కడి స్నేహం. అన్నారు మునసబుగారు వారం రోజులు ఆలోచించి.

గుర్నాథం మందహాసం చేశాడు.

హుఁ. నాన్నా నీకేం తెలుసు? అప్పారావు సంగతి అంది ఆనవ్వు. అప్పారావు ఒక మనిషితో పది నిముషాలసేపు మాటాడి కూడా దమ్మిడీ అప్పు అడక్కుండా వెళ్ళిపోయి ఎదటివాణ్ణి చిత్కొట్టేసిన సందర్భాలున్నట్టు చరిత్రలో దాఖలాలున్నాయి. పది నిముషాలూ మాటాడి కేవలం ఒక్క దమ్మిడీయే అప్పుచ్చుకు అవతలివాణ్ణి చిత్తు చేసిన రోజులూ ఉన్నాయి. అతను ఎప్పుడు ఎవర్ని ఎంత అడుగుతాడో ఎవరి దగ్గిర ఎంతా ఎలా పుచ్చుకు చక్కా పోతాడో అతనికే తెలియాలి. అతనికీ తెలియదేమో కూడా. ఆ ఋణలీల మనకి అర్థం కాదు. మనదేముంది. మనమంతా నిమిత్తమాత్రులం కేవలం అప్పిచ్చే క్వాలిఫికేషన్ ఉంటే చాలు. ఒకొక్కసారి అదీ లేకపోయినా సరే, ఆ సహాయం కూడా అతడే చేసిపెడతాడు. నాన్నా! నీకు తెలుసో తెలీదో గాని ఇండియా గవర్నమెంటు వాళ్ళు, ఇంకా చిన్న చిన్న సర్కార్ల వాళ్ళు, రిజర్వు బ్యాంకువాళ్ళు, దేశం మీదా విదేశాల మీదా అప్పులు నోళ్లకో వాలంటే బాంకీలవాళ్లు డిబెంచర్లు ఫ్లోట్ చెయ్యాలంటే ఓం ప్రథమంగా ఇతన్ని ముందు సలహా అడిగి గాని మరోకపని చెయ్యరట. ఫోర్డు రాక్ ఫెల్లరు, కెబిచేలరు, సి. డి. దేశముఖ్ వీళ్ళంతా కూడా ఇతనికి ఉత్తరాలు రాస్తారుట. రొండోకంటికి తెలియకుండా ఇతని రూముకి వచ్చి సలహా చెప్పమని అడిగి విని పోతారుట. అప్పారావు కొత్త రూపాయ నోటులా ఫెళ ఫెళ లాడుతూ ఉంటాడు. కాలదోషం పట్టిన దస్తావేజు లాంటి మాసిన గుడ్డలూ, బడిపంతులు గారి చేబదుళ్ళలా చిందర వందరగా ఉండే జుట్టూ, అప్పు తెచ్చిన విచ్చు రూపాయలా మెరిసే పత్తికాయల్లాంటి కళ్లూ అప్పులివ్వగల వాళ్ళందరినీ చేపల్లా ఆకర్షించగల ఎరలాంటి చురుకైన చూపులూ అతనూ, బాకీలవాళ్ళకి కోపిష్టివాడి జవాబులా పొట్టిగా టూకీగా వుంటాడు. మొత్తంమీద అతని మొహం ముప్పావలా అరణాలా ఉంటుందని అతనికి ఎప్పుడూ అంతే అప్పు ఇచ్చే మిత్రుడు అభివర్ణిం

అప్పారావుకి అప్పులు చేయడం ఉగ్గుపాలతో పెట్టిన విద్య. అతని పుట్టకల్లో నే, వాళ్ళనాన్న ఉగ్గు పొరుగింట అప్పు తెచ్చి పటించాడు. ఏడేళ్ళొచ్చేసరికి వాళ్ళనాన్న బళ్ళో వేస్తూ పలకలూ ఎక్కాల పుస్తకాలూ కొంచి పెట్టబోయేసరికూ, ఎవరో వచ్చి ఎందుకయ్యా ఇంత ఖర్చు అన్నాడట.

తను గబ గబా బడి చదివేసి పెద్ద పోలీసు వాణ్ణయి పోయాకా నేనూ బోల్డు రూపాయలు సంపాయించి అప్పు తీర్చేస్తానుగా అన్నాడు అప్పారావు.

పువ్వు పుట్టగానే పరిమళించింది అని సరదా పడ్డారు అప్పారావు జనకుడు అప్పుల స్వామి మిత్రులంతా.

అయితే అందాకా ఈ బాకీ తీరదా ఏవిటి అన్నాడు ఆనాటికి అప్పుల్స్వామికి అప్పు సర్దినాయన దిక్కు మొహం పెట్టి

* * *

అయితే ఇంతకీ వాడు నాయెదుట పడడేం — చెప్పు. అలా ముసి ముసి నవ్వులు నవ్వుకుంటే ఎలా అన్నారు మునసబు గారు.

## ముళ్ళపూడి వెంకటరమణ

ఇంత సేపూ ఆయన స్టేజి మీద జనాంతికం డైలాగు చెబుతున్న వాడి పక్క నటుడిలా ఏం చెయ్యడానికీ పాలుపోక చుట్ట కాలుస్తూ కూచున్నాడు.

గుర్నాథం చిరునవ్వు నవ్వాడు. 'నాన్నా అప్పారావే గనక నీ ఎదటపడి అడగడం జరిగితే మనిద్దరం ఇలా ముణ్ణాళ్ళు ఇద్దామా వద్దా అని ఆలోచించడానికి తెరిపి ఉండేది కాదు. అతను సుడిగాలిలా వచ్చిపడి అడుగుతాడు. అతను వెళ్ళిపోయాకగాని, నువ్వతనికి ఇందాకళ అప్పిచ్చావనీ, ఇంత మొత్తం ఇచ్చావనీ నీకు తెలీనే తెలీదు. అంచేత అతను రానందుకు ఆనందించు నాన్నా అంది గుర్నాథం చిర్నవ్వు.

ఎక్కడో అసాధ్యుడల్లే ఉన్నాడే. ఇలాంటివాళ్లు నీకెలా తగవడ్డారోయ్ అంది మునసబుగారి (పాగ) క్రింది నిట్టూర్పు.

ఇవన్నీ తండ్రికి కొడుకు చెప్పేవి కావు. చెబితే ఏదారు మాటలకోమాటు భానుమతి మాట రాకతప్పదు. అసలు. గుర్నాథం ఫోర్త్ బియ్యే చదువుతున్నపుడు నాటిమాటికి ఈమాటే వచ్చేది.

అప్పట్లో అప్పారావు ఆడుకోకపోతే

చకేవాడే. కాలేజీలు తెరిచిన కొత్తల్లో ఇంకా అప్పుడే సెకండియర్ స్టూడెంట్లంతా ఫస్టియర్లో ప్రేమలేఖలన్నిటికీ తరువాయిలు రాస్తూ సశేషాలు సాగదీస్తూ ద్విగుణీకృత ఉత్సాహాలతో జరిగిన కథలను కొనసాగిస్తున్నారు. సీతలూ సరోజలూ కనబడగానే లాస్టియర్ మీకు కాలేజినించి బస్టాండుదాకా సాయంవచ్చిన వాడిని అంటూ పరిచయాలను తిరిగి గుర్తుతెస్తున్నారు. ఒక సాయంకాలం వేళ అందరూ అధ్యాపకులు ఉండగా ఎక్కణ్ణించో అప్పారావు బయల్దేరి వీరాభిమన్యుడులా ముందుకుపోతున్నాడు. ఒకొక్కణ్ణే పలకరించి ఒక హాలో (రెండు రూపాయిలు) హాలో హాలో (నాలుగు) హాలో ఖులాసా (ఆరు) అంటూ లెక్క ప్రకారమే లెఖ్ఖనందుకుంటూ ఒక వరస పూర్తిచేసి చివరకొచ్చే వరకూ—అప్పారావుకి అప్పిచ్చిన మహాగుష్టుడొకడు క్రూరంగా కర్కశంగా కఠినంగా ఆపశంగా అతన్ని నిల్చున పళంగా వంటి మన్న డబ్బంతా వొలిచేసుకుని పొమ్మన్నాడు,

అప్పారావు నిరుత్సాహపడ్డాడా? లోకంమీద అందరిలా అతన్ని తిట్టుకున్నాడా, శపించాడా, ఆఖరికి అతనిమీద నిల్చున్న పళంగా - "క్రూర అప్పులవాడు" అనే ఒక లావుపాటి సాంఘిక నాటకం గాని, దమ్ము సంభావన ఓ తెలుగు సినిమా (పెరుమాళ్ళు మార్కు) డైలాగు గాని రాశాడా? లేదు. వాటన్నిటికీ టైము లేదు. అర్జంటుగా అట్నించటే లవర్స్ డెన్ లాడ్జిలోకి పోయిపడ్డాడు. అక్కడ జనాభా అంతా కాలేజికి సెలవుపెట్టి మరీ ఫీలవుతూ నేపథ్యపాటలు పాడుకుంటున్నారు.

హాలో ఖులాసా! అన్నాడు అప్పారావు ఉత్సాహంగా కళ్ళు చికిలించి.

ఎవరూ ఖులాసాగా లేరుగా ఇది పని గాదనుకుని, అక్కడున్న అక్కడలేని వాడి సిల్కు చొక్కా (చొక్కా ఉండి, అందులో శాల్తీ లేదని గ్రహించ ప్రార్థన)లో ఎక్కిపోయి వీధినపడి ఒకగొప్ప వాడి దగ్గర అప్పడగబోయాడు హడావుడిగా. దారిలో ఇంకో బాకీలవాడు కనబడేసరికి తప్పించుకునేందుకు మార్గాంతరం తోచక 'మార్గాంతరాన్ని' బట్టి పరుగెత్తాడు కొంతదూరం పోయేసరికి జేబులు తడుముకుని అరే నా దగ్గర డబ్బుందే అప్పెందుకూ అనుకుని ఆశ్చర్యపడి లేచి ధారాళంగా దానధర్మాలూ యజ్ఞయాగాలూ

లవక్ స్డెన్‌లో గుర్నాథం స్నానంచేసివచ్చి లాగుబనీను తొడుక్కుని నా చొక్కా ఏది కోయ్ వాట్ హైవర్ వ్యేర్ అని గావుకేక పెట్టాడు. రూమ్ మేట్స్ అంతా ప్రేమ పీఠలోంచి ఒక్కసారి జారిపడ్డారు గదిలోకి ఎవరో పల్లెటి పొట్టివాడు హడావుడిగా వచ్చి తొడుక్కుపోయినట్టు లీలగా గుర్తు అని, ప్రేయసిని ఏమంత గాఢంగా ప్రేమించలేని వాడొకడన్నాడు. అంతలోకే ఇంకో మిత్రుడు అద్దె సైకిలుమీద హడావుడిగా వచ్చి గుర్నాథమూ గుర్నాథమూ ఎవడో నీ చొక్కా మోకాళ్ళ దాకా తొడిగేసుకు మరీ, అంగులోని డబ్బంతా తగలబెట్టేస్తున్నా...డు...రో...య్ అని, ఓ నిముషం మూర్ఛపోయి తిరిగి వచ్చాక భానుమతి మిడ్‌లాండ్ కెళ్తోంది అని కష్టంమీద చెప్పి, పోయాడు. గుర్నాథం గుండె గుభేలుమంది. ఇపుడెలాగా కొంప మునిగింది. భానుమతి మిడ్‌లాండ్‌కి వెళ్ళినపుడు తను వెళ్ళకపోతే ఇంకేముంది! చొక్కా లేదు. ఈ పాటికి అంగలో డబ్బూ ఉండదు. నీరుగారిపోయాడు. ఎవరైనా ఓ చొక్కా రెండ్రూపాయలూ అప్పివ్వండన్నాడు. చొక్కాలున్నాయి కాని, ఎవరిదగ్గిరా డబ్బు లేదు. ఇళ్ళ దగ్గిర్నించి మనియార్డర్లొచ్చి అప్పుడే మూడు రోజులు అయింది: ఇంకా యెక్కడ డబ్బుట.

గుర్నాథం హడావుడిగా కంటికి ఎదురుగా ఉన్న రెండుమూడు చొక్కాలు తొడుక్కుని అప్పారావుకోసం బయల్దేరాడు. డబ్బు లేకపోయినా చొక్కా ముఖ్యం అది లక్కీ షర్టు. అదివేసుకునప్పుడే భానుమతి తొలిసారి నవ్వింది. "ఆసిల్కు చొక్కా అబ్బాయి లేడూ" అని ఎవరితోనో అంటూ ఉండగా తను విన్నాడు.

పార్కు దగ్గిర దొరికాడు అప్పారావు. ఎవరో గుడ్డివాడికి రూపాయి దానమిచ్చి భోరునవీడ్చే పుణ్యంగడించాలన్న ఆధ్యాత్మిక చింతన కొద్దీ, తనదగ్గిరమిగిలినది రెండు రూపాయలనోటు అయినందువల్ల "మీదగ్గిర రూపాయుందా?" అని అడిగాడు.

అప్పుడుగుడ్డివాడన్న అపోహతో అతను తలతాటించాడు. అలాకాదు ఫరవాలేదని ఇతను బలవంతంపెట్టాడు. గొడవయే సరి ఎవరో రౌడీ వచ్చి గుడ్డివాడికి డబ్బు దోచుకుంటున్నావా అని కేక వేసి అప్పారావుచేతిలో రెండూ పట్టుకు ఉడాయించేశాడు.

గుర్నాథం నోరెత్తి ఒకయ్ అనే లోగానే, అప్పారావు అప్పు వసూలు చేసినంత చురుగ్గా ఇదంతా జరిగిపోయింది.

గుర్నాథం అప్పారావుని తిట్టిపోశాడు. ఇపుడు సినిమా కెళ్ళకపోతే ఎలా అన్నాడు. వెళ్ళడంఎలా? అనికూడా అన్నాడు.

అప్పారావు అతన్ని ఓదార్చి, అతని చొక్కా అతనికిచ్చి, అతను తొడుక్కున్న చిన్నదాంట్లో తను సర్దుకుని పద్ చెబతానని కొంచెం అసింటాఉన్న హాస్టలుకు దారితీశాడు. ఆ హాస్టలు గదుల్లో అప్పారావు మిత్రులు—అప్పు లిచ్చేవాళ్ళు, ఇవ్వనివాళ్లూ చెల్లా చెదురుగ్గానో ఉంటారు. ఆ గదుల్లోనే అప్పారావు తన చొక్కాలు కొన్ని స్టాండులికి తగిలించి ఉంచుతాడు. వాళ్ళు పరాగ్గానో చిరాగ్గా ఆ చొక్కాలు తొడుక్కుని వాటిలో వెళ్ళి ఎవరి దగ్గరైనా అప్పు చెయ్యవచ్చు. అలాటప్పుడు అప్పారావు డేగలా వాడిమీద వాలి ఇది నా చొక్కా కోయ్ అని గావు కేక పెట్టివున్న విశంగా అది ఇప్పుడు చక్కా పోయి నిమ్మళంగా జేబులో తడివిచూసుకోవడం పరిపాటి. ఒక్కొక్కసారి ఆయా నేస్తాలు డబ్బుతోఉన్న ఆ చొక్కాలను గదిలోనే స్టాండుకు తగిలించి ఉంచుతారు. అపుడు సరేసరి. డబ్బుమటుకు తీసుకుని చొక్కా అక్కడే పెట్టి చక్కాపోతాడు. ఇవాళ గుర్నాథాన్ని సినిమాకి తీసుకెళ్ళే బాధ్యత మీదవేసుకుని అతను హాస్టలులో ఒకరెండు కొట్టి చూశాడు. తన చొక్కాలు నాలుగూ పత్తా లేవు. బహుశా డ్యూటీలో ఉండి ఉండాలి అని వివరించాడు అప్పారావు.

అఘోరించాయి అని విసుక్కుని టైమైపోతోంది అని చేతకానివాడి శివతాండవం ఒకటి చేశాడు గుర్నాథం.

ఇక లాభం లేదని, పద హాలుదగ్గిర కెళ్దాం ముందు అన్నాడు అప్పారావు.

గేటులో టిక్కెట్టు దొరక్క వచ్చేస్తున్న ఒక సుబ్బారావు కాలరు పట్టుకుని "అవును గాని ఒకే నువ్వూ—" అనే వరకూ అతను జేబులో రూపాయా ఇచ్చేసి రెంతే ఉంది బ్రదర్ అని తప్పుకు పారిపోయాడు. చొక్కా చేతి మడతలో పది రూపాలకాగితాన్ని పరామర్శించుకుంటూ

> ఒక ఉపన్యాసకుడు భూతదయను గూర్చి చెబుతున్నాడు.
>
> "మనం పశుపక్ష్యాదులనే కాదు సూక్ష్మజీవులను కూడ, ఈగలు, చీమలు, వాటిని కూడ బాధించరాదు. ఒక్కచీమను చంపగలంగాని దాన్ని బ్రతికించగలమా."
>
> ఇంతలో ఆయన మెడమీద చుర్రున కుట్టిన దోమను చెళ్లున చేత్తోకొట్టి నలిపి అవతల పారేశాడు.

ఇంకో పదినిమిషాలలో మరో రెండు రూపాయలు తెచ్చాడు అప్పారావు.

ఎక్కడివిరా అన్నాడు గుర్నాథం. సీత ఇచ్చింది. సీతా? సీత నీకు తెలుసా!' అన్నాడు గుర్నాథం హుషారుగా.

నాకు పరిచయంలేదు. నీకు తెలుసుటగా. నీక్కావాలని చెబితే రెండూ ఇచ్చి, చాలా అనికూడా అంది పాపం అన్నాడు అప్పారావు వినయంగా.

గుర్నాథం హైజంప్‌లో పోల్ వాల్ట్ రికార్డు బద్దలుకొట్టేసేవాడేగాని అంతలో గేటులో భానుమతిని చూసి, తనస్థితి తలచుకుని దిగాలుపడి కుంగిపోయి స్తంభంచాటు బెంచిమీద కూలబడిపోయాడు.

అదేవిట్రా అశోకవనంలో సీతమ్మ వారి పోజూ నువ్వూనూ. లే. టికెట్టు కొందాం అన్నాడు అప్పారావు.

అంతలోనే రూపాయిపావలా గేటు దగ్గర కలకలం బయల్దేరి అక్కడి క్యూ దివాలా ఎత్తినవాడి పశువులా చితికి చెల్లా చెదరై పోయింది.

డబ్బున్నవాళ్లూ, భానుమతి కోసం కాక సినిమాకోసం వచ్చేవాళ్ళు పై టిక్కెట్టుకు ఎగబడుతున్నారు. భానుమతి అలవాటు ప్రకారం చెలికత్తెతో కలిసి రూపాయ పద్మాలుగణాల వేపే రాజహంసలా, తారు రోడ్డుమీద చెవర్లె కారులా, పట్టుదారంమీద ముత్యంలా, వీణమీద స్వరాలలా, బ్రహ్మదేవుడిదగ్గిర్నించి వరాలలా, సంగీతంలా వెళ్లిపోయి 'టూ ప్లీజ్' అంది.

గుర్నాథం, దిగులు పాటుకి ఆర్కెస్ట్రాలా గుక్కపట్టాడు. పెద్ద టిక్కెట్లు రెండూ కొనడానికి డబ్బు చాలదు. తను ఒక్కడూ వెళ్ళటానికి ధైర్యంచాలదు.

అయినా కాకపోయినా ఆడపిల్లలు అంగులోనూ చదువుకుంటున్నవాళ్ళు నవ్ ఫోర్ను కెళ్లడం ఏవిటికలియుగం ఎక్కువైకే మగాళ్ల గాండర్లు పడిపోయాకంటే పడవు మరి అన్నాడు అప్పారావు కోపంగా,

థప్ నోర్మూయ్. వెధవ లెక్చర్లూ నువ్వూను. ఎవడిక్కావాలి నీ బోల్డ్ వీజో లెక్చర్లు అన్నాడు గుర్నాథం శాంతానికి చేతనైనంతవరకు అభినయం పడుతూ.

మనం ఇలా నా స్కాలర్‌షిప్ మీద చర్చించుతే ఇది పూర్తిఅయే లోగానే ఆ టిక్కెట్లుకూడా అయిపోతాయి. భానుమతి సినిమాకి మనం ఇంటికేను. కర్తవ్యం ఆలోచించుము అగ్రజా అన్నాడు అప్పారావు. ఆరుంబావైంది. ఆలోచనకి టైమూచాలదు. దానికిముందు బుర్రెక్కడుందో జ్ఞాపకం చేసుకు తెచ్చుకోవాలి. ఎలాగూ.

(ఇంకా వుంది.)

# ఋణానందలహరి

గుర్నాథం దగ్గిరలో ఉన్న గోడమీద ఒక మసిబొగ్గు గీత ఎరుకుని దానిని తేరిచూస్తూ పరధ్యానంలో పడిపోయాడు

అలా బుర్రని వేస్టు చెయ్యకపోతే కొస్త సాకమైనా రెండు ట్రిక్కులు ఆలోచించి పెట్టరాదూ అన్నాడు అప్పారావు

ఆ? అన్నాడు గుర్నాథం తేరుకుని

ట్రిక్కులాలోచించి పెట్టరాదా అంటున్నా అన్నాడు అప్పారావు

హూఁ లైఫే ఓ పెద్ద ట్రిక్కులావుంది

హారినీదుంపతెగా! అడగ్గానే అప్పు దొరకా! ఎంత కోసేపనన్నావురా టైములేదుగాని, తలతాకట్టేసేనా అక్షర లక్షలు ఉప్పద్దును అన్నాడు అప్పారావు

ఉందా ఏమిటి నీకు?

అప్పారావు నవ్వాడు అందుకేగదా నీ బుర్ర అప్పడిగాను సరేగాని నువ్విలా నీరసపడి నీరుగారిపోతే ఎలా ఆరుంచావై పోయింది

భానుమతి లోపలికెళ్లి కూర్చుంది ఇంక సినిమా మొదలుపెట్టేస్తారు నువ్వింకా అప్పు గురించి ఆలోచించవు ఎలా?

గుర్నాథం పూర్తిగా మేలుకున్నాడు పరాకులోంచి చిరాకులోకి ఆ క్షణంలో కోపంలో అతనికి అప్పారావు పేరు గుర్తురానంగువల్ల ఇడియట్, ఫూల్ వంట పేర్లతో వాక్యాలారంభించి, ఈ గుప్తికి కారకుడు, స్నానం చేస్తున్న తన చొక్కాని తొడిగేసుకున్న వాడూ (చొక్కా స్నానం చేస్తుందా అని విట్టు వెయ్యడానికి అప్పారావు జంకాడు) అందులో డబ్బుని అప్పారావు నాన్నగారి సొమ్ములా ఖర్చుపెట్టేసినవాడూ అంటూ అప్పారావుని పేర్కొని ఇప్పుడు ఎక్కడో అక్కడ అప్పు తెచ్చి టక్కెట్లకోసేహాక్కు అతని కేదత్తం చేస్తున్నట్లు ప్రకటించాడు ఉదారంగా

చాలా కృతజ్ఞుడని బ్రదర్ కాని ఒక్క చిక్కు నేను అప్పుఅడగడం ఆరంభిస్తే ఆగడం తెలీదు అభిమన్యుడిలా అలా చొక్కేస్తూపోవడమే అలా వసూళ్ళు చేసుకుంటూ ఏ చిలకలపూడిలోనో ఆగుతాను అప్పటికి సినిమా మొదలైపోతుంది అదీకాక నాకు అప్పాలని తహతహలాడిపోతున్నవాళ్లతో ఈ సినిమాభూమి కిటకిటలాడిపోతున్నట్లు తోచదు కావ నీవే అందుకు ప్రయత్నించు వదుక నా అండదండలు ఉంటనే ఉంటాయి అన్నాడు అప్పారావు పరిఅడుగుల అగతల ఓ ట్రూర అప్పులవణ్ణి మూసి, హఠాత్తుగా ఎన్నుకుడై తలవంచుకొని

టిక్కెట్టుకొని నేన సీట్లలో కూమాళ్ళ పడేసినవాళ్ళంత ఇవతలకొచ్చి సిగరెట్టు ముట్టించి, 'బుక్ చేసిన సీటు మాజీవితం' అన్నట్టు నిల్చున్నారు కిరిగా

ఇంతజనాభావుంది లోకంలో నిల్చిసితంతే ఒక్కొక్కడిదగ్గిరా బస్సు టిక్కెట్టుకు పోనూ ఒకట రెండన్నా ఉండకపోవు షూట్ వెళ్లు స్నేహితునడక్కు పరిచయస్థులు వాళ్ళకన్న మెరుగు జాగ్రత్త నీపర్సు పోయిందట ఇవాళ్ళచ్చిరు మాసితీరాలిట ముసలివాళ్ళతో అయితే ఇది నీ షేక్స్పియరు అను పడుచువాళ్ళతో అయితే, కోల్మన్ నీ ఆప్తమిత్రుడని, నువ్వు చూడలేదని తెలిస్తే ఏలోకాన్నున్నా భోర్న ఏడిచేస్తాడనీ విట్టిగా చెప్పు కొంచెం మొండిఘటం తటస్థపడితే, మాటఅని దగ్గరకుపిలిచి సరస్వతి తోడు అనమని, నీ లవ్ స్టోరీ టూకీగా చెప్పేసి, నూటిగా అడిగెయ్

## ముళ్ళపూడి వెంకటరమణ

నీ మహారహస్యం వాడొక్కడికే చెప్పావన్న కృతజ్ఞతకొద్దీ తక్షణం ఇచ్చేస్తాడు దీనికి ఢోకాలేదు నేను వాడిన మీదటే చెబుతున్నాను నాకూ నీకూ తెలిసినవాడైతే ట్రూహోరీ—ఏదీ—అప్పారావుగాడు నీ చొక్కా, దాని తాలూకు జేబూ, అందులో డబ్బూ సమిషిగా తగలేసి, ఇప్పుడు తప్పు గ్రహించి, ప్రేమకథలో విలన్ అయినందుకు బాధతో కటుకూ కటుకూ నాలిక్కొరికేసుకుంటున్నాడనీ అది మానిపించి నాలుకను కాపాడుటకైనా రెండురూపాయలు అప్పు అవసరమనీ చెప్పు నమ్మకపోతే నీకళ్ళలోకి చూడమను వాట్ ఎబౌట్ దేర్ విస్ యులోన్ గివ్ యూ టూ రుపీస్ అంటూ గద్గద స్వరంతో పీడొక్కలు గొప్ప కంట తడిపెట్టుకున్నాడు అప్పారావు వాన చినుక్కోసం ముత్యపు చిప్పలా, తైల కోసం ఖలిం సెట్ మీద మజ్నూలా మనియార్డరుకోసం హాస్టలు గదిలో నీలా భానుమతికోసం బస్సుదగ్గిర మళ్ళీ నువ్వేలా, దిలీప్‌కుమార్

> "మిస్టర్ – నీ కుడిదవడ వాచి ఉందేం?"
>
> "మరేం లేదు మా పక్కింటమ్మాయికి ఎడంచెయ్యి బాగా వాటం"

మార్ కోసం ప్రొడ్యూసరులా, ఎదురు చూస్తూ ఉంటా కదులు

అని బాధగా తలవంచుకున్నాడు

కింపని గుర్నాథం కొళ్ళు లోపలిజేబులో డబ్బులా సిగంగా పడి ఉన్నాయి

హారీని ఇంకా కదల్లేదా ఈపాటికి అప్పు తెచ్చేసి ఉంటావు కథ కదులుతుందీ అనుకుంటూ ఉంటే?

నేను వెళ్ళను నాకు భయం నాకివ్వరు అన్నాడు గుర్నాథం ముక్తసరిగా

హారి పిచ్చివాడా అన్నట్టు నవ్వి హారిపిచ్చివాడా అన్నాడు అప్పారావు ఎందుకలా భయపడతావు వీరంతా మనుషులే మనుషులంతా మంచివాళ్ళే చాలామంది చేబదుళ్ళిస్తారు అదిగో ఆ కుండాయన చూడు అడగడం తడవు ఇచ్చేస్తాడు మళ్ళీ మనం తిరిగి మనం ఇచ్చేదాకా అడగడు ఆ చారల చొక్కావాణ్ణి చూడు కనిపిస్తే అప్పు కావాలా అని తనే అడిగేస్తాడు (ఈమధ్య మానేశాడులే) మనం అడిగినపుడు చేత డబ్బు లేపోతే బెగ్ బారో ఆర్ స్టీలు చేసైనా యిస్తాడు దొంగనోట్లు అచ్చుకొట్టైనా ఇచ్చేస్తాడు అంత మంచివాడు అంగులోను ఎప్పుడూ అడగని నీవంటివాడు అడిగితే ఇవ్వననగలవాడెవడు? అడగడం తగువు తక్కువని భయపడకు అప్పులు మహా మహా వాళ్లు చేశారు జీవితమే ఓ పెద్ద అప్పు ధర్మరాజు గారికో గోజాన రొక్కం కావసి వచ్చి వేళకి జతపడక, భీమసేనుడిని కుబేరుడి దగ్గరకు పంపాడుట అప్పు తెమ్మని తీరా అతను అందాకా వెళ్ళి అడిగేసరికి కుబేరు డేమో, మీ అన్న వడ్డీ ఇస్తాడా మరీ అన్నాడట రణరంగంలో నే తప్ప ఋణరంగంలో ఏమంత ప్రతిభాశాలి గాని భీముడు తంపున జవాబివ్వలేక మళ్ళీ భూలోకం వచ్చేసి అన్నా వినమని కథ చెప్పాడు వడ్డీ పుచ్చుకోపోతే మనం అప్పుపుచ్చుకోము అని చెప్పు అని కబురంపాడు ధర్మరాజు—అందుకైనా ఒంగివని కుబేరుడు అప్పు యిచ్చాడు వడ్డీగద్దనీ అన్నాడు ఈ ట్రిక్కు బలేగా పనిచేసిందిలే అలాగే ఇంకా చరిత్రలో ఎన్నో ఎన్నెన్నో తిరిగినాగొప్పవాళ్ళలో అప్పు చెయ్యనివాడెవడూ? రాక్ ఫెలరుకి ఎంతడబ్బున్నా, జేబులో వేసుకుతిరగడుకదా ఓ అణా బఠాణీలు కొనబోయినపుడు చిక్కొలిస్తే వాడు పుచ్చుకోడుగదా అప్పు చెయ్యకేం చేస్తాడు ఎవడిదగ్గిరా? కర్ణుడు, గుర్యోధనుడి దగ్గర అప్పుచేసి దానాలు ఇచ్చేస్తూ ఉండేవాడు హరిశ్చంద్రుడికి ఇరుగుపొరుగు చక్రవర్తులదగ్గిర అప్పు చెయ్యాలన్న ఊహపోక నే, నక్షత్రకుడితో

నానా అవస్థలూ పడ్డాడు. అయిడియా తగిలితే ఆపని చేసేవాడు కాదంటావా, అప్పుడుకూడా అపకీర్తిశేషుడు కాగల ప్రమాదం లేదుగా. అసలు అప్పుపుట్టించే తమాషా, పలుకుబడీ ఇవే ఒకడి గొప్పతనానికి గీటురాళ్ళు. అప్పంటే ఏమనుకున్నావు? అదిగో ఒకాయన పోవడం లేదూ? ఎంతో మంచి డాక్టరు. నే చెప్పలేను. ప్రతినెలా నాకైదు అప్పిస్తాడు. నేను 30న తీర్చేస్తా. మళ్ళీ ఒకటోన అప్పిస్తాడు. ఏం అప్పంటే ఏమనుకున్నావు? మహా పవిత్రమైనది. పంచభూతాలలో ఒకటి. పృథ్వి, అప్పు, తేజస్సు, వాయువు, ఆకాశం అన్నారు. ఇదీ వరస. ఏడాదిపొడుగునా, సముద్రుడిదగ్గర 'అప్పు' తీసుకుంటాడు ఉష్ణకిరణాలవాడు. అందుకే ఏడాది తిరిగేసరికల్లా బాకీ తీర్చేస్తాడు. వరుణుడు ఋణాలు తీర్చమని వరుణుడిని కోరేవే ఋక్కులు. వీటితోటే వేదాలనే నాలుగు బుక్కులు రాశారు. నేనెప్పుడూ చూడ్లేదనుకో. కాని మంచి పుస్తకాలే అయుండాలి. విలువైన ముక్క చెబుతునపుడు మెచ్చుకోక తప్పదుగదా. అదీ సంగతి. లోకమంతే ఇలా ఇచ్చిపుచ్చుకోడాలమీదనే సాగిపోతోంది. అడిగితేనే ఇవ్వడం, ఇస్తేనే పుచ్చుకోడం, పుచ్చుకుంటేనే మళ్ళీ ఇవ్వడం. ఈ మూడూ లేకపోతే జీవితం 'బోరు' కొట్టెయ్యదూ? కాబట్టి మాటవిని ముందడుగెయ్యి. టైమైపోతోంది. సినిమాకి సెకండ్ బెల్ కొడుతున్నారు. పద అని బ్రహ్మోపదేశంచేశాడు అప్పారావు.

గుర్నాథం కదల్లేదు. ఏమనుకుంటారో నన్నాడు జంకుగా.


హారినీ అదా నీభయం. నీదగ్గిర అప్పుడైన వాడూ అప్పుచేసి ఎగ్గొట్టు! అన్నట్టు నవ్వి ఆ మాటే అన్నాడు అప్పారావు.

నీకాభయం అక్కర్లేదు. అంగుళంనా సినిమా కెళ్ళడానికి అప్పడుగడంలో తప్పు ఏమీలేదు. పైపెచ్చు గొప్ప ఘనత కూడా. ఏదో ఆకలి తీరడానికీ, పరువు నిలబెట్టుకోడానికీ చేయి జాస్తే తప్పు, సినిమా టిక్కెట్ల కోసం టోయ్ రాజాలాంటి కారణం అది. సినిమాను సిగరెట్లను 'మందను' మాకన గుర్రప్పందాలను ఆటను పేకాటను ఇలాంటి వాటికి నూటికి నూరు ఛాన్సులూ ఉంటాయి అప్పు దొరకడానికి. ఇవ్వలేకపోయినవాడు పశ్చాత్తాపంతో అగ్నిప్రవేశంచేసి ఆత్మహత్య చేసుకుంటాడు. ఇవ్వగలిగినవాడు ఆనందంలో ఇస్తాడు.

అంతెందుకు, నా అంతవాడికి ఓసారి అర్జెంటుగా ఓ పాతిక కావాల్సి వచ్చింది. అప్పుడే 'అశ్వమేధయాగం' కథ విని ఆనందంతో పొంగిపోయాను. ఎటొచ్చీ మా అమ్మ పొరుగూళ్లోనే అయినా నిక్షేపంలా ఉన్నందువల్ల టెలిగ్రాము లేమీ రాలేదు. అప్పటికప్పుడు ఏం పాలుపోక, పక్క రూములో ఫ్రెండు గది వెతికి అక్కడ ఓ పాత టెలిగ్రామూ, రెండ్రూపాయల చిల్లరా దొరికితే అది పట్టుకు వీధిన పడ్డాను.

ఇలా టెలిగ్రామొచ్చింది, మదరిల్లాక్ బావు లేదుటా. తిరుగు టపాలో పంపిస్తానూ ఓ పాతిక సర్దూ అని అడిగితే ఒకాడూ విషపడే పైగా మంచిదేగా అంటాడు. చివరకిది గాదని ఇంకో ఫ్రెండింటికెళ్ళి అబ్బీ ఇలా బెంగుళూరులో అద్భుతమైన ఎగ్జిబిషను జరుగుతూందిటా. మరి నేను వెళ్ళి చూడాలని ఫ్రెండు టెలిగ్రాం కొట్టడూ. నువ్విస్తేగాని వల్లకాదు ఆవటా అన్నాను. తంగున పాతిక చేతబెట్టి, అవసరపడితే వేమో గ్రో పగ పుచ్చుకోరాదా అని కాళ్ళా వేళ్ళాపడి ఒతిమాలాడు సతీపతివ్రతలాగ. తగ్గుఫో అని తూలనాడి తూలిపడేలా తన్ని ఇవతలికివచ్చి పొట్ట చెక్కలయ్యేలా నవ్వుకున్నా. అంతలో ఇంకో మిత్రుడు కనిపించాడు.

ఇవాళ శ్రావణ, మా హాస్టలు విధిగా ... వాళ్ళ నేస్తురాలింటికి వెళ్ళిపోతున్నటు



"అది ఇంజన్ స్టార్టయిన మోత కాదు డ్రైవరు గుర్రుపెడుతున్నాడు"

నాకు తెలిసింది. దారిలో కాంక్రీటుపూనీ బంగారు మలామా వేసి జెండాలుకట్టి బాజాభజంత్రీలు పెట్టి లాండ్రీవాడికి పాతబాకీ ఆణాలూ తీర్చేసి ఓ జత ఇస్త్రీ గుడ్డలు తెచ్చుకుని విలాసానికోసారి ఫోంచేసి వీధిమొగలో నిలబడి అంటూ చెప్పుకుపోయేసరికి వాడు ఇరవై నాలుగుం పేడా ఇచ్చి విషయు గుడ్ లక్ అని వెళ్ళిపోయాడు.

కాబట్టి ఓగురునాథమూ ఇకనైనా కదులు అని హెచ్చరించాడు అప్పారావు.

అయినా ఈకథ గాక గుర్నాథమూ అంగుళంకూడా కదల్లేదు. బాబోయ్ నాకు భయమేస్తోంది. అడిగితే వాళ్ళేమంటారన్నది ఊహించినకొద్దీను. నాకు సినిమావద్దు బాబు. తీరద్దు మా నాన్నకి తెలిస్తే చక్కిలిగిలిగడం తాడు అని పరుగెత్తబోయాడు గుర్నాథం.

అప్పారావు అతని కాలరు పట్టుకు ఆపేసి, క్రాపింగు చెరిపేసి బలవంతాన అతని కుడికాలుజోడు ఊడదీసి అది తాను తొడిగేసుకుని తనది అతనికి మార్చి బ్రదర్ కాసబియాంకాలా ఇక్కడే ఉండు. భయపడకు. నే తెస్తానుఅంటూ ఉత్సాహంగా నాలుగడుగులు నడిచి దారికడ్డపడ్డ తాతకి అడ్డుపడి హలో సార్ యునో గుర్నాథం మీకు గుర్నాథా తెల్సుగదూ? ఉంగరాల గుర్నాథం తెలియదూ? ఆప్ గుర్నాథ్ కో జానతే హై? తమిగి గుర్నాథం గొత్తా? గుర్నాథనే తాంగళకు అరియామో? వాట్? అన్నాడు కళ్ళు చక్రాల్లా తిప్పి.

ఎందయ్యా నీగోలా అన్నాడాయన.

ఓ తెలుగేనా మీది! సార్ మీదివ్వూరన్నారూ?

నేనేం అనలేదే

---

లాండ్రీలో సిల్కు పాంట్లు కాజేశాడనే నేరంపై విచారించబడి నిర్దోషిగా విడుదల చెయ్యబడ్డాడు ఒక దొంగ.

ప్లీడరు: నీవు నిర్దోషివి. ఇహ స్వేచ్ఛగా వెళ్ళిపోవచ్చు.

దొంగ: సాక్షులు చూస్తారని భయంగా ఉందండీ.

ప్లీడరు: చూస్తే యేం భయం?


దొంగ: అది కాదండీ మీరు వాదించి విడిపించిన కేసు తాలూకు పాంట్లలో ఒకటి ఇప్పుడు తొడుక్కునే ఉన్నాను. బోనులో కనిపించలేదు ఇందాకట్నుంచీ వాళ్ళు చూసే"

* * *

"ఏమండీ — మీ వారికి వినపడదు కదూ. ఒక చెవిఫోన్ కొనుక్కోరాదూ!"

"అదేనమ్మా మా అమ్మాయికి హార్మనీ సంగీతం ఈనెలల్లా చెప్పిస్తాం. అది అయింతర్వాత కొనుక్కుంటా నన్నారాయన"

# క్రీడారంగం: హాకీ



తూర్పుఆఫ్రికా వెళ్ళిన భారతీయ హాకీ జట్టుకు కాప్టెన్ ఉదమ్‌సింగ్

చాలా ఏళ్ళనుంచి హాకీ ఆటలో అగ్రస్థానం మనదే. అయితే 1958 లో టోకియోలో జరిగిన ఏషియన్ ఛాంపియన్‌షిప్‌లో మనదేశం ఆటగాళ్ళు ఈ కీర్తిని నిలబెట్టుకోలేకపోయారు. టోకియోలో జరిగిన మూడవ ఏషియన్ ఛాంపియన్‌షిప్ పోటీలో ఫైనల్సులో పాకిస్తాన్‌తో మనజట్టు ఆటగాళ్ళు డ్రా చేశారు. అయినప్పటికీ గోల్ సరాసరిపైన పాకిస్తాన్ గెలుపొందినట్టుగా నిర్ణయింపబడింది. మనం ఈ పోటీలో సరిగా చూస్తే ఓడిపోలేదని ఎంతో ఎంపదలిస్తే అది అల్పసంతోషమనే చెప్పాలి. ఏ ఆటలోనైనా సమఉజ్జీలయిన ఆటగాళ్ళు పోటీచేస్తుంటే, వారి ఆనాటి అదృష్టంపై జయాపజయాలు ఆధారపడుతాయి. అందుచేత ఓడిపోయినంత మాత్రాన వారి శక్తిసామర్థ్యాలనుగూర్చి అవహేళనగా మాట్లాడడం భావ్యంకాదు.

1956 లో జరిగిన ఒలింపిక్ ఫైనల్సులో భారతదేశం పాకిస్తాన్ను ఒకగోలు తేడాతో ఓడించారు. ఆటలో రెండు పక్షాలవారు సమానమైన నేర్పరితనమునే చూపించారు. అదృష్టవశాత్తు మనవారు గెలిచారు. హాకీ ఫెడరేషన్‌వారు నెగ్గినదే చాలనుకొన్నారు. మనజట్టువారు అదేవిధంగా వచ్చే పోటీలలో కూడా నెగ్గుతారనే ధీమాతో వారు కూర్చున్నారు. ఫెడరేషన్ సభ్యులు దేశంలో ఆటస్థాయి పెంపొందించేందుకు ప్రయత్నము చేయలేదు.

విదేశ పర్యటన మూలంగా ఆటగాళ్ళలో సంఘీభావం, విదేశ వాతావరణంలో ఆడటం అలవడుతాయి. అన్నిటికంటె ముఖ్యమైనది, రోజూ మాచ్ ఆడవలసినందున ఆటగాళ్ళు అలవాటులో ఉంటారు. ఇన్ని లాభాలున్నప్పటికీ మన ఆటగాళ్ళను హాకీ ఫెడరేషన్‌వారు ఏషియన్ ఛాంపియన్‌షిప్‌కి ఏ దేశానికి పంపలేదు. ఇదేసమయంలో పాకిస్తాన్ జట్టు న్యూజిలెండును పర్యటన చేశారు. టోకియో పోటీలకి ప్రఖ్యాత ఆటగాడైన దిగ్విజయసింగ్ వెళ్ళలేకపోయారు. వీటినిబట్టి చూస్తే టోకియోలో జరిగిన ఏషియన్ పోటీలలో మనదేశం జట్టు మన ఘనతను నిలబెట్టుకోలేకపోవడం ఏమంత ఆశ్చర్యకరంగాదు.

అయితే ఈ పోటీలలో మనం నెగ్గకపోవడం ఫెడరేషన్ సభ్యులలో చాలా ఆందోళన కలుగజేసింది. వీరు 1960 లో జరగబోయే ఒలింపిక్ పోటీలలో మన జట్టువారు నెగ్గుటకు వీలయిన ప్రయత్నములన్నీ చేస్తున్నారనే చెప్పాలి. ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న బాలురలో కూడ ఈ ఆటలో ఆసక్తి పెంపొందించుటకు ప్రయత్నం చేశారు. కిందటి ఏడాది హైదరాబాదులో జరిగిన అఖిల భారత హాకీ పోటీలలో మొట్టమొదటిసారిగా ఉన్నత పాఠశాలల జట్టు పాల్గొన్నది.

అఖిల భారత పోటీలలో ప్రజ్ఞను కనబరచిన వారిని తర్ఫీదుకు పిలిచారు. వీరిలో బాగా నైపుణ్యం చూపిన కొందరిని సెలక్టు చేసి తూర్పు ఆఫ్రికా పర్యటనకు పంపారు. ఈజట్టుకు పంజాబు ఆటగాడైన ఉధామ్ సింగు కాప్టన్. ఇతడు ఆటలో మనదేశపు అగ్రగణ్యులలో ఒకడు. తూర్పు ఆఫ్రికాలో మనవారు 8 టెస్టు మాచ్‌లు, 18 ఇతర మాచ్‌లు ఆడారు. ఆడినవన్నీ గెలిచారు. మనజట్టు ఆటగాడైన ఎర్మన్ ఈపర్యటనలో మొత్తం 58 గోలులు చేశారు.

ఈపర్యటనలో బాగా ఆడిన వారిని, ఈ మధ్య మనదేశంలో జరిగిన మాచ్‌లలో బాగా ఆడిన వారిని మొత్తం 32 మందిని తర్ఫీదుకు సెలక్టుచేశారు. ఇంకా 8 మందిని సెలక్టు చేస్తారు. వీరికి తర్ఫీదు ఈనెల మూడవ వారమునుంచి పాటియాలాలో కాని, మద్రాసులో కాని యివ్వబడుతుంది. మనదేశంనుంచి ఒక జట్టు సెప్టెంబరులో యూరప్‌లో పర్యటన చేస్తోంది.

మనదేశం 1960 సంవత్సరములో జరగబోయే ఒలింపిక్ పోటీలలో నెగ్గుటకు హాకీ ఫెడరేషన్‌వారు తగు ప్రయత్నాలు చేస్తున్నారు.

—రావు ★

## ఋణానందలహరి

(13-వ పేజీ తరువాయి)

లేదా పోనీండి అలా నిష్ఠురగా చెప్పాలి ఐతే యీ ఒక్కయ్యోవే ఏమిటి ధ్రాంథుగా సూటిగా నిర్మొహమాటంగా నిజం చెప్పేవాళ్ళన్నా సత్యాన్ని పాలించేవారన్నా అపహాతడపా ఐదూ పది సర్దేవారన్నా నేను ప్రాణం పెడతానంటే నమ్మండి

నమ్మను అన్నాడాయన

అరే! నిజం? మీ మీద నాకు గౌరవం క్షణక్షణానికి పెరిగిపోతోంది చక్రవర్తీ నన్ను నమ్మకపోతే పోనీ గాని సర్నాధాన్ని నమ్మండి గొడ్డు జెంటిల్‌మన్ అప్పు కావాలా అని అడిగినా పుచ్చుకుందికి కష్టపడతాడు మనసలుగా రబ్బాయి ఏ వూళ్ళో గుర్తులేదు లెండి ఇపుడతనికి అర్జెంటుగా టూరుపీస్ కావాలి టి ఎం వో రాగానే ఎడ్రసిస్తే మీకు నేనే తెచ్చిస్తా ఇస్తారుగదూ

ఇవ్వను అన్నాడాయన అప్పారావుని ఎగాదిగా చూసి

ఇవ్వరా! హా! మీకు నిర్మొహమాటమే కాక మంచి హ్యూమరుకూడా ఉందే! చూట్టానికలా ఉన్నా! లెండి బలేవారే టైమైపోతోంది అన్నాడప్పారావు దనువుగా

ఇవ్వను

అదేవిటండీ హాస్యం అయిపోయిందిగా నిజంగా ఇవ్వరేమిటి నన్నెరగరా

ఎరగను

దానికేముంది మనమంతా ఓ కథలో వాళ్ళం ఆమాటి నమ్మకపోతే ఎలా?

నాకు తెలీదు

మీరిస్తారని చెప్పి పంపాడే?

ఎవడువాడు

ఈకథ రాస్తున్నవాడు

వాడి మొహం ఇవ్వనన్నానని చెప్పు

ఎక్కడో పోకిరి రౌడీ కారెక్టర్లా ఉన్నావయ్యా దాచుకో నీదగ్గర ఎంత డబ్బున్నా ఖర్చు పెట్టేందుకు వీల్లేకుండా చేయించేస్తానుండు హుఁ అంటూ అప్పారావు ఇంకో కాత్రీని చూసి హలో అని అటు తిరిగి ఓటూరు పీసు—అన్నాడు

“మూంద్రా బాసార్ ఒన్ ఫోర్” అన్నాడు వాడు

అలస్యం తగదని, రూపాయపావలా టిక్కెట్లు రెండు, తమ దగ్గిరున్న మూడు రూపాయిలకీ బ్లాకులోకొనేసి సర్నాధం అతనూ హాల్లోకి వెళ్ళిపోయారు అక్కడ స్థిమితంగా ప్రయత్నించి ఇంటర్వెల్‌లోపైనా రూపాయ పధ్నాలుగణాలు కొనుక్కోవచ్చునని (ఇంకా వుంది)

# ఋణానందలహరి

సినిమాలో చీకట్లో అప్పారావు, పక్కవాడి చెవిలో జోరీగలా పోరి పోరి డాక్యుమెంటరీ అయే వేళకు వాణ్ణి హస్తగతం చేశాడు. అసలే ఇంగ్లీషు పిక్చరు. అందులో పక్కవాడి ఋణఋణ ధ్వని. ఇక కథ తెలిసేందుకుండదని దిగులుపడి అతను లొంగిపోయాడు.

చీకట్లో నా మొహం మీకు కనబట్టం లేదు గాని, మీరు నన్నెరుగుదురు. నేను మీ యిల్లెరుగుదురును ఇప్పుడు కాదన్నారంటే అనక వెలుగులో నన్ను గుర్తుపట్టాక నాలిక్కరిచేసుకుని భోరున ఏడిచేస్తారు. నాకేం అన్నాడు అప్పారావు.

ఏందయ్యా నీగోల అన్నాడాయన

మహాలక్కీ! మీరూ తెలుగు పీపులేనన్న మాట. ప్రాణం లేచొచ్చింది. తెలుగుమాట మాట వినగానే. మెడ్రాస్‌లో తెలుగూస్ లేరన్న గూస్ ఎవడూ? ఇంతమందితో ఇలా కిక్కిరిసి పోతోంటే! వాడి పేరూ ఎడ్రసూ చెప్పండి చెబుతా ... మీకు తెలీదా? డోంట్ వరీ శ్రమపడకండి. హాయిగా సినిమా చూడండి. చూసి ఆనందించండి. ఈలోగా జస్ట్ టూరుపీస్ పారేసుకోండి. అవి మళ్ళీ రేపు తెల్లారేసరికి మీ గుమ్మానికి వచ్చి తలుపుకొట్టి, పలకరించి ఎత్తుకోమని, జేబులోకెక్కి కూర్చుంటాయి. అగ్భుతం రెండి... యస్సార్ మై నేమ్ ఈజ్ అప్పారావ్...థాంక్యూ...రేప్పొద్దున్న టుమారో మార్నింగ్ ... పదవోయ్ గుర్నాధం కమాన్ అంటూ తను లేచి గుర్నాధాన్ని వెంటబెట్టు బయటపడి రూపాయ పథ్నాలు గణాలకి టిక్కట్టు మార్చేశాడు అప్పారావు.

గుర్నాధం అతుణాన ఈ లోకంలో లేడు. అప్పారావు హడావుడి చూసి కళ్లు తిరిగి పోయి విభ్రాంతుడై ఉన్నాడు. టిక్కట్ల మార్పిడి అయ్యేవరకు మేలుకొని, ఎవర్రా.అది? నీకు అప్పిచ్చినాయన ఎవరూ? అన్నాడు. మెల్లగా.

అప్పారావు ఉలిక్కిపడ్డాడు. అరెరె. పొరపాటై పోయింది. పేరూ అదీ కనుక్కోలేదు. సారీ...అన్నాడు.

గుర్నాధం తెల్లబోయాడు. ముక్కూ మొహం ఎరగనివాడిదగ్గిర అప్పు చేశావా! అన్నాడు.

అ, దాందేముందిలే – ఇదివరకెరక్కపోతే ఇప్పుడు తెలుసుకురదాం. పరిచయాలు స్నేహాలూ అంతర్జాతీయ సంబంధాలూ ఎలా పుట్టి పెరిగి విరుగుతాయనీ! అప్పుల మూలాన్నే కదా! అప్పడక్కపోతే వాడెవడో మనమెవడో. డోంట్ వరీ. నాకూ నీతీ గట్రా ఉందిలే. సప్త సముద్రాలూ గాలించైనా—

ఏమీ అక్కర్లేదు రూపాయి పావలా క్లాసులోకి మళ్ళీ వెళ్ళి ఇందాక మనం కూచున్న చోటు వెతుకుచాలు. అక్కడే వుంటాడు. క్షమాపణ చెప్పుకుని, కాళ్లు పట్టుకుని హాస్టలుకు లాక్కురా. నేనుకూడా నీమూలాన వాడి కాళ్ళమీద పడతాను. ఎంత అపరదిష్టా! సిగ్గులేదురా. ఆ మధ్య ఉంటేదనే వాడివీ! అదంతా ఏం చేశావురా? అన్నాడు గుర్నాధం మండిపడుతూ.

బావుంది ఇంకెక్కడుందోయ్! సిగ్గు విడిచి రెండేసిసార్లు అడిగితే తప్ప వీరప్పులివ్వరు. ఎప్పుడో నిండుకుంది కాబోలు అన్నాడు అప్పారావు.

ఛప్. ముందెళ్ళి ఆ పెద్దమనిషిని వెతికి కాళ్ళమీద పడు...ఇదంతా మా నాన్నకి తెలిస్తే—

అప్పారావు అర్జంటుగా లోపలికెళ్ళి, తొలిసారిచ్చిన చేబదులు డబ్బులా వెంటనే తంగున తిరిగి వతలికొచ్చేశాడు హడావుడిగా.

**ముళ్లపూడి వెంకటరమణ**

మళ్ళీ ఎందుకొచ్చావు వెళ్ళు. అని గదమాయించాడు గుర్నాధం. ఈసారి మెల్లిగా లోనికెళ్లి అప్పిచ్చిన పెద్దమనిషి పక్కన కూర్చుని సార్. క్షమించాలి అన్నాడు వినయంగా.

మళ్ళీ వచ్చా? ఎవర్రానువ్వు. ఇందాక నా చేతిలోంచి రెండు రూపాయలు లాక్కున్నది నువ్వేనా.

అఫ్‌కోర్సు. నేనేనండి. నేను అబద్ధమాడను. అది చేతనైతే—

నాయనా నీకూ నీపెద్దలకీ ఓదండం, ఇక్కణ్ణుంచి పోరాదూ?

నోసార్. తమరు ఒక్కసారి మా హాస్టలుకి దయచేస్తే మా గుర్నాధం ఒక్కసారి మీ కాళ్లమీదపడాలని మహాయిదవుతున్నాడండి.

ఆయన చీకట్లోనే తెల్లబోయాడు. వాడెవడు? వాడికేంబుద్ధి అన్నాడు. తెలీదండి. కాని, ఒకటి గుర్తుంచుకోండి, మా గుర్నాధానికి దేం హాబీకాదు. ఇలా అందర్నీ హాస్టలుకి పిలిచి వాళ్ల కాళ్ల మీద పడడం, ఏదో ఈసారి సరదా పుట్టింది. ఉన్నవాటిలో మీవి బెస్టని ఎన్నికచేసి ఉంటాడు. నా ఒపీనియన్ అడిగితే. భానుమతి పాదాలు సజెస్టు చేసేవాణ్ణి. తామలపాకుల్లా...

పెద్దాయనకి సంగతి బోధపడింది. అప్పారావుకేసి ఆ చీకట్లోనే జాలిగా చూశాడు. ఆయన గుండె తరుక్కుపోయింది.

ఔనౌను. అదే మెరుగు. నేనూ చూశాను. ఆమాట నిజమే. బయటపద. మీ—వాడి పేరేమిటన్నావు – వాడితో చెబుదాం—దామ్మ...దా అంటూ అప్పారావును వెంటబెట్టుకు ఇవతలికొచ్చాడు.

అల్లంత దూరాన్నుంచే వాళ్ళిద్దర్నీ చూసిన గుర్నాధం గుండె గుభేలుమంది.

అమ్మబాబోయ్ అనేందుకుకూడా వ్యవధి చాలక, స్తంభంచాటుకు తప్పుకుని వారిద్దరినీ సంస్కరించి అలా చాటునుంచే గేటువరకు సాగి, అక్కడ ముడుచుకుని, అవతలపడి చీకాల ప్రపంచంలో కలిసిపోయి హాస్టలు కెళ్ళిపోయి బనీనుకూడా మార్చేసి తలపాగా చుట్టుకుని పడుకున్నాడు గుర్నాధం.

అరగంట తరవాత అప్పారావు వచ్చాడు ఉత్సాహంగా.


తానొక్కడే వచ్చాడని, కాళ్ళాయన, (గుర్నాధం, కాళ్ల మీద పడదామనుకున్నాయన — అంటే గుర్నాధం కాళ్ళమీద కాదు) రాలేదని ఒట్లు సత్యాలు పెట్టాక తలుపుతీశాడు.

కాని అప్పారావు ఒక్కడూ రాలేదు. అతనితో పెద్ద ముప్పాకటొచ్చిపడింది.

ఆయన కాళ్ళమీదపడే ధాన్ని ప్రస్తుతానికి వాయిదాపడింది. కాని బాధపడకు నిరాశతో నిస్పృహతో కుంగి కుమిలిపోకు. తప్పకుండా నీకా అవకాశం కలుగుతుందని ఆయన గారంటీ ఇచ్చాడు. అసలు నీకలాటి ఊహ రావడమే ఎంతో అద్భుతంగా ఉందనీ, శుభ సూచన అనీ, ఆనందం కలిగించిందనీ ఆయన అన్నాడు. ఐదు రూపాయలు సర్దాడుకూడా పాపం. మళ్ళీ ఇస్తానంటే, వద్దు దంచేస్తానన్నాడు. అంతగా అయితే ఏడాదికో పదేళ్ళకో ఆజన్మ చివరకో, నా దగ్గిర డబ్బు మరీ ఎక్కువ అయిపోయి దానధర్మాలూ గట్రా చేసినప్పుడు కావాలంటే ఓ నోటు తనమీద పారెయ్యొచ్చన్నాడు. ఇలాటివాడు—ఇంతమంచి మనసుగారు మనకెక్కడ దొరుకుతారురా? ఇలా ఉదారుడు, దానకర్ణ—శిబి దధీచి [illegible] కర్ణా? అన్నాడు అప్పారావు.

* * *

## కార్టూన్ పోటీలో గెలిచిన చిత్రం [బహుమతి రూ. 12/-]




చిత్రకారిణి : వి. జానకి — మద్రాసు.

# ఋణానందలహరి

ఈ విధంగా ఆరున్నరనుండి ఏడున్నర వరకు అప్పారావు చేసిన ఋణప్రసంగంలో, చెత్త చెదారం వేరు చేసి దాన్నే పోగేసి చూసుకునేసరికి గుర్నాథంకుండే గంటన్నర సేపులోనూ రెండోసారి గుభేల్ మంది.

"బాబోయ్! భానుమతెలా! ఆ పిల్లని తప్ప ఇంకోళ్ళని చచ్చినా చేసుకోను. రామయ్యగారి [illegible]ంటే యాకర్స్ పొలమూ వద్దు, వాళ్ళ అన్నపూర్ణ అంతకన్నా వద్దు. చచ్చినా పోతానుగాని చచ్చినా చేసుకోను అన్నాడు గుర్నాథం.

రామయ్యగారిని గనక నువ్వు అవమానిస్తే మీ నాన్న తక్షణం టెలిగ్రాంమీద నీ డొక్క చింపించి డోలుకట్టించి దానిమీద తండ్రిమాట వినని పుత్రుడిగాథ ఏమైందో టముకు వేయించేస్తాడు. మిగతా డొక్కలోంచి డోళ్ళు, బుర్రలూ చేయించి, బుర్ర కథలు చెప్పిస్తాడు. అన్నాడు అప్పారావు.

చెయ్యనీ చూదాం.

చూదాం కాదు విందామను. వినడానిక్కూడా నువ్వుండవుగా.

భవ్ నోర్ముయ్ హిస్టరీ లెక్చరర్లా చవట విట్లూ నువ్వును. చెప్పినవే చెప్తూ చెప్పడానికి విసుగులేదూ?

హిస్టరీ లెక్చరరు విట్టుని ఎప్పుడూ రెండోసారి వినలేదుగా నీలాగా. హిస్టరీ లెక్చరరు. విట్టుకన్నా చాలా బావుండని 'విట్టు,' మీ కాబోయే మామయ్య రామయ్యగారు, రేపు తెల్లారి ఎనిమిది ఘడియలకి రెండోసారి నీకు తటస్థపడతారు. అది చూడు ముందర. అన్నాడు అప్పారావు.

గుర్నాథం తలవంచుకున్నాడు మాటాడకుండా. అతనికేం పాలుపోలేదు. వాళ్ళ నాన్న పంపిన అన్నపూర్ణ ఫోటోవంక చూస్తూ దిగాలుపడిపోయాడు.

అప్పారావు తేలుకుట్టినట్టులేచి కిటికీదాకా వెళ్ళి మళ్ళీవచ్చి, పద విచారించకు. సినిమాకిపోదాం అన్నాడు...ఈ సారి నిజంగా డబ్బుందిలే. హోలుదగ్గిర అప్పు చెయ్యను అని ధైర్యం చెప్పాడు.

ఎక్కడిదీ ఆయన ఇచ్చిందేనా అన్నాడు గుర్నాథం ఆ బాధలోనే. కాదు ఇప్పుడు

(54-వ పేజీ చూడండి)

అయితే అంతకుముందు హాస్యకల్పనలో ఉన్న ప్రమాణం ఇప్పుడు తగ్గిందా అని కూడా అనిపిస్తుంది. దానికి స్టార్ సిస్టం కొంతవరకు కారణం. రేలంగి ప్రజ్ఞావంతుడని పేరు వచ్చిన తరవాత, పేరుమటుకు వాడుకునే ధోరణి ప్రబలింది. ఒక రేలంగి అనే కాదు. అందరి విషయమూ ఇంతే. తెలుగు హాస్యనటులలో — ఎవరికీ తీసిపోని ప్రజ్ఞావంతులు అనేకులున్నారు. వారిలో కొందరు కొన్ని ప్రత్యేక విద్యలలో ప్రజ్ఞ గలవారు. తెలుగు సంప్రదాయంలో పుట్టి పెరిగి, దాన్ని తత్వాన్ని వంటబట్టించుకుని అందులో హాస్యరసాన్ని అందంగా చెప్పగలవారు. అయినా వారిలో చాలామందికి అటువంటి అవకాశాలే లభించటమే లేదు.

తెలుగులో నాటికీ నేటికీకూడా గొప్ప హాస్యచిత్రాలు అని చెప్పుకోతగ్గవి అనాడే తయారయ్యాయి. పదిహేనేళ్ళనాడు డైరెక్టరు జగన్నాథ్ రెండు స్వచ్ఛమయిన కామెడీలు తీశాడు—భలే పెళ్ళి, తారుమారూను. ఈ రెంటిలోనూ కథా కథనమూ కాక, చిత్రశిల్పం కూడా 1959 నాటికి పాత పడనిదిగా, నేటికీ అనుకరణయోగ్య మవ తగ్గదిగా ఉండంటే ఆశ్చర్యపడితే పడ్డారుగాని అముక్కా నిజం. భలే పెళ్ళి మోలియర్ నాటకానికి అనుకరణ. అందులో డాక్టర్ శివరామకృష్ణయ్య (మొన్నటి చక్రపాణిలో తాతగారు) హీరో వల్లభరాయుడు వేషం వేశారు. ఇంటి కెవరొచ్చినా, జలగలవైద్యం కోసమే వస్తారని త్రికరణశుద్ధిగా నమ్మి, అందరికీ ఆ వైద్యంచేసి వదలిపెట్టే జలగల డాక్టరు వేషాన్ని, కొన్నాళ్ళక్రితం ముసలి తండ్రి వేషాలు వేస్తూవచ్చిన రంగస్వామి అయ్యంగారు నిర్వహించారు. సురభి కంపెనీకి చెందిన శాంత (సురభి బాలసరస్వతి పినతల్లి), నాగరత్నబాయి, జయంతి గంగన్న వంతులు కూడాపాల్గొన్నారు.

తారుమారు అతి విచిత్రమైన కథ. ఫెయిరీ టేల్ లాటిది. తార్క్నస్మిత్ వ్రాసిన టగ్ ఎ బోట్ అనే నవలను పట్టుకుని కొడవటిగంటికుటుంబరావుగారుదీనికి సినిమా కథా మాటలు వ్రాశారు.

పాటలు ఆ కాలంలో బాక్సాఫీసు సూత్రాలలో చేరలేదు. అందులో ఒకే ఒక పాట పెట్టారు. ఒక మొగుడూ పెళ్లాం వశీకరణ విద్య తెలిసిన ఒక బైరాగి దగ్గర చెరో తావీదూ తెచ్చుకుంటారు గుట్టుగా. ఆయన్ని లోబరచుకోడానికి ఆవిడా, ఆవిడని ఆకట్టుకోడానికి ఆయనాను. ఒక సుముహూర్తాన తాకీదులో తారుమారై పోవడంతో ఆలుమగలిద్దరూకూడా తారుమారై పోతారు. శాలీలు మామూలుగా ఉన్నా బుద్ధులు మారిపోతాయన్నమాట. పొద్దున్నే లేస్తూనే, అలవాటైన వాడిలా అతను వంట పనులు చూసుకుంటాడు — ఆవిడా పంచ కట్టుకుని వీధిగుమ్మం మీద మగరాయుడిలా నిల్చుని వచ్చేపోయే వాళ్లని హడలగొడుతుంది మొగకబుర్లతో కంఠస్వరాలు కూడా మారిపోతాయి— ఇటీవల మాయాబజార్ లో ఘటోత్కచ శశిరేఖలకంఠాలలా. ఆమెకంఠం, మాట తీరూ భర్త తరహాలోనూ, అతనిది ఆమెతీరులోనూ వస్తాయి. దాదాపు రెండు రీళ్లు ఇలా ట్రాక్ మార్చి పొట్టచెక్కలయేలా నవ్వించారు. ఇందులో ఆలుమగల పాత్రలను కీ. శే. డి. హేమలత, (మంత్ర దండం) వేమూరి పరబ్రహ్మశాస్త్రి నిర్వహించారు. పరబ్రహ్మశాస్త్రి నటన స్థాయీ, సౌలభ్యం ఈ నాటికీ ఉత్తమ శ్రేణివనిపించాయి; పాతికేళ్ళ క్రితం ఈ చిత్రం చూసినపుడు ఇందులో కొడవటిగంటి కుటుంబరావుకూడా ఒక వేషం వేశారు. దర్శకుడు జగన్నాథ్ ఈ రెండిటినీ చిన్న చిత్రాలుగా తీసి కలిపి విడుదల చేశారు.

ఇంత అద్భుతమైన శిల్పం చేతులోఉండి, గొప్ప గొప్ప కామెడీల స్థాయిలో చిత్రాలు తీయగలిగిన జగన్నాథ్ అనేక కారణాల వల్ల ఈ ఉద్యమాన్ని సాగించలేరు. ఐదారేళ్ళ క్రితం ఆయన తీసిన తమిళ హాస్య చిత్రం 'వైరమాల' సగర్వ ప్రశంసలూ, బాక్సాఫీసు జోహార్లుకూడా అందుకుంది.

(మిగతా పైవారం)

# ★ బుకానందలహరి ★

(12-వ పేజీ తరువాయి)

వరండాలో రాజా పోతూంటే కిటికీలోంచి అడిగాను. మారు మాటాడకుండా ఇచ్చాడు. ఎలాగైనా చాలా పెద్దమనిషనుకో. నువ్వు బొయ్య చెప్పు...ఛీ ఛీ అదేమిట్రా హీరోయినూలా అలా...తప్పు. సిల్లీ. ఏమిటి సంగతి. వాటీజ్ రాంగ్?...అరే!

గుర్నాధం కళ్లు వత్తుకున్నాడు. మా నాన్న మనియార్డరు పంపగానే నీకు పది రూపాయలు ఇస్తాగాని, రేపటి సమస్య చూడరా. ఈ పెళ్లి జరిగితే, నేచచ్చిపోతాను. జరక్కపోతే మా నాన్న చంపేస్తాడు...ఎలాగ.

అప్పారావు జాలిపడ్డాడు...పుట్టుట గిట్టుట కొరకే అనుకొందుకో యిప్పుడు. అయినా...అంత భయమేమిటి. రామయ్యగారు రేపు నిన్ను చూడగానే ఛేష్ అనేస్తారనే అనుకుందాం. ఆయన అభిరుచిమీద నాకు గురిలేదు. అప్పులు బాగాఇచ్చిన వరే...కోను. ఆ అమ్మాయి అన్నపూర్ణ ఒప్పుకోవద్దూ...కోడిలా చూపులూ, బోడి మోకూ వీపూ నాకేం బావులేదునాన్నా అనేస్తే? అన్నాడు.

అలా అనదయ్యా. నన్ను చేసుకోపోతే ఇంచుమించు చచ్చిపోతానన్నట్టే మాటాడిందట అమ్మాయి.

ఇద్దరూ మాటాడలేరు.

పోనీ ఓపనిచేస్తే...అన్నాడు గుర్నాథం. ఈయన కాళ్ళ మీద ఎలాగా పడదామనుకున్నాం కాబట్టి రేపొద్దున్న రాగానే ఆ పని చేసి అయ్యా! ఇలా నేను ఫలానా పిల్లని చేసుకోవాలనుకుంటున్నాను నామీద దయయుంచి మీ అమ్మాయి పెళ్ళి తప్పించుకు మీరే ట్రిక్కు చెబుతారా అని రహస్యంగా అడిగితే?

అప్పారావు జాలిగా నవ్వాడు. ఆయనకి నువ్వు చెబుతున్న ఫలానా అమ్మాయి భానుమతి మీద ఏమాత్రం మంచి అభిప్రాయం ఉన్నట్టులేదు. నవ్వేస్తాడు; [illegible] నవ్వేశాడు కూడా అన్నాడు అప్పారావు.

గుర్నాధం ఉలిక్కి పడ్డాడు. అదేమిటి భానుమతి ఆయనకి తెలుసా? అన్నాడు.

భానుమతిని, అప్పారావే ఆయనకు పరిచయం చేశాడు.

ఏంచెయ్యను. ఇందా హోలు దగ్గిర నువ్వు పారిపోగానే ఆయన నన్ను పిచ్చివాడని పోలీసుకి ఒప్పచెప్పబోయి, నా యింగ్లీషూ అదీ వినిఇంగ్లి, నాలిక్కరుచుకున్నాడు. సారీ అన్నాడు. తరవాత కాఫీతాగాం. తరవాత నాసంగతి అడిగి నీపేరు తీ నీ ఎడ్రెసు అడిగాడు. నువ్వు తెలుసని చెప్పి, ఎందుకని అడగడం మర్చిపోయి మనకథ చెప్పాను.


భానుమతి ముక్కు కొంతదూరంవచ్చి గబుక్కున పైకి తిరుగుతుందన్నాను. నవ్వాడు ...వాళ్లింట్లో వాళ్లు భానుమతి ఉందిగదా అని ఇంటికి దీపాలుపెట్టించుకో లేకన్నాను ...నవ్వాడు...భానుమతికి వయసు ఉందని కొందరూ లేదని కొందరూ పందాలు వేసుకున్నారనీ, ఉందన్నవాళ్లు ఓడిపోయారనీ చెప్పాను. అబ్బా అన్నాడు...నవ్వి నువు నవల్సులూ రాయకూడదోయ్ అవును గాని, గుర్నాథం ఎడ్రెసేమిటన్నావూ. బుద్ధిమంతుడేనా, అతనున్నాడని హోటల్లో దీపాలు మానేశారా, ఇలా మాపిల నిద్రాసుకుంటున్నాం, పిల్ల చిదిమిదీపం పెట్టినట్టుంది రేపొద్దున్నొచ్చి అబ్బాయిని చూసి అతను జోసంటే - ఈపాటికి మా పూర్ణమ్మఫోటో అందేఉండాలి—ఊరికెళ్లగానే తాంబూలాలిచ్చుకోడమేనూ అన్నాడు—అన్నాడు అప్పారావు.

గుర్నాథం దిగాలుపడిపోయాడు. ఏదారి? అన్నాడు.

(మిగతా పైవారం)

# ఋణానంద లహరి

ముళ్ళపూడి వెంకటరమణ



ఎందారి చెప్మా అని అప్పారావు ఆలోచించ బోయాడు.

ఓ నిముషంలో అతనికి పదిరూపాయల విలువైన ఊహ పోయింది

ఆల్ రైట్ సర్కాన్ధం. అన్నపూర్ణతో పెళ్ళి తప్పేమార్గం ఆలోచిస్తాను గాని నువ్వు, ఇందాక మాటిచ్చావు చూడు—ఏది మీ నాన్న మనియార్డరు పంపగానే నాకు పదిహేను అప్పిస్తానన్నావేం ఆ యిరవయీ గనక ఇపుడెక్కడైనా ఎడ్వాన్సుగా అప్పు తెచ్చి ఇచ్చావో నాకు బుర్ర అమోఘంగా పనిచేస్తుంది తెల్లారేసరికి ఫస్టుక్లాసు అయిడియా పెడుతుంది నేను మళ్ళీ నీపాతికా నీకు పువ్వుల్లో పెట్టి ఇచ్చేస్తాను, డబ్బు రాగానే ఏమంటావు సరేనా? బాగా ఆలోచించుకో ముప్ఫై రూపాయల అప్పుతో నీ జీవితం అంతా బ్రహ్మాండంగా పోయే అయిడియా ఇస్తాను చెప్పు సరేనా? అన్నాడు

సర్కాన్నం గబుక్కున తలవంచుకుని మళ్ళీ మెల్లగా, బాధగా దేవదాసులా తలెత్తి చూశాడు అబ్బే నువ్వలా రేటు పెంచకుండా ఉంటే పదికొగు ఐదు రూపాయలేనా సరేనా ఇస్తాను అన్నాడు

నా జోకుపక్క నీ జోకు జోకులా ఉంది సర్లె పడుకుని నిద్రపో రేపొద్దున్న అన్నపూర్ణతో పెళ్ళి తప్పినందుకు ఒక గ్లాడ్ సాంగూ, ఎల్లుండ భానుమతిని చేసుకోగల భాగ్యం పేరుచెప్పి ఒక యుగళగీతం, అసలు ఎవరో ఒకర్ని పెళ్ళి అంటూ చేసుకోవలసి వస్తున్నందుకు ఓ బ్రహ్మాండమైన శాడ్ సాంగూ పాడుకుంటూ నిద్దరపో, ఈలోగా పాటమధ్యన ఆర్కెస్ట్రా వచ్చినపుడు చక్కగా నువ్వు నాకు బాకీవున్న యాభై రూపాయల అప్పుగురించి జ్ఞాపకం చేసుకుంటూ ఉండు ఎక్కడలేని దిగుళ్లూ పోతాయి అంటూ అప్పారావు అక్కడనించి వెళ్ళిపోయాడు.

సర్కాన్నం భానుమతితో ఆలోచనలు ఆరంభించడంతో అవి అక్కడే ఆగిపోయాయి కాస్సేపటికి, అన్నపూర్ణ అనే పెళ్ళికూతురు బొమ్మ, దాన్ని బలవంతాన తనకి కట్టబెట్టడానికి రేపొద్దున్న, వాళ్ళ నాన్న వేషంలో వస్తున్న రాక్షసుడు రామయ్యగారూ గుర్తొచ్చి, ఈ పెళ్ళి కాదంటే తన తండ్రికి రాగల కోపం గుర్తొచ్చి, అతనికి ప్రాణం బెంబేలెత్తిపోయింది

ఇహ నిహలోకంలో ఉండి లాభం లేదని, సుబ్భరంగా చచ్చిపోతే స్వర్గంనుండి భానుమతిని, ఆమె కాబోయే భర్తనూ దీవించి నీవైనా సుఖపడుమా అని తను ఏడుస్తూ పాడడం మంచిదనీ నిశ్చయంచేసుకున్నాడు ఈవిధంగా తను ఆత్మహత్య చేసుకోబోతున్నట్లు వాళ్ళ నాన్నగారికీ, సంఘానికీ, ప్రపంచానికి, పోలీసుకమీషనరుకీ నాలుగు పొడుగుపాటి ఉత్తరాలు మొదలుపెట్టి, ఒకటోది సగం రాసేసరికి సూయిసైడుకి స్పెల్లింగు కుదరక, కుదిరింది నచ్చక, నచ్చింది రాస్తే నాన్న తిడతాడని తిట్టి మనియార్డరు పంపడనీ అనుమానం వేసి, ఆ సమస్యలో కొట్టుకులాడి నిద్రలో మునిగిపోయాడు

* * *

పొద్దున్న ఎనిమిదన్నరకి తెల్లవారింది. లైసెన్సున్నవాళ్ళూ, మొండివాళ్ళూ ఒకటి తిన్నా పది తన్నగల జబ్బపుష్టి గలవాళ్ళూ గొంటీను సినిమాపాటలు పాడుతున్నారు లేనివాళ్ళు ఈలలేస్తున్నారు అదీ రాని వాళ్ళు వింటూ వినుకొంటున్నారు

కొందరు, నిన్న సాయంత్రందాకా వదలకుండా అప్పువాడిగా తగులుకున్న పాటను అది పరాగ్గా ఉండగా విప్పి పారేసి, కొత్త పాట తొడుక్కుంటున్నారు కొందరు బద్ధకమైనా గానసాలు వేస్తున్నారు మిగతా వాళ్ళు అద్దంలో సౌందర్యారాధన చేస్తున్నారు రాగాలేవీ రానివాళ్ళూ దేవదాసులూ, తదితర భగ్నప్రేమికులూ, పిరికివాళ్ళూ ఫస్టుమార్కులు, మెల్స్ కొరకు దురాశాపరులూ, చదివితేనే పాసవుతామని పొరపడ్డ అమాయకులూ, ఏమీ తోచనివాళ్లూ ఈ క్లాసుపుస్తకాల్లో అసలేం రాస్తారో ఓసారి చూదాం అని కుతూహలం గలవాళ్ళూ, రెండు బెంచీల సీతలు అడిగితే ఇచ్చేందుకు నోట్సులు రెడీగా ఉంచాలనుకునే వాళ్ళూ పుస్తకాలు తీసి చదువుతున్నారు అప్పారావు మరుగ్గా ఏ జేబులో ఏ అప్పుందోనని అందర్నీ అడిగి అంకినంత వరకు అప్పులు చేస్తున్నాడు అంగుల్లో నే కొంత తీరుస్తున్నాడు - మన సామెంత్ర పోయిందని

స్నురాధగ కళ్ళు తెరిచి తొలిచూపులు ప్రసరించిన వేళకి, రెండు బుర్రమీసాలమీద పెద్ద ముక్కుకి ఎడాపెడా వల్లం మకళ్ళజోడుతో ప్రపంచం పుట్టింది అ మీసాలకింద మెసెమెట్లూ జరికంతువా, రెండు భుజ ఖండాలూ, వాటికింద కిటికీ, దాని అంచుమీద ఇంకో జరీకంతువా దానిమధ్య అప్పారావు తల వెనక వేళ్లూ ఉన్నాయి.

సర్కాన్నం ఇంకా లేవలేదు సార్. రండి ఇలా నించోండి రాత్రి పాతలా పాయింటుమీద ఆడాడేమో టైము తెలిసిందిగాదు ఏది ఇప్పుడే కన్ను మూశాడు. కునుకట్టిందో లేదో ఇంకా పాపం అంటోంది అప్పారావు కంఠం.

గుర్ గుర్ మని చెప్పడైంది మీసాల మొహం వేపునించి.

మరేండి ఓ పక్క లెక్చరర్లు పరీక్షలు గిరీక్షలు అంటూ ప్రాణాలు తీసేస్తారండ ఇక్కడ మా అవసలు వాళ్ళకేం తెలుసు? పాపం మా వాడికి కాలేజీ నేపు వెళ్ళడం అంటేనే భయంగా ఉంది. దానికి తోడు పెరమ్ ఫీజో కట్టాలి రాత్రి పాతలా పాయింటు మీద ఆడిందంగుకే అంగుల్లో స్వార్థం లేదు కేవలం వాళ్ళకోసమే ఆ కాలేజీ ముఖాన పడుండడం ఎందుకూ ఆ తిట్టేదో పారేస్తే సరి అని కాని ఆట అడ్డం తిరిగిందాయె మీ అల్లుడు అన్ లక్కీ ఇన్ కార్డ్స్ అంతమాత్రాన లక్కీ ఇన్ లవ్ అనుకునేరు వట్టి గురదృష్టవంతుడు నిజంగా వాడి ఇది తలుచుకుంటే మీ గుండెకూడా ఇద్దైపోతుంది

మీసాల మొహం పాకవస్తూ నగ్గి, ఎవరు నువ్వు చెప్పేది సర్కాన్నమా ఏ? — మా నాయుడుగారి సర్కాన్నమే? అంది.

సర్కాన్నం నవ్వుకున్నాడు విలాసంగా కాకపోతే ఇంకెవరండీ అంటున్నాడు అప్పారావు సర్కాన్నం ఒకడే ఉన్నాడు వాడిగురించే నేను చెప్పేది నేనేమిటి

(62-వ పేజీ చూడండి)

# ★ బుకానందలహరి ★

(14-వ పేజీ తరువాయి)

లోకం అంతా కోడై కూస్తోంది కొక్కొరొకో అంటూ. మంచే కానీండి చెడ్డే కానీండి. చర్చ అంటూ చేస్తోందిగదా. మంచిచెడ్డా అనేవి రెండే లేవ్. మనిషికీ మనిషికీ ఉండే చుట్టరికాన్ని బట్టి ఉంటాయి. నేనంటే మీకు గిట్టనపుడు నాకు మంచిదైంది మీకు చెడ్డది ఏమంటారు? భేషైన మాటన్నానుగదూ. ఇంకా జోల్లు అనగలను. పుచ్చుకునేవాడికి అప్పు అయినదే, ఇచ్చుకునేవాడి ప్రాణానికి బాకీలా కనిపిస్తుంది. నిజంగా ఆ మధ్య నున్నది కేవలం పదిరూపాయలనోటే. వీడికీ వాడికీ ఇంకా ఎవడు పెడితే వాడికీ అందరికీ, కొంపమీది కోతికీ అందరికీ కావలసిందదే. దాన్నే కొందరు అప్పు అని, పొరపడతారు. కొందరు బాకీ అని భ్రమిస్తారు. కొందరు ఇవ్వం అంటారు. కొంద రిస్తామంటారు. ఈ భ్రమా భ్రమణంమధ్య అఖండజ్యోతిలా వెలిగేదే డబ్బు. అందుకే ఒక సూర్యుండు సమస్త జీవులకు. అంటూ ఒక బుక్కు. అన్నట్టు అప్పంటే గర్తొచ్చింది చెప్పొచ్చినమాట. మీ రొక్క రెండ్రోజులు సర్దగలరూ. రాత్రి ఆట కాగానే టాక్సీ దొరికితే సరేసరి; లేదా తెల్లారగానే మీ హోటలుకి తెచ్చిస్తాను. మీరు హోటల్లో ఉంటారుకదూ.. పోనెండి. మీ రుండేది ఇంటికే...ఇది నా కొక్కగుణముండి. మధ్య ముక్కూ మొహం ఎరగని వాడు ఇలా అడిగాడనుకునేరు. మీ క్కాబోయే అల్లుడికే పడుకోబోయేముందు చెప్తున్నాడు. కావాలంటే కట్నంలో అడ్జస్టు చేసుకోవచ్చు; లేదా రేపే ఇస్తాను అని చెప్తున్నాడు. ఆపైన మీయిష్టం. వాడే అడుగును కాని మొహం చెల్లగుట... మనలో మనమాట మళ్లీ వాడితో అనకండి. ఏడుస్తాడుగాని, వాడి మొహంకన్న సత్తు బేడ చప్పున చెల్లుతుంది. వాట్? వెళ్ళిపోతున్నారేం? డబ్బు ఇంటికెళ్లి తేవాలా? .. పోనెండి ఉన్నదేదో ఇచ్చివెళ్తే ఈలోగా రెండాటలేస్తాం...అరె! కోపమా? అసలివ్వరా?? యాభై కూడా యివ్వరా??? నాకేం అల్లుడి కొక్క పంపిస్తే ఆనక మీ కెంత ట్రబులిస్తాడో తెలుసుకోండి సోషల్ డ్రామాలు చదవలేదు మీరు. మొహం చూసే తెలీలే? మీసాలూ మీరూను. ఏమండోయ్! ఆగండి. మాట. ఇందాక పడిస్తానన్నారు నాకూ, అవేనా ఇవ్వండి నిన్నటి ఐదూ ఇదీ కలిపి—భలేవాడి వయ్యా. ఏమండోయ్! ఆగండాగండి అప్పొద్దులెండి ఇగో మీ మీసాలూ కళ్లజోడూ ఇక్కడ మర్చిపోయారు.

ఖంగారుగా పోతున్న రామయ్యగారు గబుక్కున ఆగి మొహం తడుముకుని, ఒక్కసారి ఉలిక్కిపడి ధుమధుమలాడుతూ నేరుగా రైలుకి వెళిపోయారు...

* * *

అప్పారావు హోటలు గదిలో కొచ్చేసరికి ఇందాక రామయ్యగారు ప్రదర్శించిన రసాన్నే సుర్నాథం అద్భుతంగా పోషిస్తున్నాడు.

అప్పారావు, ఎందుకేనా మంచిదని ఓ కాయితమ్ముక్క అతని చూపుపడేచోట పడేశాడు అది భద్రమంది అబ్బాయ్! పెళ్లి చూపులకి తెచ్చాను ఈ కండువా పంచాను. మనవి కావు. నువ్వలా కోపంగా చూసి మాట్చేస్తే నువ్వే అచ్చుకోవాలి అన్నాడు. అతని పక్కన చేరి.

సుర్నాథం అప్పుడు, తెలుగులోను, ఇంగ్లీషులోను, కొత్తగా నేర్చుకున్న వచ్చీరాని అరవమాటల్లోనూ, హిందీలోనూ అప్పారావుమీద తనకు గల అభిప్రాయాలను సమగ్రంగా వివరించి, అప్పారావు మేధా సంపదను, అతని విధానాలనూ రేడియోలో ప్రతి శబ్దాన్ని ప్రసారయంత్రాలు ఖండించి నట్టు చెక్కేశాడు. తన పెళ్లి సంబంధం తప్పించి రక్షించి పెట్టినందుకు కృతజ్ఞతను కూడా మధ్యలో తనకీ అతకీ కూడా తెలీకుండా వెల్లడించాడు.

ఇప్పుడు ఈ రామయ్యగారు మావూరెళ్లి మా నాన్నకి చెప్పేస్తే ఎలా? నేనిలా మూడు ముక్కలాట లాడుతున్నాననీ అప్పులు చేస్తున్నాననీ . ఆయన ఇవి నిజమనుకుంటే, కాదని బుజువు చెయ్యడానికి జేజెమ్మ దిగొచ్చినా లాభంలేదు గదా అన్నాడు.

అవ్వా బువ్వా ఎలా వస్తాయి అని విసుక్కున్నాడు అప్పారావు. ఏదో ఆ టైముకి బ్రిలియంట్ అయిడియా వచ్చింది అంతే

నీ తలకాయ. నువ్వుచేసింది చవట పని. నీది పరమ చెత్త అయిడియా. నువ్వేసే జోకులంత పాతది.

అయితే అప్పివ్వవా?

ఇవ్వను.

అయితే నీ ఖర్మం. నేను గనక తక్షణం వెళ్ళి కీల్పాకు ఆస్పత్రిలో చేరిపోయానంటే రామయ్యగారికి అంతా తెలిసపోతుంది. నేను పిచ్చివాణ్ణని నిన్ననే అనుమానపడ్డాడు. ఇవాళ నమ్మేసి, చెంపలేసుకుని నీ రూముకి మళ్ళీవచ్చి వరించి అవతల పారేస్తాడు. అప్పుడు దేవుడు కాదు నేను కూడా రక్షించలేను నిన్ను జాగ్రత్త అన్నాడు అప్పారావు శాంతంగా.

* * *

ఆర్నెల్ల తరువాత బియ్యేతప్పి, ఇంటి దగ్గర ఆత్మహత్య జేసుకుంటానని హడావుడి చేసి ఆ పట్టు పట్టూ భానుమతిని పెళ్లాడే దాకా పట్టుపట్టి నెగ్గి గృహస్థాశ్రమం వాళ్ళలో కలిసిపోయిన సుర్నాథం వర్తమానం మీద తండ్రికెగురుగా, అప్పారావుకి అప్పు మంజూరు చేయించే సమస్య పక్కన, స్తంభానికి జేరబడి జరిగిన కథ నెమరు వేసేవరకూ కళ్లు చెమ్మగిల్లాయి.

* * *

తాడో పేడో తేల్చుకోవోయ్! అలా నానుస్తూ నిలబడితే ఎలా? నీకు అన్నిం


## పంచాయితీలకు

1 పంచాయితీ అధ్యక్షుల ముఖ్య సలహాలు .. రు 2-00
2 పంచాయితీ రికార్డుగైడ్ .. ,, 2-50
3. పంచాయితీ కోర్టుగైడ్ .. ,, 2 50
4 పంచాయితీ రికార్డుగైడ్ . ,, 2-50


మావద్ద మద్రాసు గ్రామ పంచాయితీ ఆకులు, గవర్నమెంటు ఎకౌంటు టెస్టులు, మేన్యూవల్సు, పబ్లిక్ హెల్తు ఆకులు మొదలైనవి గలవు. కావలసిన పుస్తకములు తెల్పినచో రేటు తెలియపర్చబడును.

**Panchayat Samachar (Regd)**

(Agents for Madras & Andh a Pradesh Govt Put lications)

Gutala-West Godavari Dt.

# ఆయద్రగళ్ల నుడికట్టు 17.



## ఆధారాలు

**అడ్డం.**

1. అంటే అంటే కథ మొదలు.
. వాడు హితము కోరుటలో కూతురు.
6. చివర చేయిగల నూరు సెంట్లు.
7. తగలెట్టడానికే గాని తినడానికి పనికిరాని చెఱకు.
9. 14 నిలువుకు వేలువిడిచిన బంధువు.
10 మామూళ్లు విధము
12. బి. ఏ. లు వాగుకలో పాలకుడు.
15. ఆకలే జాస్తీ కొవషంలో ధైర్యంవస్తుంది.
16 నాటకాలు ఆడే స్టేజికాదు. నాట్యాలు చేసేది.
19 తరితో వెంటాడి....
20. మంచిపనులు చేస్తే వచ్చేది. కట్టుకో మంటారు గాని ధరించేదికాదు.
21. 1 అడ్డంతో మొదలయ్యేదాని చివర మాటలు.

**నిలువు.**

1. తమిళం బిగ్గరగా మాట్లాడము.
2 మధ్య సున్నాతో గడిచె, చివరకు సంపాదించె.
3. రాలేని రాలుగాయకు పాడువారు.
4. పోదుర్ ! నగుర్ ! బెగుర్ ... ఇటు వంటివి ఘోరములు ! !
5. వాడు తనలో గనిఉన్న అయోమయ్యము.
8. తిరగబడ్డ కిల్లాడే రికర్రట !
10. పిలచి మాట్లాడడం. (ఇంపు ఉచ్చరించారా ?)
11. జారిపాతమువల్ల వాడనిపువ్వు.
13. వాలుగన్ను మొదట జలచరం.
14 ఉంగరపు వేలు పేరులేనిది.
17. జనరంజకంలో కొసకు పేలేది.
18. బాణం సైజాం వాస్తవ్యుడు.

## 16-వ నుడికట్టుకుజవాబులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 నీ | లం | | 2 తై | | 3 ప | 4 ర | ప | 5 తి |
| లా | | 6 పి | లు | 7 కో | | మ్మ | | థు |
| 8 ప | దే | సి | | 9 శం | 10 క | | 11 కా | లు |
| నిం | | కూ | | | ను | | లు | |
| 12 ద | 13 వ | న | 14 ము | | 15 మ | 16 రు | వ | 17 ము |
| | స | | కః | | | బ్బు | | స |
| 18 స్వా | తి | | 19 లు | 20 బా | | 21 రో | క | లి |
| గ | | 22 పే | | 23 న | 24 రు | లు | | వా |
| 25 తం | ద | నా | లు | | క్షే | | 26 కూ | డు |

దాల సాయపడ్డవాడైతే కొదండమూబాగుం డేదు మరి. కోడలు కూడా నొచ్చుకుంటుందేమో. మీ యిద్దర్నీ కలిపినవాడికి—

గుర్నాథం ఉలికిపడి అయనకేసి చూశాడు. ఇదంతా నీకెలా తెలుసు నా న్నా అన్నట్టు మునసబుగారు ముసి ముసి నవ్వులు నవ్వుకుంటూ, కుర్చీ పక్కనున్న పత్రికని చితా ఆవర్జాల బుక్కు చాటుకి తోసేశారు గుంభనగా.

గుర్నాథం సిగ్గుపడ్డాడు.

ఇస్తే బాగానే ఉంటుంది నానా. అతను మంచివాడూ. మళ్లీ తప్పకుండా ఇచ్చేస్తాడు. ఐనా. ఐదొందలే గదా అన్నాడు నసుగుతూ.

అయిదొందలకేం. అది సర్లే తరవాత ఆడబ్బూ, నీ జతగాడూ కూడా లేకుండా పోతే ఏంగానూ అని స్నేహాలు చెడతాయి చూడూ ఓ పక్క నీకు బాగా కావలసిన వాడంటున్నావయే—

గుర్నాథం ఏదో అనబోయి తండ్రి మొహంచూసి తలవంచుకున్నాడు.

కొడుకు మొహం కళకళలు, వాటి చాటున చిన్నబుచ్చుకున్న వైనమూ గమనించి, లాలనగా సర్లే అనబోయి మానేసి,—

అప్పివ్వడానికి రొఖ్ఖమూ, ఇద్దామన్న మనసు ఎలా అవుసరమో, తీర్చడానికి కూడా డబ్బూ, తీరుద్దామన్న మనసూ ఉండాలి. అవిరెండూ చూసుకోవాలి మరి ప్రవేశకుడు కావల్చుకుంటేను అన్నారు జనాంతికంగా.

కొడుకు మాటాడలేదు. గచ్చు పగులులో ఇరుక్కుపోయిన ఒక చిన్న పూతిక పుల్లను ఖైదు విడిపించి ఒక పక్కగా పెట్టాడు.


కొందరు, తీసుకున్నంత దూకుగా తిరిగివ్వరు మరి. ఓ పట్టాన ఇవ్వ బుద్ధిగాదు. రాకరాక పెద్దమొత్తం చేతికొస్తే అదిగాస్తా అప్పులాడి ఎదానగొట్టడానికి ప్రాణం ఒప్పదు గద.

చెచంయ్య కథ దెలుసా ? మీ పెదతాత చెప్పేవాడు అప్పుల కొచ్చే వాళ్లకి. వాకిట నులక మంచం వేసుకు, పులిలా కూచునే వాడు, కబుర్లూ కథలూ చెబుతూ. నివ్వెపుడన్నా విన్నావో లేదోగాని నాకు అస్తమానం మనసులో మెసుల్తూనే ఉంటుంది. వరాలుమీద జాలీ వేస్తుంది కోపవ్వొవస్తుంది, నవ్వూ వస్తుంది – చిన్నపుడు ఉట్టికథే అనుకున్నా. తరవా తరవాత దాంట్లో మహా అనుభవాలెనకొద్దీ తెలిసొచ్చింది.

(పైవారం చెంచయ్య కథ)

**గమనిక**

పుస్తకసమీక్షు, బాలల సంఘం సభ్యులపేర్లు స్థలాభావంచేత ఈవారం ప్రచురింపలేకపోయినందుకు చింతిస్తున్నాము.



ముళ్లపూడి వెంకటరమణ

నువ్వాకథ వినుండవులే. చేబదులు చెంచయ్యని పిలిచేవారు. ఒకటిగానీ రెండుగానీ నోటిమాట నేదప్ప నోటుమాట లేకుండా పుచ్చుకోడం అతగాడి పెగ్గ అబ్బో. ఇప్పటికథా. నువ్వు మీ అమ్మ కడుపున పడడానికి పుష్కరం నాటిమాట. ఎందుకు గుర్తుండిపోయిందీ అంటావు. మీ అమ్మకి సీమంతం జరిగే రోజున, నాదగ్గరకొచ్చి పాతిక వేలు చేబదులిస్తావా బావా అన్నాడు. చెప్పొద్దూ నాకు నవ్వొచ్చింది. అలాగే ఇంకోసేపు ఊసులాడి నవ్వించి, పాతిక రూపాయలు పట్టుకపోయాడు. చెప్పొచ్చింది విను.

చెంచయ్య, ఇలాగే మేలమాడినట్టే, ఏడుకొండలని ఒక పెదకాపుదగ్గిర నాలుగొందలు చేబదులడిగాడు. ఏడుకొండలు డబ్బు వడ్డీకి తిప్పేవాడే అనుకో. అయితే ఎంత హెచ్చరిగ్గా నిర్వాకం చేసేవాడనీ. ఓబ్బో. ఆకలింపమని పేగులు లెక్కెట్టేసుకునేవాడూ మళ్ళీమనిషి మాడుగిలపడకుండా. అప్పుడూ శతకోటిలెక్కలు చెప్పి ప్రాణాలు తోడేసి మరీ విదిపేవాడు డబ్బుని. వసూళ్లు కూడా అంతే. రాక్షసుడే. అయితే ఒహసుగుణం. ఆమాటముందే చెప్పేసేవాడు. ఏది. ఇలా నేను రాక్షసుడినిబావా అని. ముందుముందు ఎలాగా యవ్వారం చెడుతుంది. వాడేలాగా నిణ్ణి కాబోలీదెయ్యం అంటాడు. అప్పుడు వీడు, నేను మొదటే చెప్పానుగా నాకూ తెలుసు అని నవ్వి మరీ కుప్పమీద పంట, అవసరమైతే పైమీది బట్టా కూడా ఎగరేసుకు పోయేవాడు.

ఏడుకొండలికి ఒక్కగానొక్క బిడ్డడు. వాడికోసారి వాతంకమ్మి ప్రాణమ్మీదికొచ్చేవరకు చెంచయ్య రాత్రికి రాత్రి మూడామడదూరం వల్లకాటికదపడి పోయి దేవరగార్ని ఉన్నపళంగా లేవదీసుకొచ్చి మందు పోయించి పోయే ప్రాణానికి చక్రం వేసి అడ్డంనిలబెట్టాడు. ఆవిశ్వాసం ఏమూలో నిలదొక్కుకుంది ఏడుకొండలికి.

అదో, మరి ఇంకేకళనున్నాడో, రొండు పుంజీల అప్పుకి చెంచయ్యగాడు నాలుగొందల కాడ బేరం పెట్టగా, తీసుకో బావా నీకు చర్మం చెప్పులు కుట్టిచ్చినా ఋణం తీర్దా అంటూ వడ్డీగిడ్డీ వద్దులే అంటూ ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ వల్లమాలిన వరాలూ షరతులు, పెట్టకుండా నాలుగు పెద్దనోట్లూ వాడిచేత బెట్టాడు. పంట దింపగానే మళ్లీ ఇచ్చెయ్యాలని మటుకుమాటనేసుకున్నాడు. నెత్తిమీద పున్నమి చంద్రుడూ, బండి నీడలో నేనూ, కొంచెం అసంటా—అరుగో నీపెళ్లాం నిలబడ్డంత దూరాన, ఏడుకొండలు ఇంటేది సాక్ష్యం.

మూడు తిరిగి నాలుగో పున్నమొచ్చే నాటికి రొఖ్ఖం సర్దుబాటవుతుందనీ తప్పకుండా ఇచ్చేస్తాననీ, వడ్డీకూడా పదో పాకో ముట్టచెబుతాననీ సత్తెపెమాణకం పెట్టాడు చెంచయ్య. ఇలా ఆపదకి అడ్డుపడ్డందుకని కంట తడిపెట్టాడు కూడా.

చెంచిగా, నీకు అంత డబ్బెందుకురా, ఆడిస్తనాడని నువ్వు తీసుకుంటన్నావా, నిజంగానే కావాలా అనక మల్లా ఇచ్చుకునేటప్పుడు బగవపద్దని నేను ఓమూలవసిగాను. ఛఛఛ నీకేట తెలుసు నా అవుసరం అని ఎగిరాడు. ఏడుకొండలు కూడా ఏమనుకున్నాడో మరి, ఔను బావా, కొంచెం ముందెనకలు చూసుకు మరీ తీసుకోటం మంచిదిగాదా, అనక ఈడిచ్చేకదురోండాతే గాని, పుస్తెదివనాయాల, కాబూలీజీబూతం అనగలవు. చూడుమరి అన్నాడు పరాసికంగా అన్నట్టు.

కాదు కూడదంటూ ఆవురుబావురని రొఖ్ఖం లాగేసుకు రొండీల దోపేసుకున్నాడు చెంచయ్య

ఏమోలే. పిల్లా జెల్లా ఉండే పైగా రొండు కాపురాలాయె. ఆడికేటి అవుసరమో మనకేల అని నేనూరుకున్నాను.

నేననుకున్నట్టే అయింది. వారం తిరిగేసరికి పెద్దావిడ అక్కొ ఒత్తులవాడింటిమీద పడి గుమ్మెత్తిపోస్తోంది. చిన్నామెకి పదెడ పురమాయించినపుడు నాకేల జెప్పలేదూ అని. తరవాత సవుతులిద్దరూ తగవులాడుకున్నారు. నీకు పిల్లా జెల్లా లేరు. గొడ్రాలివి... నీకేం కులుకుతవు నీకు దోచిపెట్టే అప్పులో నా కొంపగుండం చేస్తున్నాడు అంది పెద్దామె. ఆపైన ఏడుకొండల్ని కూడా తూర్పారబట్టేసింది.

వింత జెబుతా విను. ఇంతపోరూ అయ్యేసరికి, చెంచయ్యకి ఏడుకొండలుమీద మనిషికొచ్చినంత కోపమొచ్చేసింది. ఈ యెదవనాయాల ఇయ్యమటిగదా నేబుచ్చుకున్నా, దానిమూలానేగదా చిన్నమ్మికి పదెడ చేయించటం, పెద్దమ్మికి ఉసురుపెట్టడమూను అని ఆవాడినాతని డనా అన్నాట్ట. ఏడుకొండలికి పౌరుష మేసుకొచ్చింది. న్యాయ్యాల నేనొద్దు మొర్రో అంటే పేణం కడం లేలా పీక్కుతినేశాడుగా ఏయ్య అన్నాడు కాని ఎంత రాక్షసుడైనా మంచిముండావాడేమో తమాయించుకున్నాడు. చెంచయ్యకి మట్టుకు కోపంపోలేదు ఇంతవొంచనజేసి నన్ను పెడదారిన పెడతాడా. ఇలా ఎన్ని కొంపలు కూలిపోతునాయో అనినచ్చజెప్పుకున్నాడు.

అంచేత డబ్బు చేతికందినరోజున ఏడుకొండలు గుమ్మానికొచ్చి పిలిచేవరకూ చెంచయ్యకి డబ్బు వదులుకో మనసు కాలేదు. మనసు నీరుగారిపోయింది. వచ్చి చెడిగడించిన సబ్బంతో పీడెదాన ఒక్కసారి గుమ్మరించాడమేవిటని విసుక్కున్నాడు. ఆపైన మళ్ళీ ఏమనుకున్నాడో ఎం జాలిపడ్డాడో లేకపోతే ఏడుకొండలు కండలు చూసి ఇంకేమన్నా అనుకున్నాడో మొత్తానికి శాంతంగానే ఈవలకొచ్చి, కూచోమని దాహం అడిగి, కుశలం జెప్పి, బావా ఒక్కిన్నపం అన్నాడు

ఏంది చెంచయ్యా అన్నా డేడుకొండలు కులాసాగా

మరేం లేదుబావా. నగదేమో చేతికొచ్చినమాట రైటే నీకు ఇవ్వాలనుకో. కాని ఇపుడేగదా అందింది, ఇంకాసరిగ్గా లెక్కెట్టి కూడా చూడలేదాయె అంటంది నీ చెల్లెమ్మ అంటూ నసిగాడు.

ఏడుకొండలు నవ్వాడు కాని మాట జారలేదనుకో.

అయినా ఆ కొంత నవ్వే దొరకబుచ్చుకుని వుంటున్నాడు. రెండ్రోజులు ఇంట్లో వుండమని, నిదనీకు పుణ్యంలో బెట్టచ్చొయ్యనూ అంగులో కానీ ముట్టుకుంటే ఒట్టూ...మరేం లేదు. మా లక్ష్మి ఇలా కొంపలో అడుగెట్టిందో లేదో అప్పుడే మళ్ళిగూడతే మనసు పీకుతాదని బుల్లెమ్మ ఇవవుతంది అన్నాడు

సరే. నీమాటె కానీయ్ అంటూ చెంచయ్య బుడాడి బుగ్గపుణికి, చేతిలో జీళ్ళపొట్లం వాడచేత పెట్టి వెళ్ళిపోయాడు

రెండ్రోజుల తరవాత మనింటదగ్గిర జత పడ్డారిద్దరూ. అప్పుడే నాకీబాగోతం అంతా దెల్సింది నాకో. ఏడుకొండల్ని చూడగానే చాటుకి బిలిచి, బావా, నీ డబ్బు అలాగే ముగుపుగటుర దయ్యోవ్! అన్నాడు చెంచయ్య తెచ్చిపెట్టుకు నవ్వి.

సరేనుంటావు. నేను వచ్చేటప్పుడు మాపిటికి నువు దెచ్చేటా అన్నాడు ఏడుకొండలు

మాపిటకే గావాలంటావా పిల్లలు పెపత దేటి అన్నాడు చెంచయ్య దనువుదీసుకుని

యాడవబోయి బావుండదని నవటాలంటే ఏవిటో ఏడుకొండలు మొగంచూడగానా కానాడు దెల్సింది.

యాడాది రెక్కలకష్టంగందా, అంగులో ఒక్కరూపాయి డబ్బులెట్ట పప్పువణ్ణవూ సుబ్బరవైన కూరా చేసుకుదిన్న పాపాన పోలేదూ మన వేంకటేశ్వ ఇత్తే అన్నకిముట్టు శేవి సుకవూ అంటదయా చెల్లెమ్మ అని వసగాడు చెంచయ్య.

ఏటో మీ గొడవలు మరీ చిత్రంగున్నయ్యి అంటూ వెళ్ళిపోయాడు ఏడుకొండలు.

వారం తిరిగాక ఓరోజు మద్దినేళ చెంచయ్యింటికెళ్ళాడు ఏడుకొండలు.

ఎంటనిపడొచ్చావేటి సేపాలన్నాడు చెంచయ్య

కొత్తవేటున్నాయిగనకా అన్నాడు ఏడుకొండలు గుంబనగా.

పాతవిమటు కేవున్నాయి అన్నాడు చెంచయ్య ఇంకా తొంగుక్కుండా.

—ఆ డబ్బు కోకా—అని మాట జారేసింది బుల్లెమ్మ.

శాస్త్రరం జెప్పినట్టుందీ, బావకి సమానూ అదే జూసనుకున్న వేటి మన్నాగ అన్నాడు చెంచయ్య—నవ్వినా పెళ్ళాంకేసి కొరకొర జూసి.

మీ సంగతేవోం నాకెరుక లేదు గాని, నాకు మటుకు డబ్బుగావాలయ్యోయ్ అన్నాడు ఏడుకొండలు.

అంత మోటగా తీసుకుపోవద్దని బతిమలాడాడు చెంచయ్య ఇంట్లో తెచ్చి పదిరోజులైనా ఉంచుకోకుండా యిస్తే మన సొప్పటంలేదన్నాడు. ఎలాగా ఇచ్చేసేదే గదా అన్నాడు ఇంకొక పదిరోజులుండమని అన్నాడు.

సరేనన్నాడు ఏడుకొండలు. పది వెళ్ళాక పదకొండోరోజున అడిగితే, ఇవాళ సుక్కురారంగదా మానుష్యాని మా లక్ష్మిని ఎలా పంపుకోను అన్నాడు

శనివారంనాడు ఏడుకొండలు గుమ్మంలోకొచ్చేసరికి, చూడనట్టూ లోపల కూర్చుని తలుపేసుకుని, పెళ్ళాన్ని బిలిచి, ఆ శనిగాడొస్తాడు డబ్బెక్కడుందో చూడమని గట్టిగా పురమాయించాడు.

ఏడుకొండలికి ప్రాణం నీరుగారిపోయి వచ్చినవాడొచ్చినట్టే వెనక్కెళ్ళిపోయాడు.

ఆదివారంనాడు చెంచయ్య సంతకెళ్ళాడు.


సోంవారన్నాడు చెంచయ్య బుల్లోడు, ముంతెడు రూపాయలూ కలబోసుకు ఆడుకుంటున్నాట్ట వాణ్ణి ఏడిపించడం ఎలా! సరే మంగళారంఎలాగేనా మంగళారంగదా. బుధవారంనాడు మటుకు, ఇదుగో పద బావా నీ వెనకాలే వస్తున్నా, ఎంతేనా కష్టార్జితం చూడు అన్నాడు చెంచయ్య.

నాదిమటుకు కాదేటి అప్పనంగా వచ్చిపడబాపతనుకున్నావా అన్నాడు ఏడుకొండలు.

అంత మాటన్నానా. శాంతపడు అన్నాడు చెంచయ్య నవ్వి అప్పనంగా వచ్చింది, అప్పులాళ్ళ కడుపుకొట్టి కొంపలార్పి, వడ్డీలుగా పోగేసింది కాపోతే ఇది కష్టార్జితమా ఎవిటని మనసులో అనుకున్నా. అంగుకని తన కష్టార్జితంమీద జాలేసింది. పాపం అనుకున్నాడు కూడా. మొత్తానికి బుధవారంనాడు ఏడుకొండలు వెనకాలే డబ్బు మోసుకొస్తానన్నాడు గాని అంతపని చెయ్యలేదు. పల్లాడు కబుర్లు చెపతావుంటే, సరదాగా కూచుండిపోయాడుట.

లక్షింవారం, సుక్కురారం, శనివారం ఏడుకొండలు అటువేపెళ్ళనేలేదు ఆదివారంనాడు చెంచయ్యే కబురెట్టాడు ఏడుకొండలికి ఒక్కసారి చూసి పొమ్మని.

ఒంట్లో నలతగా ఉంది బావా. పులపగం దగలిందంత కన్నేంలేదని బుల్లెమ్మంది గాని ప్రాణం బేజారుగా ఉంది. నేనే పైకం



“బావా ఇవాళ పైకం జతపరుస్తానన్నావు ఇస్తావా?” అన్నాడు ఏడుకొండలు, చెంచయ్య గుమ్మంలోకొచ్చి.

# ★ ఋణానందలహరి ★

తెద్దామనుకున్నాను. గాని వల్లనయిందిగాదు అన్నాడు చెంచయ్యనీరసంగా.

ఏడుకొండలికి తలకొట్టేసినట్టయింది. ఇన్నాళ్ళూ అందరూ, అందరితోపాటు తనూ, తనని యములాడన్నా నవ్వేసేవాడు. ఈసారి నిజంగానే తను యముడు అయినట్టనిపించింది. ఆ రోజుల్లో ఉండుండి మీసం తిడుము నేవాడు. దున్నపోతుకి, బర్రెలకీ దూరంగానిలబడేవాడు నిజంగానే తను యముడేమోనని భయందగిలి చెప్తున్నట్టే ప్రాణం విలవిల్లాడింది.

అలాగే కానీ అన్నాడు దిగులుగా.

మరేంలేదు. కొంపలో నాలుగు రాళ్ళున్నాయన్న ధీమా చూడూ, అదే పది మందులపెట్టు. పత్తెం దినగానే-అన్నాడు చెంచయ్య.

పదిహేనురోజులిగ్గాని పత్తెం దిన్నట్టు పబ్లికున ఒప్పుకున్నాడుగాదు చెంచయ్య.

ఈలోగా ఏడుకొండలు డబ్బుకి రొక్క సంపద్దా నోరుమూసుకున్నాడు.

ఆ తరవాత అతను నోరెత్తినరోజుని చెంచయ్య గజ గజ లాడిపోయాడు మార్గశిర మాసంలో గోదాట్లో స్నానంజేసినాడిలా.

అంతలా నోరుపారేసుకున్నందుకు ఏడుకొండలికే మళ్లీ మనసెలాగో అయిపోయి శాంతపడి ఇంటికెళ్ళిపోయాడు.

మన్నాడు, అతన్ని వాకిట కూచోబెట్టి చెంచయ్యా, బుల్లెమ్మా చెరోవెంపూజేరి ఓదార్చారు. మరేం ఫరవాలేదు. తిడితే తిట్టావు, మేం కోపంజేసుకోంలే అన్నారు. నువ్వుగాపోతే మరెవరు తిడతారన్నారు. మరొడు తిడితే ఊరుకుంటామా అన్నారు. ఊరుకునేది లేదనికూడా ఖచ్చితంగా చెప్పేశారు. అనక, చెంచయ్య డబ్బుసంగతి కూడా మెల్లిగా నచ్చజెప్పాడు.

ఏడుకొండలికి వెంటనే ఆ నాలుగొందలూ ఇవ్వడానికి అభ్యంతరం లేనిమాట నిజమేట. కాని అంత దూకుడుగా వెళ్లి ఆ నాలుగొందలూ చక్కబెట్టే రాచకార్యా లేముంటాయి గనక. చేసే నిరవాకం ఏముంటుంది గనక. అవేమన్నా పిల్లలు బెడతాయా. ఆమాటకొస్తే ఓ నెల్లాళ్ళపాటు ఇందమ్మంటే తన ఇలాకాలో ఉంటే, పాతికా పరకా వడ్డీవస్తే పిల్లలకీ బట్టా పాతా కొనవచ్చు. ముసిల్ది మూడేళ్ళమట్టి సణుక్కుంటోంది ఓ కొత్త గొంగళీ కొని దగలెయ్యమని. అందుకని, మొన్నే-డబ్బు ఇంట్లో ఊరికేపడుంటే ఎవడుదిన్నట్టని-- మొన్నంటే మొన్న ఒహ కావలసినాయనకి సర్దాడతను. మళ్లీ నెలతిరక్కుండా తిరిగొచ్చేస్తుంది పైకం. అవతలి వాడు చాలా పెద్దమనిషి మరోడూమరోడూ కాడు. అన్నవేళకి తప్పకుండా జమచేస్తాడు. దేవుడంటే నమ్మ ఏడుకొండలూ అంటూ జరిగిన విషయం చెప్పుకొచ్చాడు.

ఏడుకొండలికి మధ్యలో ఓచోట కోపం వచ్చింది. ఓచోట దుఃఖం పొల్లిపోయింది. ఇంకోసారి ఖూనీచేద్దామని బుద్ధిపుట్టింది. ఓసారి తనే పాడుచుకు చద్దామని, అందుకు ముందో వెనకో ఈ చెంచయ్యగాడికి అప్పిస్తానన్న వాలికని తెగ్గోసేసుకోవాలనీ మనసైంది. మరోసారి 'ఆలు' మగలిద్దర్నీ వేలాం పాడిపారెయ్యా లనిపించింది. చివరకి జరిగింది మాత్రం భోరున ఏడిచి నెత్తి కొట్టుకుని ప్రాణం చాలొచ్చి కుప్ప కూలిపోవడం. ఆలు మగలిద్దరూ అతన్ని పోగేసి లేవదీసికు దేసిమంచినీళ్లిచ్చి పంపేశారే దప్ప డబ్బు కివ్వలేదు. ఇచ్చేందుకు డబ్బు లేకపా అనడగవేం? డబ్బేమో ఉండే.

కాని రెక్కలార్చి గడించిన దాన్ని ఈయములాడి ఎదాన గొట్టడానికి వాళ్ళకి చేతులు రాలేదు. వాళ్ళమాటు కేంజేస్తారు. అప్పతీర్చే డబ్బు అలాటిదాయె. తీర్చేటప్పుడు ప్రతి మనిషికీ మనసలా ఉండునాయె.

నువ్వు గావాలంటే ఓసారి మన చిరా బుక్కు చూడు.

బాకీలు దీసుకున్న పైకొన్ని అసలప లుగా మొత్తంగా జమకట్టిన కొత్తా లెన్నున్నాయో లెక్కెట్టి చూడు. వంద బుచ్చుకున్న వాడికి, వందా చచ్చినా ఇవ్వడానికి చేతులాపు. తొంభై యిస్తాడు. పది అనక పంపుతా బాబాయ్ అంటాడు. ఇంతడబ్బు నీఎదానకొడుతూ ఉంటే వెధవ పదిరూపాయలకి ఏడవక్కర్లేదులే అన్నట్టు. అనక ఆ పదీ ఏదిరా అని మనం అడిగి జచ్చేమా వాడిచ్చి జచ్చాడా. చిన్న దయిపాయె. ఏదిరా అని అడిగితే మనం నూగింజకి నాలిక జాపే దరిద్రులం అయిపోతాం. అడక్కపోతే ఆ మాటేనా ఉందా. మళ్లీ అప్పకొచ్చినపుడు నీ పాతబాకీ అణా పైసల్తో పారెశా కావాలంటే చిఠా జూసుకో అంటాడు. పదుచ్చుకున్నవాడు అందులో రెండుకో మూడుకో నామంబెడతాడు. ఇదీ మనకి దక్కేవడ్డీ.

* * *

ముసలాడు పొద్దున్నే కూచోబెట్టి ప్రాణం తోడేశాడనుకు నేవు. ఊరికేలోకమ్మీద సంగతెప్పాను. నీ జతగాడు మంచివాడే కావచ్చు. కాని సంగతదీ. బాకీ తీర్చేటప్పుడు డబ్బు విదల్చడానికి ఓపట్టాన ప్రాణం వొప్పదు. ఇదన్నా డబ్బు ఉంటే గింటే మాట. అసలు చేతికే డబ్బు రాబోతే ఇంకెంత అవస్థో చూసుకో.

ఇంతకీ ఏడుకొండలు చెంచయ్య దగ్గిర బాకీ ఎలా వసూల్జేశాడంటావు? అన్నాడు మునసబుగారు.

ఏమో తెలీదే నాన్నా అన్నాడు గుర్నాధం.

ఆలోచించి చూడు.

నాకు తెలీదే. నీకు దెల్సా?

నాకూ తెలీదు. అసలు వాడు వసూలే చెయ్యలేదు. ఏడుకొండలు అవసరాన్నిబట్టి, 'నే నెరిగిన పెద్దమనిషి దగ్గిర ఋణమిప్పిస్తానుపట్టు' అంటూ, మూడోమనిషి ద్వారా ఐదొందలు నూటికి నెలకి రూపాయ వడ్డీమీద నోటు రాయించుకు ఇప్పించాడు చెంచయ్య. నోటు మాటవరసకే అన్నాడు. వడ్డీ నేను సర్దేస్తాలే అని మాటవరస కన్నాడు. ఏడుకొండలికి తను బాకీ ఉన్నది అలా ఫిరాయించేస్తానికూడా మాటవరసకే అన్నాడు. ఏడాది తిరిగేసరికి, కోర్టునుంచి సమన్లొచ్చాయి. నోటువరసమూలంగా. ఏడుకొండలు రాద్ధాంతం చేసి, నువ్వే పోయిచ్చుకో అన్నాడు చెంచయ్యని. నాకేం పట్టె మస్యా, నే నిబ్బామ్మద్ద నముకున్నావా పోవోస్ నీకన్నా మొనగాళ్ళని చూశాం అని గసిరి పారేశాడు చెంచయ్య.

ఏడుకొండలు మాట అలా తూలకపోతే తాను సర్దేవాడేనట. చివరకి ఎక్సపార్టీ డిక్రీ అయిపోయింది దావా. అమీను కుమాస్తా నిలబడేసరికి అనూమినూ అనకుండా ఐదొందల అరవై కరుకులూ, కోరటు ఖర్చులూ, పైగా అమీనుగారి ముడుపూ చెల్లించుకున్నాడు. తరవాత ఏడుకొండలు మళ్ళీ మనిషవలేదు.

మరి నువ్వు సాక్ష్యం ఇవ్వలేదా? ఇలా ఏడుకొండలు చెంచయ్యకి బదులివ్వగా చూశావూ-అని గుర్నాధం తండ్రిని అడగలేదు.

అడిగినా, చెంచయ్య ఆ బాకీ తీర్చలేదనడానికి మటుకు సాక్ష్యమేముందిటా అని తండ్రి అంటాడని అతనికి తెలుసు.


ఇలాటి ప్రశ్నలు అడగరానివని కూడా లోగడ ఇలాటి ప్రశ్న వచ్చినపుడు ఆయన చెప్పాడు. ఎందుకో ముందు ముందు నీకే తెలుస్తాయిలే అన్నాడు.

* * *

సరే నాన్నా వాణ్ణోసారి అడిగొస్తాను. మళ్ళీ బాకీ తీర్చడానికి నీకు డబ్బెక్కడినుంచి వస్తుందీ, ఎంతివస్తుందీ అని కనుక్కుంటాను. వాడిచేతి కెంతొస్తుందంటే, అందులో సగమివ్వచ్చునేమో అప్పుడు బాకీతీర్చడానికి ఆట్టేబాధగా ఉండదుగదా అన్నాడు గుర్నాధం.

నీ యిష్టం. నాదేముంది అన్నాడు మునసబుగారు.

(పై వారం ఋణానుబంధం)



# ఋణానంద లహరి

ముళ్లపూడి వెంకటరమణ

సుబ్బన్న అప్పారావు కథను ఆపి బుస్సురని నిట్టూర్చాడు.

చీమల సింహాద్రి కళ్లు పెద్దవిచేసి చూసి, ఏమయ్యా విచారిస్తున్నావు, చివరకి అప్పారావుకి ఒర్నానం ఆ అప్పు కొస్తా ఇచ్చేస్తాడని బాగా ఉందా అన్నాడు.

నాగలక్ష్మి విసుక్కుంది.

సుబ్బన్న మొగలి పొదల మీదనుంచి వచ్చిన గాలిమటుకు ఆల్పాహారం చేసి మిగతాది నాజూగ్గావదిలేసి, స్థిమితపడినవాడు.

అబ్బే మీకేం. చల్లగా కుటుం చప్పుడు కాకుండా మా పుటలో దూరి కూచుని, పుట్టని అప్పెడతావా అని బేరాలు పోతారు. అప్పట్టడం ఎంత ముప్పో మీకేం తెలిసేను. చీవంతి చింత లేదు. తీసుకునేవాడికి ఇచ్చేవాడి బాధ బోనపడే దెలా? అన్నాడు సుబ్బన్న.

సింహాద్రి చిన్నబుచ్చుకున్నాడు. అబ్బే సుబ్బన్నా అదే పనిగా అప్పులు చెయ్యడం మాకేం సరదా కాదు. అసలు తీరికా లేదు. ఇవాళ మీరు ఇవ్వారుగదా అని మేము తీర్చకపోము; తీర్చాంగదా అని అదేపనిగా అడగనూ అడగము. అడిగినకొద్దీ ఇస్తున్నారని రేటు నానాటికీ పెంచనూ పెంచము. అప్పుడు, అప్పడి కథలా అసలుకే మోసం వస్తుందని తెలుసు.

అప్పడి కథేమిటి? అసలుకే మోసం ఏమొచ్చె అంది నాగలక్ష్మి.

తా నెరిగిన తాళిపత్ర గ్రంథాలలోని అప్పడి కథను అప్పుడు సింహాద్రి ఇలా చెప్పాడు:

పూర్వకాలము అప్పడని ఒక డుండెను. ఇద్దరు ఉన్నుటకు విలు లేకనే వక్కడు వుండెను. వానికి డబ్బుగల స్నేహితుడు గలడూ. అందువల్ల డబ్బు లేదూ. అందువలన స్నేహితుడు అప్పడికి మొహమాటలు చే ప్రతిదినమూ వక వరహా బగులు ఇచ్చుచుండెనూ. ఇట్లుండగా వక దినమున అప్పడు ఇట్లాలోచించెనూ. వీడు నాకు రోజురోజూ వః వరహా యిస్తూ వుంటాడుగదా. వక్కసారే వంద ఎందుకు అడగగాదూ. వీడు ఇవ్వాగాదూ. ఇట్లా యోచించి అట్లా అప్పడు, మిత్రుడిని వక రోజున వక్కసారిగా వంద వరహాలు అడిగెనూ. వాడు వెంటనే నావద్ద అంత డబ్బు లేదుగదా ఏమి చేయుదునూ అని యోచించి, ఒరీ అప్పడూ నావద్ద లేదు అని చెప్పివేసెను. మొహమాటమూ పోయింది గావున మనాడు కూడా వక వరహా యివ్వలేదూ...అని కథ ముగించాడు చీమల సింహాద్రి ఆయాసపడుతూ.

ఆ దారిన పోతున్న బాటు, సుబ్బన్నకి దూరంగా ఆగి పకపక నవ్వింది. సింహాద్రి గారు. మన కథలనే మనుష్యులమీద అల్లి తమాషాగా చెబుతున్నారు అని తమాషాగా నవ్వి, నాగలక్ష్మి బుస్సుమ నేసరికి తుర్రున పారిపోయింది.

ఔను దురాశ దుఃఖానికిచేటు అన్నాడు సుబ్బన్న. పూర్వమొక్క ఋణానన్ద భక్తు ఇలాగే తిరిగి తిరిగి ఎక్కడో ఒకచోట ఒక మాడ అప్పు తెచ్చుకుని మూడు ఝాముల వేళ ఇంటికి పోతూ, రాజవీధి మొగలో దూరంగా ఋణాశనుడనేవాడినీ, వాడి మొహాన్నీ చూసివాడికికూడా అనాడూ ఓమాడ దొరికి ఉంటుందని, తను తన ఇంటి బాకీను మరొక్కసారి ఏకరువు పెడితే ఋణాశనుడి కొండిలో ఉండగల మాడలో సగబాలు అప్పు సంపాదిస్తే, మర్నాడు తనకి వేతనం రాగానే తీర్చిపారెయ్యొచ్చుని ఆశపడి పని మల్లె ఋణాశనుడికి ఎదురేగి పలకరించి తిన పాచిక వేయబోయాడు. అవగానే, ఈపోయినం పనిగట్టిన ఋణాశనుడు ఇతనికన్న ధాటిగా దుఃఖించి, తాను ఇవ్వకపోవడమేకాక, ఋణానభుక్కు కొండిన వున్న మాడా కూడా అప్పుగావడేసి పుచ్చుకు తన దారిన పోయాడు. అన్నాడు సుబ్బన్న.

ఈ కథ లాలకించిన చెట్టుమీద కాకి మటుకు కావు కేక పెట్టి, అయితే ఓ గాక, మహా చక్కటి నీతి కథలు గదా. సుబ్బన్నగారూ మీకేం అనుకోకండి గాని, నామాట విని మీ పుట్టని అప్పివ్వండి. మళ్లీ వాళ్లు కాళీ చేసిచ్చేస్తారు అని ఊరుకుంది.

చీమలూ పాములూ పైకి చూసి నవ్వుకున్నాయి. ఒకటి రెండు జాలిగాకూడా చూశాయి.

కాకరాజా! నీమాటే కాక పూహకూడా మంచిది కాదు. అలా పరాయి గొడవల్లో కలగచేసుకోరాదు. నువ్వే చిక్కుల్లో ఇరుక్కుంటావు ఋణకేతుడులా జాగ్రత్త అంది నాగలక్ష్మి వెటకారంగా.

ఎవరా ఋణకేతుడు? అన్నాడు సుబ్బన్న భార్య వంక చూసి.

నాగలక్ష్మి ఆ కథ చెప్పింది. పూర్వము ఋణశ్రవణుడు అనేవాడొకనాడు ధనస్వామి అనే శ్రేష్ఠిని అప్పడగబోయాడు: ధనస్వామి లేదంటున్నాడు. ఇతను ఇవ్వమంటున్నాడు. దారినిపోయే ఇంధనస్వామి వీరి తగాయిదా చూసి పలకరించి ఏమయ్యా మా ఋణస్వామి మహా యోగ్యుడు గదయ్యా బుద్ధిమంతుడు గదయ్యా. అతనికి అప్పివ్వడానికి సందేహమేల అన్నాడు నవ్వుతూ.

ధనస్వామి కోపగించుకుని నేవలా కళ్ళు మూసుకుని అప్పు లివ్వలేను అంత నమ్మకం ఉంటే నువ్వే ఇవ్వరాదా అన్నాడు. ఓ. ఎందుకివ్వనూ అనేగాడు ఇంధనస్వామి కళ్లు మూసుకునే అని తెరవగానే కటుక్కన నాలిక్కరచుకుని, అదీ, అప్పుడే ఆదారిన అమ్మొచ్చిన గంపలో పచ్చి వెలక్కాయా కలిపి మింగేసి కళ్లు మిటకరించి, చేతిపైతే డబ్బు లేదుగానీ అని-సాగదీశాడు.

దానికేముంది. నీకక్కావాలంటే నేను అప్పిస్తాను. నిన్ను నమ్మగలనుగా అంటూ ధనస్వామి ఇంధనస్వామికి అప్పిచ్చాడు. గత్యంతరంలేక ఇంధనస్వామి దానిని ఋణకేతుడి చేతుల్లో తగలేశాడు. అది ఇంకమళ్ళీ రాదని, సలహా యిచ్చేముందే తనకు తెలుసు కాబట్టి ఇంటికెళ్లూనేఅంగరఖావిప్పి భోగున ఓ యేడుపు ఏడిచి ఊరుకున్నాడు. కాబట్టి ఓ కాకరాజా ఖబర్దార్ చెట్టుమీది నీ గూటికే మోసం రాగలదు అంది నాగలక్ష్మి.

కాకరాజు భార్య కంగారుపడి కావురు బావురని ఏడ్చి నాగలక్ష్మిని బతిమాలుకుంది. నా తల్లి తల్లి. పిల్లలవాళ్ళం. అలాంటిపనులు చెయ్యకండి అంది. అని, ముకుడిడొక్క

# ★ ఋణానందలహరి ★

లో రెక్కల్తో పొడిచింది. రెక్కాడితేగాని డొక్కాడని వాళ్ళం మనకీ రభసలేల ? నీవు పోయి పిల్లలకి మేత పట్రాకుండా కొకమ్మ కబుర్లూ నువ్వూను అని మందలించింది.

తరవాత నిశ్శబ్దం, ఓ రెండు నిముషాల పేపు గంభీరంగా ఉపన్యసించింది.

ఇంతకీ ఏమంటారు పుట్ట శాళీచేస్తారా లేదా అంది నాగలక్ష్మి కర్కశంగా.

చిత్తం తమరలా అంటే ఎలా. శాళీ చెయ్యాలనా, లక్షలకొద్ది ఉన్నాం కాబట్టి వ్యవధి పడుతుంది. ఈలోగా మీరుతొందర పడితే కుట్టి చంపేస్తాం. గాన గ్రహించ గలరు అన్నాడు సింహాద్రి.

కాపోయినా, పదికాలాలు మనకిఅప్పిస్తే వీళ్ళపుట్ట మునుగుతుందా. నిజంగానే రేపు వరదలొచ్చి పుట్ట కొట్టుకుపోతే ఏంగాను ఋణ తిలకుడి డబ్బులా అదో కుర్రచీను.

ఏమా కథఅని ఎవరూ అడగలేదు. అందు కని తనే చెప్పేసింది. ఋణతిలకు డనువాడు తనదగ్గిర డబ్బుని అంతా అప్పు లడుగుతారని భయపడి పెరట్లో గోతిలో దాచుకోగా, దానిని దొంగలెత్తుకుపోగా మర్నాడు వా శేసుకుంటుండగా, వాడిని క్రితంరోజునే అప్పడిగి లేదనిపించుకున్న అప్పన్నవచ్చి పకపకనవ్వి ఓరీ నువ్వు నాకు నిన్న అప్పు ఇచ్చిఉండినట్లయితే దొంగతనం జరిగినా నీ డబ్బంతా నేను అచ్చుకొనే వాడినిగదాఅని పకపక నవ్వి వెళ్ళిపోయాడు. అని ఒక్క గుక్కలో కథముగించి అమ్మయ్య అయి పోయింది అందా కుర్రచీను.

సింహాద్రి వాత్సల్యంతో, కొంచెం ఓరిమి వటించి, మరీ నవ్వి, పిల్లవాడు చెప్పింది నిజమే. నా పాతజన్మల్లో ఓసారి ఒక డిలాగే ఊరిమీద బందిపోట్లు రేపో మాపో పడుతున్నారని తెలిసి తక్షణం, తనడబ్బుని

> **తృణానందలహరి**
>
> రామూ : "ఏ రా గోపీ ఎప్పుడూ స్నానమైనా చేయ వేరా."
>
> గోపీ : "ఘోరం. ఘోరం. స్నాన మేమిట్రా."
>
> రామూ : 'స్నానం ఘోర మేమిటి నీమొహం."
>
> గోపీ : మొన్న ఒక హిందీ సినిమాలో హీరోయిన్ స్నాన ఘట్టంలో హాలు హాలూ 'ఘోరం ఘోరం' అంటూ ఒకటే గోల!"

అడిగినవాడికీ అడగనివాడికీ కూడా అప్పు లిచ్చేసి ఋణపత్రాలు రాయించుకుని అవి ఓ పెట్టెలో భద్రపరుచుకు కూర్చున్నాడు. మూడోనాడు దొంగలు రానేవచ్చారు. దోపిడీ చెయ్యనేచేశారు. నాలుగోనాడు నా మిత్రుడు ఉప్పొంగిపోతూ ఊరేగి, నా బాకీలు తీర్చండిఅని రభసచేశాడు. దొంగలు కొల్లగొట్టారు. ఎక్కడ తెమ్మన్నావు అని వాళ్ళంతా మొత్తుకున్నారు. ఆమాట న్యాయాధికారికి చెప్పకోండి నేను అభి యోగం తెస్తున్నా మీమీద అంటూ,అతడు ఉత్సాహంగాఇంటికెళ్ళిఋణపత్రాలు తీసు కోబోయాడు. అని సింహాద్రి ఆగాడు. కాబట్టి అప్పులు ముప్పులు నివారించే శ్రీరామరక్షలు గదా అన్నాడు.

అలాగేం ? ఆతరవాతకథ నాకు తెలీ దనుకున్నావా అంది నాగలక్ష్మి వెట కారంగా ... సుబ్బన్న ఆమెవంక కుతూ హలంతో చూశాడు.


గుర్తులేదూ. నువ్వే ఆజన్మలో ఈ పని చేసినవాడివి. తీరా ఆరోజున నువ్వు ఋణ పత్రాలు చూడబోయేసరికి అవిలేవు బంది పోటు దొంగలు దోపిడీ హడావుడిలో నీ యిల్లూ కొల్లగొట్టి, ఋణపత్రాల పెట్టెనూ సి అందులో డబ్బుంటుందని పొరబడి అది పట్టుకుపోయారుగదా. అందుకే నువ్వు కోర్టు కెళ్ళలేకపోయావు. అప్పులివ్వకుండా ఉంటే, అయ్యో నాడబ్బు దోచుకుపోయా రు అని అందరితో పాటు సమానంగా ఉత్సా హంగా ఏడ్చి, ఎవరిదగ్గరేనా సాయం సంపా యించేవాడివి. అప్పులివ్వడంవల్ల ఆఖరికి ఆ యేడుపుకికూడా సదుపాయం లేకపోయింది. అంచేత ఇపుడు ఈ పుట్టా యివ్వద్దు. కూలి పోతే హాయిగా ఏడుద్దాం అంది నాగలక్ష్మి.

—(ఇంకావుంది)



# ఋణానంద లహరి

**ముళ్ళపూడి వెంకటరమణ**



మీరు ఇలా హఠాత్తుగా కాదంటే ఎలా? మీరు కాదనరన్న ఆశతో మేము ఇంగులో దిగాం కదా మూడుపూటలు గడువివ్వండి ఖాళీ చేస్తాము అన్నాడు సింహాద్రి.

సుబ్బన్న మందహాసం చేశాడు. అప్పు దొరుకుతుందన్న ఊహతో గాలిపుట్టలు కట్టుకోడం చాలా పొరబాటు—ఐదారు జన్మల తరవాత నువ్వు గాలిమేడ కట్టబోయి నావు అన్నాడు.

సింహాద్రి గుండె గతుక్కుమంది. నేనింకా ఐదారు జన్మలెత్తాలా?

ఐదారేం ఖర్మ...జన్మజన్మాల ప్రాప్తో వస్తు పగుబాటై,ఇచ్చి పుచ్చుకోడాలు తీరిజా సరిపడేదాకా ఇశేసని.

ఐతే అప్పుడు నేనేం చేస్తాను? ఏమవు తుందీ అన్నాడు సింహాద్రి.

అవడానికేముంది.నీదగ్గిర మామూలుగానే డబ్బుంటుంది. ఇప్పటిలాగానే అప్పుడూ అప్పులూ చేస్తూ ఉంటావు అప్పుడు, ఓరోజున గబగబా అప్పులన్నీ తీర్చి అవతల పారెయ్యడమే కాక, అప్పులవాళ్ళందరి మొహాలూ బద్దలయేలా డబ్బు విసిరికొట్టి, వాళ్ళకి ఎగురప్పులుకూడా యిచ్చి ఏడి పించేటంత ధనికుడివి కావాలన్న గురాశ కొద్దీ ఒరోజు పొద్దున్నే మంచిమాట చేసు కుని, చిన్న లక్షాధికారింటికి వెళ్ళి ఐదొం దలు అప్పుతీసుకుని, పేద్ద కోటీశ్వర్యు డింటికి బయలుదేరుతావు. ఓ షిర్లాగారింటికి వెళ్ళి వేలగులు అడగాలని వెళ్తూవుంటావు. ఆ రోజున షిర్లాగారు కారు వచ్చేక పరదాకి రిక్షామీద కొంచెం దూరం వెళ్తారు. రిక్షాకి కూలి ఐదొందలివ్వడానికి చిల్లరలేక లక్షరూపాయల నోటుకి చిల్లర దొరక్క వాట్ అనుకుంటూ వుంటారు. చేంజి నాదగ్గరుందని అందాకా ఆ పక్కనేఉన్న నువ్వు ఆ డబ్బులిచ్చి రిక్షాని పంపిస్తావు. అనక ఆ గాన నీ ఫ్రెండయిపోయి, ఎప్పుడేనా లక్షా కోటే ఇబ్బందయితే మొహమాట పడకు పుచ్చుకో అంటారు. అంటూ ఓకోటిస్తాడు ఇంకోటిచ్చుకుంటావు నువ్వు. గంటసేపటో అప్పుతీరుస్తానంటావు.ఆ రెండుకోట్లూ ఇలా ఆ గంటా పట్టుకు నేసరికి ఊళ్ళో పలుకుబడి దారుణంగాపెరిగిపోయి పెద్ద డబ్బు-గాడీలో పడిపోతావు.అప్పుడు ఖంగారులో షిర్లాగారి నీదగ్గిర సదీ పగకా బతులు అప్పు తీసు కుంటాడు కూడా.

ఈ విసంగా ఆలోచించుకుంటూ నే ఓపక్క అప్పులవాళ్ళకు అంకకుండా, వాన చినుకులమధ్య సహదేవుడు గుర్రం తోలినటు నీ చేతిలో డబ్బు పట్టుకు వెళ్తూవుంటావు. అయితే నీ కల్పతాక పన్ని వేశానికి వచ్చే సరికి, ఆకలంలో నీచేత డబ్బును ఏ షిర్లావో అడిగాడనుకుని అందించబోయినటు పట్టు కుంటావు. అప్పుడు ఎక్కడించో అప్పారావు వచ్చి రెండొందలు చేబదులు తీసు కుని,నీదగ్గిర డబ్బుందని గాలిలో ఊదేవరకూ అప్పులవాళు వడగళ్ళలావచ్చిపడి ఉన్నది ఊడ్చుక పోతారు.

ఓ సింహాద్రి! ఇప్పుడూ అబుద్ధే ప్రదర్శించి దొరకబోయే అప్పును నమ్ముకుని నాపుట్టలో ప్రవేశించావు. గాన తెలుపడమైనది అని సుబ్బన్న ఊరుకున్నాడు.

సింహాద్రి తెల్లబోయి తేరుకుని సహా బాసు. ఔనుగాని, సుబ్బన్నా నీకెలా తెలుసు ఇవన్నీ, ఈ జన్మలూ ధరాయింపులూ కథా కమామిషూనూ? అన్నాడు

నీవు నేర్పిన విద్యయే అన్నాడు సుబ్బన్న వినమ్రత ఉట్టిపడేలా.

నాగలక్ష్మికి ఈ వరస చూశగా ఒళ్లుమండింది. బావుంది నీవినయం నువ్వూ. అనక కథయ్యేటప్పుడు అంతాకలిసి ఫొటోగ్రాఫు దిగుదురుగాని గాని, ముందరవాళ్ళని లేవగొట్టు అంది ధరతో.

ఒనడికొరుచీను, గొంతుసవరించుకుని కలగ జేసుకుంది. అయ్యా సుబ్బన్నగారూ. అలా చెప్పడుమాటలు వినరాదు చెడేరు పూర్వ కురపల్లో రామయ్య అని రైతు ఉండే వాడు. ఓమాయదారి మారయ్యకి ఓనాలు గొందలు అప్పివ్వడానికి వడిగట్టి మర్నాగు పంచాయితీ దగ్గరకొస్తే కాయితం రాసుకు నగదుపుచ్చుగుందుగాని దమ్మన్నాడు. మార య్య అప్పులు తీర్చడని భయపడ్డ నలుగురు గుర్నార్గులు ఇది తెలిసి పంచాయితీ అఫీసు అరుగుముందు రామయ్య ఒక్కడూ కూర్చుని ఉండగా చూసి కొంచెం అసింటా కూర్చుని, ఈవూళ్ళో ఎవడో వెర్రివెంగళాయ మారయ్యాని నమ్మి అప్పిడుతున్నాట్ట అంతకన్న డబ్బుని గొయితీసి కప్పెట్టుకోరాదూ అని వినిపించేలా రామయ్యకి వినపడేలా అనుకుని లేచి చక్కా పోయారట్ట. వరసగా ఇలా నలుగురు అనుకునేవరకు రామయ్యకు మతిచెడి, ఏమో ఈ మారయ్యకి అప్పివ్వడం మంచిది కాదేమో ననుకుని అతను రాగానే నేనివ్వనని చెప్పి లేచిపోయాట్ట. అప్పుడు ఊరి వారూ మునసబూ అంతా సంతోషించార్ట. రామయ్యకి గొప్ప ప్రమాదం తప్పింది-చెప్పుడుమాటలు వినడంవల్లనే గదా అహా! అను కున్నారుట...

సీమ హఠాత్తుగా కథ ఆపేసి చుట్టూ మాసింది. మిగతా సీమలన్నీ తినకేసి భయంకరంగా చూస్తున్నాయి. నాగలక్ష్మి, సుబ్బన్న విరగబడి నవ్వుతున్నారు.

సీమ నాలిక్కరచుకుంది.ఓహో తప్పుకథ చెప్పాను కాబోలు. లేదా కథ తప్పు చెప్పి వుంటాను. పొరబాటు అంది.

కథేకాదు, నువ్వు మాటాడడమే పొరబాటు. అసలు నువ్వే పెద్ద పొరబాటు అన్నాడు సింహాద్రి.

సుబ్బన్నా నాగలక్ష్మీ ఇహ లాభంలేదని కూడబలుక్కుని పడగలు దింపి పుట్టమీదికి బయలేరబోయారు. చీమలన్నీ,వాటిభాషలో హాహాకారాలు చేశాయి. అంతలో చూస్తూ ఉండగా సుబ్బన్నకి కొంచెం ఎదరగా ఓ పెద్ద తేగ నీడపడి, ముంగుగా సాగిపోయింది బాబోయి అంది నాగలక్ష్మి పైకి చూసి.

అప్పులవాడులా వుంది అన్నాడు చీమల సింహాద్రి నవ్వుతూ.

సుబ్బన్న మాటాడలేదు. నాగలక్ష్మిని వెంటేసుకుని పక్కనే ఉన్న పొదలోదూరి కూర్చున్నాడు. ఇప్పుడు గనక చీమలన్నీ ఇక తలికొచ్చేస్తే, అది పైనించి చూసి, ఇక్కడేదో ఫలహారం ఉందని కిందకి దిగుతుంది అంది. నాగలక్ష్మి మాటాడలేదు.

అయ్యా సుబ్బన్నగారూ మీరు చాలా అద్భుతమైన నికుంజంలో ప్రవేశించారు. అదృష్టవంతులు. ఇప్పుడప్పుడే షికారు వెళ్లరు కాబట్టి అప్పారావు కథ ముగించేస్తారా? అతనికి మునసబుగారు అప్పిచ్చినట్టా లేనట్టా అన్నాడు సింహాద్రి.

పొద మాట్లాడలేదు.

పోన్లెండి మీరు చెప్పకపోతే ఆ కథేదో మిగతాది నేచెబుతా పట్టండి అన్నాడు అన్నాడు.

# ★ బుకానందలహరి ★

ఆ విధంగా అప్పారావుకు బాకీ తీర్చసత్తా ఉందో లేదో కనుక్కొన్నాక తానని త్ర దమార్ద గుర్నాధం కదలగానే, మునసబుగారు కూడా లేచి అగరా అబ్బీ నే నూ వ స్తా. అటేపే పనుంది, అంటూ వెంట బయల్దేరారు.

ఈ విధంగా వారు వెళ్తుండగా, గజ్జెల గుర్రమంటి ఓ చిన్నది. కడవ చంకన బెట్టినది వయ్యారంగా పోతూ ఎదురయే సరికి, అదృష్ట వశాత్తు గుర్నాధానికి ఎరిగిన మనిషి పాకను తటస్థపడగా, నువ్వు పద నా న్నా

అంటూ ఒక్క డుగు ఆగాడు గుర్నాధం. ఈలోగా నాలుగు అడుగులు ముందుకువేసి వీధి మలుపు తిరిగి శివాలయం చేరబోయే సరికి మునసబు గారికి సుబ్బారావు అని ఒక ఋణ గృహీత కనుపించాడు. అతడు ఆయనకు ఏదో ంవలు ఇవ్వాలి. నిన్ననో మొన్ననో ఇస్త పెడతానన్నాడు. సరే ఇతగాడిస్తే, తను పుత్రుని మిత్రుడికి ఈ పైకం ఇలాగే ఫిరాయించేయొచ్చునని ముచ్చటపడి మునసబు

# సహకారంలో ఉన్న చమత్కారం

స్వయం సహాయం, పరస్పర సహకారంవలన ఎంతటి పనులయినా ఎలా అవలీలగా సాధించుకోవచ్చునో ఉత్తర ప్రదేశ్‌లోని సెహానీ గ్రామ మహిళలు ఋజువుచేశారు. తమ ఇళ్లకు చేరువగా ఒక బావి ఉంటే వీలుగా ఉంటుందని వారు ఎన్నాళ్లనుంచో అనుకుంటున్నారు. అది అంత తేలికగా సాధ్యపడేదికాదని మగవారు మాట్లాడకుండా ఊరుకున్నారు.

ఒకరికొకరు సహాయంగా కృషిచేస్తే, తప్పకుండా సాధించవచ్చునని తోచింది స్త్రీలకు. అంతే, నలుగురు స్త్రీలు నడుంకట్టి బావి త్రవ్వడం ఆరంభించారు. నమ్మండి, అరవై అడుగుల లోతుకు త్రవ్వారు, నీరు పడింది!

పొరుగు గ్రామాలవారు కూడా ఈ ఉత్సాహాన్ని ఊతగా తీసుకుని కృషిచేస్తున్నారంటే, అందులో ఆశ్చర్య మేముంది!



సహకార యత్నంవలన మనకు సర్వ సౌకర్యాలూ సమకూరడమే కాక, జాతి సంక్షేమం కూడా సాధ్య పడుతుంది. తద్వారా దేశకల్యాణం త్వరితంగా సిద్ధిస్తుంది.

ప్రణాళికకు సహకారమివ్వండి

మీ మేలుకు మీరు కృషిచేయండి!

గారు అతనిదరి చేరబోయారు.

వారిని చూడగానే అప్పారావుకు గుండె గుభేలుమంది అయితే అతను ఉపాయాలపుట్ట కాబట్టి, కర్తవ్యాలు ఎరిగినవాడు కాబట్టి ఆ దారినే బడికి పోతున్న పిల్లల్ని చూసి అందులో ఒకణ్ణి ఆప్యాయంగా ఎత్తుకు ముద్దాడబోయాడు.

వాడు మా వాడు కాడు అన్నారు మునసబుగారు చిరునవ్వి.

అప్పారావు ఆ పిల్లణ్ణి పడేసి మందలో ఇంకోణ్ణి ఎత్తుకుని ముద్దాడి ఆయన వంక చూశాడు.

వీడూ కాడు అన్నాయి మునసబుగారి చూపులు వెంటనే అప్పారావు వాణ్ణి పారేసి ఇంకోణ్ణి తీసి ముద్దాడే ముందు ప్రశ్నార్థకంగా చూశాడు.

వద్దు అన్నాయి మునసబుగారి చూపులు.

అప్పారావు ఖంగారుగా ఇంకో పిల్లడిని ఏరి ఎత్తుకోబోగా నాకు ఆ వయసు చిన్న పిల్లలు లేరు అన్నాడు మునసబుగారు నవ్వి.

చిత్తం. ఏ వయసులో ఉంటారండి సుమారు అన్నాడు అప్పారావు వినయం నటించి.

పాతికేళ్లు.

అబ్బా. చాలా బరువుంటాడాండి? అన్నాడు అప్పారావు బిక్కమొహంతో.

నీకన్న ఫరవాలేదు. వెధవాయి తిండి పనిలేక అలా వున్నాడుగాని, మా వంశంలో వాడే అర్భకుడు. అయినా నువ్విపుడు వాణ్ణెత్తుకోడం నాకిష్టం లేదు నేనొప్పుకున్నా వాడికి ఇష్టం వుండదు. వాడి పెళ్లాం నవ్వుతుందని భయం అన్నారు మునసబుగారు పుసుక్కున నవ్వి.

అప్పారావు ఫెళ ఫెళ నవ్వేసి, విరగబడి లేచి, భలేవారండీ మీరు. రెళ్ళింతసరసులూ చూటానికలా వున్నారుగాని అని ముడేసుకుపోయాడు.

అది సరేగాని సుబ్బారావూ మూణ్ణాళ్ళ క్రితమే పైకంజమచేస్తానన్నావూ ఇదే మన్నా బాగుందా అన్నారు మునసబుగారు.

మరేండి ఏంబావుంది. మహాపిడిసినట్టుంది చాలా తప్పు కాదు? ఆమాటే నేను మా జతగాడికి చెబుతున్నా ఒరేయ్ అవతల పెద్ద మనిషితో మాటరోయ్ మరోటి కాదురోయ్ డబ్బు ఇచ్చి తీరాలి అని చివాట్లేస్తున్నా. ఈపూట తప్పకుండా ఇస్తున్నాడు రాగానే మీకు ఫిరాయించేస్తా అన్నాడు అప్పారావు.

నేనేనా దాన్ని పాతరేసి దాచబోయ్యేది లేదు. నువ్విలా ఇచ్చావో నేనలా మరొకరికి ఫిరాయించేస్తా. మా పల్లెడి జతగాడికి పాపం అర్జెంటుగా కావాలిట అన్నాడు మునసబుగారు

అప్పారావు గుండె తంగున ఆగిపోయింది. అంతలో అల్లంత దూరాన సుర్నాథాన్ని చూడగానే మళ్లీ గబగబ కొట్టుకుంది.

సుబ్బారావు వాడేనోయ్ మా పిల్లాడూ అన్నారు మునసబుగారు.

చిత్తం వాడే మా జతగాడు అన్నాడు అప్పారావు,

హల్లో అప్పారావ్ సారీ లేటైంది అన్నాడు సుర్నాధం.

వేళకొచ్చావురా! అన్నాడు అప్పారావు నీ పేరు సుబ్బారావుగాదటోయ్ అన్నారు మునసబుగారు అనుమానంగా.

అప్పారావు చెడ్డబటాణీ నమిలిన వేదాంతిలా నవ్వి వాకే జి నేనేమ్‌పార్. పేరులో నేముంది అన్నాడు వినయంగా.

* * *

పదినిమిషాలు కిందామీదా పడ్డాక మునసబుగారు ఫెళ పెళ నవ్వి భలేవాడివయ్యా నీకు నిజంగా ఐదొందలూ పూరికే యిచ్చినా తప్పులేదు అన్నారు.

చిత్తం మీదయ సుర్నాధం! నువ్విస్తానన్న అయిదొందలూ ఇస్తే, మీ నాన్నగారికి బాకీ తీర్చేస్తానుమరి. పెద్దమనిషితో మాటా మరోటా అన్నాడు.

ఇంక మళ్ళీ వాడు ఇచ్చేదేముందిలే. వాడిచ్చినట్టేననుకో అన్నారు మునసబుగారు.

చిత్తం. అయితే వీడిచ్చింది మీకు నేనిచ్చినట్టేననుకోండి. ముందర మీబాకీ ఫయిసలయిందిగదా. అమ్మయ్యా. గుండెలమీద రాయిదిగినట్టయింది అదేవిటో ఆరాయిలేపోతే నాకు నిద్రపట్టదు అన్నాడు అప్పారావు.

రాస్కెల్ మా నాన్నకే వేశావటోయ్ టోపీ నాకు తెలీకుండా మా నాన్న దగ్గిర ఎలా పుచ్చుకున్నావూ అన్నాడు సుర్నాధం.

బావుంది నీకు తెలీకుండా నీదగ్గిర తీసుకోగాలేంది మీనాన్నదగ్గిర తీసుకోడం విశేషమా. నీకసలు వివ్యాకం తెలీదు.

అలా చెప్పు నాయనా అన్నారు మునసబుగారు.

చెబుతానండి. ఇంకో పోల్డు చెబుతాను. గాని మీరిందాక మాటన్నారు చూడండి... అసే ఐదొందలు ఊరికే ఇచ్చినా ఫర్వాలేదనలేదా? అది ఇచ్చేస్తే బాగుంటుంది. ఆడినమాట తప్పని వారు. పైగా శివాలయం, పైన అన్ని దేవతలూ సాక్షులు. అనవసరంగా ఋణానికి పడి ఇదవడం, నాకు బాకీ ఉన్నారన్న బెంగతో రాత్రిళ్ళు నిద్రపట్టక ఇదవడం మంచిది కాదు. అన్నాడు అప్పారావు.

ఏడిశావు పోడి తెలిసి నువ్వాడు అన పోయాడు సుర్నాధం.

పుత్రాడు మంచి చమత్కారి. ఉండాల్సినవాడు. అలాగే లేవయ్యా. నాలుగు రోజులు ఆగు, చేతికి డబ్బురాగానే నీ బాకీ జమకడతాను. అన్నారు మునసబుగారు.

చిత్తం నేను ఎల్లుండి ఊరికెళుతున్నాను. ఈలోగా ఇచ్చెయ్యండి. ఒకవేళ డబ్బు రెడీ కాపోతే, కరణంగారు నన్నారుగుదురు. వారితో చెప్పి వరుమంటాను. తరవాత మీరూ మీరూ చూసుకుందురుగాని...... లేదు లె సుకున్నాధం! మీ నాన్నగారు ఐదొందలు ఇవ్వగానే మళ్ళీ నీది నీకిస్తా గాని ఓ అర్ధణా డబ్బు లిలా పారెయ్! శోషొస్తోంది సోడా తాగాలి......

* * *

అంటూ కథ ముగించాడు చీమల సింహాద్రి. కాబట్టి ఓ సుబ్బన్నా...

అంటూ హఠాత్తుగా నేలమీద తేగనీసి కవబవేసరికి గబుక్కున పుట్టలో దూరిపోయాడు.

ఉత్తరక్షణంలో, ఇదేమిటే! చీమకి తేగలంటే భయమేల అనుకుని, తన శరీరం చూసుకుని గతుక్కుమన్నాడు.

చుట్టూ చూసి ఇంకా గతుక్కుమన్నాడు. కాడిలిపోయాడు. గజగజ వణికిపోయాడు.

మెల్లిగా పడగెత్తి పుట్ట అవతలికి తొంగి చూశాడు. తేగ, పైన చక్రాలు తిరిగి తిరిగి ఒక్కసారి రివ్వున, సుబ్బన్నా నాగలక్ష్మి అంతకుముందు దాగిన పాదమీదకు దిగి దాన్ని చీకాకు పరిచి వెతికి తెల్లబోయి చిన్నబుచ్చుకొని, నవ్వుకొని అటూ ఇటూ చూసి ఎవరూ తన పరాభవం చూడలేదని ధైర్యం తెచ్చుకొని ఎగిరిపోయింది.

ఓ నిముషం తరువాత సుబ్బన్న, నాగలక్ష్మి పాద ఇవతలికి వచ్చారు.

పుటలోంచి సింహాద్రి, అతని బలగం కూడా బయటపడ్డారు విలవిల్లాడుతూ.

ఇదేమిటి వింతో? అన్నాడు సుబ్బన్న

సింహాద్రి, చుట్టూ చూశాడు తన కళ్ళను తనే నమ్మలేక తనూ తన సాటి లక్షలాది చీమలూ పాములుగా మారిపోవడం జరిగింది.

అంతవరకు ఊహ పాగరుగా బుసలు కొడుతున్న సుబ్బన్నా నాగలక్ష్మి నేలకంటుకుని ఉన్నారు. వాళ్ళిద్దరూ చీమలు...

నాకర్థంకాలేదు అన్నాడు సుబ్బన్న.

ఏముందీ అర్నెల్లు స్నేహం చేస్తే వారు వీరవుతారు అన్నాడు సింహాద్రి తమాషాగా నవ్వి. అతను తనవడగా అదీ చూసుకు మురిసిపోతున్నాడు.

ఇపుడు మీరంతా పాములు. ఇన్నిలక్షల మందికి ఒక పుట్ట ఎలాగా చాలదుగదా అంది నాగలక్ష్మి. ఆశగా

మీ దగ్గరే చీమలు. మీకు ఇంత పెద్ద పుట్టెందుకు కావురుమంటూను. నిశిరాత్రి వేళ కొంపకు చేరుకుంటూరు కూడాను అన్నాడు సింహాద్రి.

నాగలక్ష్మి ఓ నిముషం ఆలోచించి, భయపడితే వసతాం. గాని, అపుట్ట మాకు అప్పివ్వండి. ఎంతసేపు. ఇట్టే నిండుతుంది తెండి అంది.

అప్పా? అన్నాడు సింహాద్రి పకపక నవ్వి. మళ్ళీ అదేంమాట. ఇందాకేగా మీ ఆయన అప్పులు అనగరాదూ ఇవ్వరాదూ అని నీతికథలతో ప్రపంచ తంత్రం బోధపరచాననుకున్నాదుకే మళ్ళీ ప్లేటు ఫిరాయిస్తారా.

(50 వ పేజి చూడండి)

సమయానికి హీరో చిన్న లెక్చరిస్తున్నాడు. మా పిన్నిగారి పన్నివేళం నచ్చక "ఛీ! విధవకి మాట్లాడడంరాదు. ఏదీ 'మొనాటనస్ స్పీచ్‌తో తలనొప్పి పట్టుకుంది" అంది. ఆఫీసర్ భార్య అందుకుంది. "అవునండీ! ఎండలో వచ్చాము. మేటినీ కదూ, నాకు తల భారంగానే ఉంది. సమయానికి మోటారు (సిటీ బస్సు కలా అంటుంది) తప్పిపోయింది. మా కారులో వదామనుకుంటే, దాని 'స్పీడ్' తగ్గిందని బెంగుళూరికి తీసుకెళ్దామనుకున్నాం."

ఆవిడ కారుని గురించి మేము మాట్లాడామనుకుంది గాబోలు, "మొనాటనస్" కి మోటారు "స్పీచ్" కి "స్పీడ్" ఎంత చక్కగా అన్వయించింది! ఆవిడ కింగ్లీషు రాదని మాకు తెలుసు. తెలిసినట్టు, ఎంతో బాగా అర్థమయినట్లు మాట్లాడబోయి బోల్తా కొట్టింది. ఆవిడ 'మొనాటనస్ స్పీచ్' ని ఎంత బాగా అవగాహన చేసుకుందీ అర్థమయ్యేసరికి నవ్వాగలేదు. కేబురుమాళ్ళే కిరణ్యమయ్యాయి. ప్రతీదానిలో అతి తెలివి ప్రదర్శించబోయి ఉన్న పరువు కాస్తా పోగొట్టుకుంటారు. అటువంటి పరిస్థితుల్లో నోటిని కాస్త అదుపులో పెట్టుకోవడం అలవాటు చేసుకోవడం ఉభయత్రా శ్రేయస్కరం. అతి అన్నిటికీ అనర్థమే!

## 'ఎవరిపరిధిలో వారు'

కొంతమంది స్త్రీలు తోటి స్త్రీలతో బాగానే వ్యవహరిస్తారు. ఎటొచ్చి రోడ్డు మీద నడిచేటప్పుడు, షాపింగ్‌కి వెళ్ళేప్పుడు_తమని అందరూ గుర్తించేట్లు ఎట్రెటుగా సంచరిస్తారు. పురుషులు పైకి ఎంతో మెప్పుదల చేస్తున్నట్టు కనిపించినా లోలోపల మాత్రం ద్వేషిస్తారు. కాలేజీలో చదువుకునే రోజుల్లో మేం రెండు తెగలుగా ఉండేవాళ్ళం. ఐదుగురు మాత్రం మానుంచి వేరుగా ఉండేవారు. మొగవాళ్ళతోటి చాల చనువుగా ఉండడంచేత లేడీస్ రూముకి వాళ్ళకోసం అ సమానం వాళ్ళ మగ ఫ్రెండ్స్ వచ్చేవారు. అప్పుడప్పుడు మేం అసూయ చెందేవాళ్ళం కూడా! కాని అంతమాత్రం చేత వాళ్ళ ప్రవర్తన అసభ్యంగా ఉందని మేమెప్పుడూ అనుకోలేదు. ఒక కాలేజీ వదిలిపెడ్తామనంగా విద్యార్థులంతా ఆటోగ్రాఫు వేటకి బయల్దేరారు. మా దగ్గరికొచ్చాడు, యూనియన్ సెక్రటరీ.

"అయితే మా విద్యార్థినులంతా పెట్టారు" ఉత్సాహంగా అడిగింది మా జట్టులోని అమ్మాయి, మీ ఆటోగ్రాఫు కూడా ఇవ్వండీ' అని.

"ఆఁ చూద్దాం లెండి," అన్నాడతను. "వాళ్ళదగ్గర కెళ్ళకుండా ముందే మా దగ్గరికొచ్చినట్లుందే" ఇంకాస్త రెట్టించింది.

ఆ అబ్బాయి కొంత తటపటాయించి అన్నాడు. "వాళ్ళతోటి సరదాగా మాట్లాడడం వాళ్ళమీది మోజుచేత గాదు. నిండు కుండ తొణకదంటారు. ఎవరి పరిధిలో వాళ్ళుండడం ఉభయులకీ మంచిది."

అతని మాటలు మాకేమీ అర్థంకాలేదు. ఏ పనికీ ధైర్యంగా ముందడుగు వెయ్యలేని మామీద వాళ్ళ కటువంటి సదభిప్రాయం కలగడం చిత్రంగా తోచింది. కాని అంత స్నేహంగా ఉండి, మా ఫ్రెండ్స్‌మీద ఆఖరు కలాంటి తుచ్ఛమైన అభిప్రాయం వెలిబుచ్చాడే అని విచారించాం. తోటి స్త్రీలతో సంచరించినంత చనువుతో పురుషులతో ఉండకూడదన్న గుణపాఠాన్ని పరోక్షంగానైనా నేర్పినందుకు లోలోపనే అభినందించాం.

## 'అవతలివాళ్ళు ?'

పోయినసంవత్సరం మా చిన్న వదినె పెళ్ళికి వెళ్ళాం. అది పల్లెటూరికీ, పట్టణానికీ మధ్యస్థంగావున్న ఊరు! పెళ్ళయిన మూడోరోజు నా యీడు వాళ్ళమంతా షాపింగ్‌కి బయల్దేరాం. అందరూ సాధ్యమైనంత ఆడంబరంగానే తయారయ్యాం. మా వదినె చెల్లెలు ఏదో చీర బేరమాడుతోంది. బేరం కుదిరేట్టు లేదు. ధరవిషయమై యజమాని నడుగుతున్నాడు గుమాస్తా. ఇంతలో తోటి గుమాస్తా కలగజేసుకుని వాళ్ళభాషలో ఏదేదో వాగేశాడు. పూర్తిగా అర్థం కాకపోయినా భావంమాత్రం తెలిసేసరికి నాకు తల తీసేసినంతపనైంది. మావాళ్ళ అలంకరణనీ, ప్రవర్తననీ అంత అసభ్యంగా అర్థంచేసుకున్నాడంటే, మా వదినగారి దానికి కారణం. వాడెవడో అనుభవంలేని గుమాస్తా కాబట్టి మేము షాపు దాటకముందే అనేశాడు. మేమిచ్చిన లోకువే అంత అనర్థానికి దారితీసింది. తోటిస్త్రీలతో సంచరించేటప్పుడుకంటే, బయటి పురుషులతో మెలగవలసివచ్చినప్పుడు కాస్త కట్టుగా ప్రవర్తించి మన హుందాని నిలబెట్టుకోవచ్చు.

## "మోతాదులో...."

అలాగని చెప్పి పిలిస్తే పలకకపోవడం, మాట్లాడకపోవడం నిర్లక్ష్యంగా [illegible] లాంటివి స్త్రీ ఆధిక్యతని పెంపొందనీయవు. సమయాసమయాల్ని బట్టి, పరిస్థితుల ననుకూలంగా ప్రవర్తిస్తే ఏదైనా రాణిస్తుంది. మితాన్ని మోతాదులో సహజరీతుల్లో ఉపయోగిస్తే ఎవరికీ హానికలుగదు. ★

## ఋణానంద లహరి

(15-వ పేజీ తరువాయి)

అన్నలూలా లీలా ఖరాయించగాలేందిపేటు ఖరాయించడానికేముంది...అదిగాక, అక్కల్లు స్నేహమైతే వారూ వీరవుతారని మీరే అన్నారుగా. మళ్ళీ బేరాలాడదాం అక్కల్లపాటు.అప్పుడు వాళ్ళ మీరు మేమూ, మేము మీరూ, మీరు మారూ, మేరు మారూ, మాము మేమూ,మామె మే మే...

అఋణ కిరణుడు నవ్వుకుని కొండచాటుకి పోగానే, ఋణకిరణుడు ఇవతలికివచ్చి ప్రతాపం చెలిగిస్తున్నాడు. మళ్ళీ, అప్పిచ్చినవాడొచ్చి మండిపడేవరకూ నిశ్చింత.

*       *       *

సూర్యుడు సముద్రుడిదగ్గిర అప్పు తీసుకుంటున్నాడు. ఆయన దగ్గరనుండి భూమి అప్పు తీసుకుంటోంది. దాన్ని సముద్రుడు వసూలుకుంటున్నాడు; మళ్ళీ పైవాడికి అప్పు లిస్తున్నాడు.

ఋణభ్రమణం దాఋణంగా సాగిపోతోంది...,

## ఫలశ్రుతి

ఋణానందలహరి చదివిన వారికి అప్పులు చేసే ట్రిక్కులు కొన్ని, తెలియును. ఎన్నో స్ఫురించును. కాని, ఒక చదివినవారిమీద ఇంకొక చదివిన వారు ఇందులో తాము ట్రిక్కులనుకున్నవి ప్రయోగించడం గిట్టుబాటైన పనికాజాలదు. ఒక చదవనివాడు, ఇంకొక చదవనివాడి దగ్గర ఈ ట్రిక్కులు తెలిసి ప్రయోగించే అవకాశం ఉండదుకనక చెప్పేదేం లేదు. ఒక చదవని వాడు ఒక చదివిన వాడిదగ్గర ప్రయోగించడమూ అంతే. కాబట్టి ఒక చదివిన వాడు ఇంకో చదవని వాడిదగ్గర (దొరికితే) ప్రయోగించవచ్చు. కాని, అవి చెల్లుబడికాకపోవచ్చు. అందువల్ల ఒక చదివినవాడు ఇంకో చదివిన వాడితో చేరినప్పుడు, దీన్ని గురించీ, ఇంకా ఇతర ఋణవాక్యాల గురించి కాసేపు మాట్లాడి ధలోకులాడి, చివర్ని సూటిగా అడిగేస్తే మంచిది. అప్పుదొరకడం, దొరక్కపోవడం వేరే సంగతి. (అయిపోయింది)